**విజయవాడ సెప్టెంబరు 19 ప్రభాతవార్త ప్రతినిధి:** అవినీతి అక్రమాలకు తావుండకూడదనే ఇసుకను ఆన్‌లైన్ విధానంలో బుకింగ్ చేసుకునే అవకాశం కల్పించామని ఏపీ సీఎం చంద్రబాబునాయుడు తెలిపారు.ఆన్‌లైన్ ద్వారా ఇసుకు విక్రయ పోర్టల్‌ను సీఎం చంద్రబాబు గురువారం ప్రారంభించచారు.ఈ సందర్భంగా సీఎం చంద్రబాబునాయుడు మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో ఇసుక దందా జరిగిందని ఆరోపించారు.ఎన్నికల్లో తాము అధికారంలోకి వస్తే ఉచిత ఇసుక విధానం అమలు చేస్తామని వాగ్దానం చేసామన్నారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఉచిత ఇసుక విధానాన్ని అమల్లోకి తీసుకొచ్చింది. ఇప్పటికే రాష్ట్రవ్యాప్తంగా స్టాక్‌ను బట్టి ఇసుక సరఫరా కొనసాగిస్తున్నారు. ఇసుక సరఫరాలో మరింత పారదర్శకత తీసుకొచ్చే విధంగా ఆన్‌లైన్ విధానానికి శ్రీకారం చుట్టినట్లు అవకాశం ఇచ్చారు. ఈ రోజు నుంచి ఏపీలో ఇసుక ఆన్‌లైన్ బుకింగ్స్ ప్రారంభం అవుతాయన్నారు.. వినియోగదారులు ఉచిత ఇసుకను ఆన్‌లైన్‌లో బుక్ చేసుకునేలా ప్రత్యేక ఏర్పాట్లు చేసిందన్నారు.ప్రభుత్వం ఇందుకోసం ప్రత్యేకంగా వెబ్‌పోర్టల్ చేసిందన్నారు. ఇవాళ్టి నుంచి ఏపీలో ఉచిత ఇసుక ఆన్లైన్ బుకింగ్ విధానం అమలో ఉంటుందన్నారు. గ్రామ వార్డు సచివాలయాల్లోనే ఇసుక బుక్ చేసుకునే అవకాశం కల్పించామన్నారు.అధికారులు నుంచి ఇసుక రవాణాదారుల ఎవ్వరూ తప్పిదాలకు పాల్పడకుండా పోర్టల్ రూపకల్పనకు పూనుకుందన్నారు. జిల్లా స్థాయిలో కలెక్టర్, అధదికారుల నేతృత్వంలో కమిటీలు ఏర్పాటు చేసామన్నారు.ఇసుక స్టాక్ ఎంత ఉంది? సరఫరా కేంద్రాలెన్ని? లాంటి వివరాలను కూడా పోర్టల్‌లో చూసుకునే వెసులుబాటు ఉంటుందన్నారు.. 2000 చదరపు అడుగుల్లోపు నిర్మాణాలకు సాధారణ బుకింగ్స్ అమలు చేయనుండగా 2000 చదరపు అడుగులు మించితే బల్క్ విధానంలో బుక్ చేసుకునేలా పోర్టల్ రూపకల్పన చేసింది ఏపీ ప్రభుత్వం ఏపీ శాండ్ పోర్టల్ పేరిట ఈ పోర్టల్ రూపొందించారు. ఒక అధికారులు ఇప్పటికే ఏపీ ఇసుక నిర్వహణ పోర్టల్ యాప్‌ను ఏర్పాటు చేశారున్నారుజ. అదేవిధంగా అన్ని జిల్లాల వివిధ శాఖల ఉద్యోగులందరికీ శిక్షణ ఇచ్చారు. సెప్టెంబరు 11 నుంచి ఆన్‌లైన్‌లో ఇసుక బుకింగ్ ప్రారంభం కావాల్సి ఉండగా రాష్ట్రంలో ఇటీవల కురిసిన వర్షాల కారణంగా అది ఆలస్యమైందన్నారు.ఉచిత ఇసుక విధానం అమలో అధికారులు అత్యంత శ్రద్దగా ఉండాలన్నారు.మంత్రులు,ప్రజా ప్రతినిధులు ఇందులో జోక్యం చేసుకోవద్దని హెచ్చరించారు.

## విప్లవ వీరుడు అల్లూరి సీతారామరాజుకు నిజమైన గౌరవం

**విజయవాడ, సెప్టెంబర్ 19, ప్రభాత'వార్త' :** బోగాపురం విమానాశ్రయానికి విప్లవ వీరుడు అల్లూరి సీతారామరాజు పేరు పెట్టాలని రాష్ట్ర క్యాబినెట్ తీసుకున్న నిర్ణయంపై ఏపి గ్రామరెవెన్యూ అధికారుల సంఘం అధ్యక్షుడు భూపతిరాజు రవీంద్ర రాజు హర్షం వ్యక్తం చేశారు. స్వాతంత్ర్యం సంకల్పం నా ఆయుధం అని నినదించిన పశ్చిమగోదావరి జిల్లా మోగల్లు పులిబిడ్డ అల్లూరి సీతారామరాజు మన్యప్రజల సంరక్షణ కూడా చేసి వారి హృదయాల్లో చిరస్థాయిగా నిలిచారని ప్రశంసించారు. విల్లంబులు ఆయుధంగా చేసుకుని బ్రిటీష్ ప్రభుత్వ ఫిరంగులను ధైర్యంతో ఎదుర్కొన్న అల్లూరి సీతారామరాజు చింతపల్లి, చోడవరం పోలీస్ ఠానాలపై దాడిచేసి సాహసోపేతంగా గిరిజనులను కాపాడిన విప్లవ వీరునికి రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం నిజమైన నివాళి అన్నారు.

# సాగునీటి అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించాలి

## - ఆర్థిక, ప్రణాళిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్


మాట్లాడుతున్న మంత్రి పాయ్యవుల కేశవ్, చిత్రంలో మంత్రి సత్యకుమార్ యాదవ్, ఇతర ఎమ్మెల్యేలు

**అనంతపురం, సెప్టెంబర్ 19 ప్రభాతవార్త బ్యూరో** ఆఫీసుల్లో పెద్దగా పని లేదు. అందరూ ఫీల్డ్‌కి వెళ్లండి. బాధ్యతలను ఫిక్స్ చేసుకొని సాగునీటి కాలువలపై తరచూ తిరుగుతూ రైతులకు న్యాయం చేసేందుకు చర్యలు తీసుకోండి. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుచెప్పిన విధంగా జిల్లాలో అవకాశం ఉన్న ప్రతి ఎకరాకి, ప్రతి చెరువుకి నీరు ఇవ్వాలి, ఇందుకోసం అధికారులు బాధ్యతగా, జవాబు దారీతనంతో పని చేయాలని రాష్ట్ర ఆర్థిక, ప్రణాళిక, వాణిజ్య పన్నులు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ అధికారులను ప్రత్యేకంగా ఆదేశించారు. అనంతపురం కలెక్టరేట్‌లోని రెవెన్యూ భవనంలో గురువారం సాగునీటి సలహా మండలి (ఐఏబి) సూమావేశం నిర్వహించారు. సమావేశంలో రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్, రాష్ట్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమం, వైద్య విద్య శాఖ మంత్రి సత్యకుమార్‌యాదవ్, జిల్లా కలెక్టర్ వినోద్‌కుమార్,జిల్లా ఎస్పీ పి.జగదీష్, జిల్లా పరిషత్ చైర్ పర్సన్ బోయ గిరిజమ్మ, ఎమ్మెల్సీ శివరామిరెడ్డి, రాయదుర్గం ఎమ్మెల్యే కాలువ శ్రీనివాసులు, గుంతకల్లు ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం, కళ్యాణదుర్గం ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు, అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్, శింగనమల ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ, తాడిపత్రి ఎమ్మెల్యే జేసి అస్మిత్‌రెడ్డి, ఇతర హెచ్ఎల్‌సి, హెచ్ఎన్ఎస్ఎస్, మైనర్ ఇరిగేషన్, తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి పయ్యావుల కేశవ్ మాట్లాడుతూ.. ప్రజలకు జవాబుదారీగా పనిచేయాల్సిన బాధ్యత అధికారులపై ఉందన్నారు. క్షేత్రస్థాయిలో అధికారులు పర్యటించాలని, హెచ్ఎల్‌సి కెనాల్ చుట్టూ తిరగాలని, ఇందులో నిర్లక్ష్యం వహిస్తే ఉపేక్షించమన్నారు. నీరు అందుబాటులో ఉండి ఇవ్వకపోతే ఎలా అని క్షేత్రస్థాయి పరిశీలనలో ఎక్కడ విఫలం అవుతున్నామనేది చూసుకోవాలన్నారు. ఉదయం, సాయంత్రం అధికారులు అంతా కాలవలపై తిరగాలన్నారు. క్షేత్రస్థాయిలో జెఈలు 100 శాతం, డిఈలు 50 శాతం, ఈఈలు 25 శాతం,ఎస్ఈలు 10 శాతం క్షేత్రస్థాయిలో అధికారులంతా పర్యటించి పరిశీలన చేయాలని మంత్రి ఆదేశించారు. హెచ్ఎల్‌సి అధికారులతోపాటు మైనర్ ఇరిగేషన్, ఇతర శాఖల అధికారులను కూడా ఇందులో భాగస్వామ్యం చేయాలన్నారు. అవసరమైతే రెవెన్యూ అధికారులు కూడా వాడుకోవాలన్నారు. తాడిపత్రి, శింగనమల, నియోజకవర్గాల్లో చివరి ఆయకట్టు వరకు నీరు ఇచ్చేలా చూడాలన్నారు. కాలువల వెంట ఎమ్మెల్యేతో కలిసి పరిశీలన చేయాలని, గతాన్ని చూస్తూ ఉండకుండా తాత్కాలిక పద్ధతిలో షెడ్యూల్ ప్రకారం ఆయకట్టులోని ప్రతి ఎకరాకి నీరు ఇచ్చేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. కాలవల పరిధిలో ప్రతి కిలోమీటర్‌కు ఒక అధికారిని నియమించాలన్నారు.

# సిఎం సహాయనిధికి పెద్దసంఖ్యలో విరాళాలు


సియం చంద్రబాబునాయుడుకు విరాళాల చెక్కులు అందిస్తున్న దాతలు

**విజయవాడ, సెప్టెంబర్ 19, ప్రభాతవార్త :** వరద బాధితులకు సాయం అందించేందుకు పలువురు దాతలు ముందుకు వస్తున్నారు. ఈమేరకు గురువారం రాష్ట్రముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడును సచివాలయంలో కలిసిన పలువురు పారిశ్రామికవేత్తలు, వాణిజ్యసంస్థలు, విద్యాసంస్థల ప్రతినిధులు విరాళాల చెక్కులు అందచేసారు. విరాళాలు అందించిన వారి వివరాలు ఇలా ఉన్నాయి. అదానిపోర్ట్స్ యండి కిరణ్ అదానీ రూ.25కోట్లు, ఏపి మినరల్స్ డెవలప్‌మెంట్ కార్పోరేషన్ రూ.5కోట్లు, శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖరరెడ్డి నియోజకవర్గ నాయకులు, ప్రజలు రూ.2.22కోట్లు, బిల్డర్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా విజయవాడ రూ.1.01కోట్లు, పశ్చిమ గోదావరిజిల్లా రైస్‌మిల్లర్స్ అసోసియేషన్ రూ.1కోటి, ఏపి గ్రామీణ వికాస్‌బ్యాంక్ కె.ప్రతాప్‌రెడ్డి రూ.60లక్షలు, పొన్నూరు ఎమ్మెల్యే గౌరు చరితారెడ్డి నియోజకవర్గ కార్యకర్తలు రూ.30లక్షలు, తాడేపల్లిగూడెం టిడిపి ఇన్‌చార్జి నాయకులు, కార్యకర్తలు రూ.30లక్షలు, స్టేట్‌బ్యాంకు పెన్షనర్స్ అసోసియేషన్ అధ్యక్షులు రూ.20లక్షలు, అచ్చుతాపురం ఇండస్ట్రీస్ అసోసియేషన్ రూ.10.78లక్షలు, ఎస్.సి.కిరణ్‌కుమార్ రూ.10లక్షలు, డాక్టర్ భవన్‌చంద్‌లు రూ.10లక్షలు, కానూరి నరసింహారావు రూ.7.50లక్షలు, మాజీఎమ్మెల్యే ఉండవల్లి శ్రీదేవి రూ.7లక్షలు, నెల్లూరుజిల్లా కమ్మజన సంక్షేమ సమితి రూ.5లక్షలు, డాక్టర్ నెల్లూరి రమేష్ రూ.5లక్షలు, దుర్గా సారధి రూ.5లక్షలు, దొడ్ల చిన్నబాలాజీ రూ.5లక్షలు, నవత రోడ్‌ట్రాన్స్ పోర్ట్ రూ.5లక్షలు, ఏవిఆర్‌గోడౌన్స్ తెనాలి రూ.5లక్షలు, ఇవ్వగా కామినేని రామకృష్ణ, ఎస్.తేజ్‌భవానీ, డిపి.లక్ష్మీకనక, డి.బాలయ్య, డి.ఝాన్సీలక్ష్మి, కామినేని దుర్గారాణిలు రూ.3లక్షల చొప్పున విరాళంగా అందచేసారు. ఎయం.టి చిన్నవెంకటనాయుడు రూ.2.52లక్షలు, ఆర్ఆర్‌గోడౌన్స్ పాలకొల్లు రూ.2.50లక్షలు, కెవి.రత్నాకర్‌రావులు రూ.2.25 లక్షలు, నూనె వీరాంజనేయులు, తోట లక్ష్మీకోటేశ్వరావు, శ్రీబాలాజీ రెసిడెన్సీ, త్రిపురనేని నాగమణి బ్రదర్స్ రూ.2లక్షల చొప్పున విరాళాల చెక్కులను అందించారు. మరి కొందరు చెక్కులను అందచేసారు.

## గణనాధునికి 'మహానందీశ్వరుని' పట్టువస్త్రాల సమర్పణ

**కాణిపాకం, సెప్టెంబర్ 19 ప్రభాతవార్త:** కాణిపాకం శ్రీవరసిద్ది వినాయకస్వామి దేవస్థానంలో జరుగుతున్న స్వామివారి వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా గురువారం మహానంది శ్రీమహానందీశ్వర స్వామి దేవస్థానం తరపున స్వామి, అమ్మవార్లకు పట్టువస్త్రాలను అందజేశారు. ప్రతి ఏటా కాణిపాకం దేవస్థానంలో బ్రహ్మోత్సవాల సందర్భంగా శ్రీమహానందీశ్వర స్వామి దేవస్థానం తరపున పట్టువస్త్రాలను సమర్పించడం ఆనవాయితీ. ఈమేరకు గురువారం శ్రీమహానంది దేవస్థానం ఈఓ శ్రీనివాస్‌రెడ్డి దంపతులు,ఆలయ అధికారులు కాణిపాకం ఆలయం ఈఓ ఈఓ పట్టెం గురుప్రసాద్‌లతో కలసి స్వామి, అమ్మవార్లకు పట్టువస్త్రాలను అందజేశారు. ఈమేరకు పట్టువస్త్రాలను స్థానిక దేవస్థానం అతిథిగృహం నుండి మంగళవాయిద్యాల నడుమ ఊరేగింపుగా తీసుకువచ్చి ఆలయ అర్చకులకు అందజేశారు. వారికి ఆలయ సంప్రదాయం ప్రకారం రాజగోపురం వద్ద ఆలయ అధికారులు, అర్చకులు ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం పట్టువస్త్రాలను స్వామి,అమ్మవార్లకు అలంకరించి ప్రత్యేకపూజలు నిర్వహించారు. వీరికి ఆలయ వేదపండితులు వేదాశీర్వచనం చేసి స్వామివారి తీర్థ, ప్రసాదాలను, శేషవస్త్రాలను, స్వామివారి చిత్రపటాలను అందజేశారు. అలాగే మహానంది దేవస్థానం ఈఓ శ్రీనివాస్‌రెడ్డి దంపతులకు ఈఓ పట్టెం గురుప్రసాద్, ఆలయ అధికారులను సత్కరించి స్వామివారి చిత్రపటాలను, ప్రసాదాలను అందజేశారు. ఈకార్యక్రమంలో శ్రీమహానంది దేవస్థానం ఏఈఓ మధు, కాణిపాకం ఆలయ ఏఈఓ విద్యాసాగర్‌రెడ్డి, సూపరెండెంట్‌లు కోదండపాణి, శ్రీధర్‌బాబు, అర్చకులు,వేదపండితులు పాల్గొన్నారు.

## కాణిపాకంలో గణేశ దీక్షా భక్తుల ఇరుముడులు సమర్పణ

**కాణిపాకం, సెప్టెంబర్ 19 ప్రభాతవార్త:** ఉభయ తెలుగు రాష్ట్రాలలో గణేష్ దీక్షా మాలధారణ చేసిన భక్తులు గురువారం భారీ ఎత్తున కాణిపాకం చేరుకుని ఇరుముడులను సమర్పించారు. కాణిపాకం దేవస్థానంలో జరిగే బ్రహ్మోత్సవాల సందర్భంగా ప్రతి ఏటా ఉభయ తెలుగు రాష్ట్రాలలోని పలు ప్రాంతాలకు చెందిన భక్తులు గణేష్ దీక్షా మాలధారణ చేపడుతుంటారు. వీరు బ్రహ్మోత్సవాల సందర్భంగా కాణిపాకం ఆలయానికి చేరుకుని స్వామివారికి ఇరుముడులను చెల్లించి మొక్కులు తీర్చుకుంటుంటారు. ఈమేరకు తూర్పు గోదావరి జిల్లా నిడిదవోలుకు చెందిన చెందిన సుమారు 50 మంది భక్తులు సూర్యసత్యనారాయణమూర్తి శర్మ గురుస్వామి ఆధ్వర్యంలో గురువారం కాణిపాకం చేరుకుని ఇరుముడులను సమర్పించారు. వారికి ఆలయ ఈఓ పట్టెం గురుప్రసాద్, ఏఈఓ విద్యాసాగర్‌రెడ్డిలు స్వాగతం పలికారు. అనంతరం ప్రధాన ఆలయ సమీపంలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన హోమగుండం వద్ద వీరు ఇరుముడులను సమర్పించారు. అలాగే వారికి ప్రత్యేక దర్శన ఏర్పాట్లు చేయడంతో స్వామివారిని దర్శించుకున్నారు. ఈకార్యక్రమంలో ఆలయ సూపరెండెంట్‌లు కోదండపాణి, శ్రీధర్‌బాబు పాల్గొన్నారు.

# అమోఘం! నృత్యనీరాజనం



**ఇంద్రకీలాద్రి, సెప్టెంబర్ 19, ప్రభాత'వార్త' :** దుర్గమ్మ ఆలయంలో కళావేదికపై గురువారం నిర్వహించిన నృత్య నీరాజనం దుర్గమ్మ భక్తులచే అమోఘం అనిపించింది. హైద రాబాద్ లోని దుర్గాభవానీ నృత్యనిలయంకుచెందిన కె పావని ప్రియాంక నేతృత్వంలో ఆమె శిష్యబృందం అద్భుతంగా నృత్యరీతులనందించారు. వినాయకకౌతంతో ప్రారంభించి, చూడరండమ్మ, జతిస్వరం, మహిషాసురమర్ధిని, పుష్పాంజలి, శ్రీకృష్ణ తరంగం, గోవింద నామం, అన్నమాచార్య కీర్తనలు, త్యాగరాజ కృతులు, అష్టపది, థిల్లాన లకు నృత్యాభినయం అందించి ఆహుతుల మన్ననలు అందుకున్నారు.

## విజయవాడ-కర్నూలు మధ్య రైలును ఏర్పాటు చేయండి : మంత్రి భరత్ వినతి


కేంద్రరైల్వేశాఖ సహాయమంత్రి సోమణ్ణతో రాష్ట్ర పరిశ్రమలశాఖా మంత్రి టి.జి.భరత్

**విజయవాడ, సెప్టెంబర్ 19, ప్రభాతవార్త :** రాష్ట్ర రాజధాని విజయవాడకు పారిశ్రామికంగా అభివృద్ది చెందుతున్న కర్నూలుకు రైలు సౌకర్యం కల్పించాలని రాష్ట్ర పరిశ్రమలశాఖా మంత్రి టిజి.భరత్ కేంద్ర రైల్వేశాఖ సహాయమంత్రి సోమణ్ణకు విజ్ఞప్తి చేసారు. గురువారం న్యూడిల్లీలో కేంద్రమంత్రిని కలిసిన భరత్ రైల్వే సమస్యలపై వినతి పత్రం అందచేసారు. కర్నూలు నుండి రాష్ట్రరాజధానికి ప్రత్యక్ష రవాణా సౌకర్యం లేకపోవటంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని మంత్రికి వివరించారు. కర్నూలు -విజయవాడల మధ్య ప్రతిరోజూ నడిచేలా రైలును ఏర్పాటు చేయాలని, కోరారు. వ్యాపార కార్యకలాపాలతో పాటు, అధికారిక పనులకు విజయవాడ చేరుకోవటం కష్టతరంగా మారిందన్నారు. ఉమ్మడి కర్నూలు జిల్లాలోని ఓర్వకల్లు పారిశ్రామికంగా అభివృద్ది చెందుతున్నందున ఇక్కడ వ్యాపార కార్యకలాపాలు సాగించేందుకు ముంబాయికి రైలును ఏర్పాటు చేయాలని కోరారు.

# రాష్ట్రానికి కేంద్ర పథకాలు తీసుకొచ్చే బాధ్యత తీసుకుంటా

## - ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్‌యాదవ్ వెల్లడి


సాగునీటి సలహా మండలి సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి సత్యకుమార్ యాదవ్

**అనంతపురం, సెప్టెంబర్ 19 ప్రభాతవార్త బ్యూరో** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి కేంద్ర ప్రభుత్వం నుంచి వివిధ కేంద్ర పథకాల ద్వారా రావాల్సిన నిధులు విషయంలో తాను ప్రత్యేక చొరవ తీసుకొని ఫాలో అప్ చేస్తానని రాష్ట్ర ఆరోగ్యశాఖ మంత్రిసత్యకుమార్ యాదవ్ వెల్లడించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారాచంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నేతృత్వంలో ఎన్డీయే ప్రభుత్వం ఒక వైపు సంక్షేమ కార్యక్రమాలు చేస్తూమరోవైపు అభివృద్ధి బాటలో రాష్ట్రాన్ని ముందుకు తీసుకెళు దని ఆయన వెల్లడించారు. గురువారం స్థానిక రెవెన్యూ భవన్‌లో జరిగిన అనంతపురం జిల్లా సాగునీటి సలహా మండలి సమావేశంలో మంత్రి మాట్లాడుతూ.. రైతులను ఆదుకోవడంలో ఉపేక్ష, ఉదాసీనత ఉండరాదని అధికారులకు ప్రత్యేకంగా విజ్ఞప్తి చేశారు. హెచ్ఎల్‌సి, హెచ్ఎన్ఎస్ఎస్ కింద నీటి నిర్వహణ, కాలువలు, డా యంల సామర్థ్యం, అన్నింటిపై అవగాహన క ల్పించుకుని నీటిని సద్వినియోగం చేసుకోవాలని, చివరి ఆయకట్టు వరకు నీరు చేర్చాలన్నారు. రైతులను ఆదుకోవాలన్న అవసరం ప్రభుత్వంపై ఉందని, చిత్తశుద్ధితో పని చేసే ప్రభుత్వం తమదని, అధికారులంతా ఉద్యోగ ధర్మవరం నిర్వహించాలన్నారు. పీఏబిఆర్ నుంచి ధర్మవరంకి నీరు తీసుకెళ్లేందుకు ఉన్న అవకాశాలు పరిశీలించాలన్నారు. ఉమ్మడి అనంతపురం జిల్లాకు కేంద్ర ప్రభుత్వ పథకాల కింద ఏ రకంగా లబ్ధిపొంద వచ్చు అనేదానిపై సంబంధిత అధికారులు ప్రతిపాదనలు తయారు చేయాలని, సంబంధిత కేంద్ర మంత్రులతో మాట్లాడి ప్రత్యేక నిధులు జిల్లాకు తెచ్చేందుకు తాము బాధ్యత తీసుకునేందుకు సిద్ధంగా ఉన్నామన్నారు. రాష్ట్ర స్థాయిలో ఇందుకు సంబంధించి నివేదిక స్తామనని మంత్రి పయ్యావుల కేశవ్ ఈ సందర్భంగా స్పందించారు. మంత్రి సత్యకుమార్ యాదవ్ మాట్లాడుతూ.. అసాధ్యం అనుకున్న పనిని సాధ్యమని భావించి తుంగభద్ర డ్యాం గేటును బిగించిన తీరుకు రాష్ట్ర ముఖ్యమంత్రికి, ఆర్థిక, నీటి పారుదల శాఖ మంత్రులకు, అధికారులకు ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా ఐఏబి చైర్ పర్సన్ జిల్లాకలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ డాక్టర్ వినోద్‌కుమార్ మాట్లాడుతూ.. కర్ణాటకలో వర్షాలు భాగా కురవడం వల్ల తుంగ్రభద్ర జలాశయం పర్యవేక్షక ఇంజనీర్లస్థాయి ప్రథమ సమీక్ష సమావేశం 2024-25వ ఏడాదికిగాను జూన్ 6వ తేదిన నిర్వహించడం జరిగిందని, తుంగభద్ర ప్రాజెక్టు యొక్క నీటి లభ్యత అనుసరించి వివిధ కాలువలకు నీటి కేటాయింపులు, విడుదల ప్రణాళిక నిర్ణయించడం జరిగిందని, అందులో రమారమి, 172 టీఎంసీల నీటి లభ్యత జరిగితే, అందులో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి 53.953 టీఎంసీల నీటి కేటాయింపులు జరిగాయన్నారు. అందులో హెచ్ఎల్‌సి సిస్టంకు 26.368 టీఎంసీలు కేటాయించడం జరిగిందన్నారు. జిల్లాలోని కణేకల్ ట్యాంకులో 0.2 టీఎంసీల నీరు నిల్వ ఉండగా, పిఏబిఆర్‌లో 2.124 టీఎంసీలు నీరు ఉండగా, ఎంపిఆర్‌లో 1.546 టీఎంసీల నీరు ఉందన్నారు. మంచి వర్షాలు రాకతో చాగల్లులో 0.6 టీఎంసీల నీరు నిలువ ఉండదన్నారు. మనకు రావాల్సిన 17 టీఎంసీల నీరు షెడ్యూల్ ప్రకారం ఉండడం, కర్ణాటకలో వర్షపాతం బాగుండడం వల్ల మనకు ఎలాంటి భయాందోళనలు చెందాల్సిన పరిస్థితి లేదన్నారు.

# మార్కెట్ ట్రెండ్‌కు అనుగుణంగా చేనేత వస్త్రాలకు డిమాండ్ కల్పిస్తాం

## బిసి,ఇడబ్ల్యుఎస్ సంక్షేమ,చేనేత, జౌళి శాఖల మంత్రి సవిత


మగ్గంపై మంత్రి సవిత

**విజయవాడ,సెప్టెంబరు19,ప్రభాతవార్తప్రతినిధి:** చేనేత కార్మికులకు మార్కెట్ ట్రెండుకు తగ్గట్టు శిక్షణనిచ్చి,చేనేత వస్త్రాలకు మార్కెటింగ్ సదుపాయం కల్పించనున్నట్లు రాష్ట్ర బిసి,ఈడబ్ల్యుఎస్ సంక్షేమ,చేనేత మరియు జౌళి శాఖామాత్యులు ఎస్ సవిత తెలిపారు. గురువారం ఆమె ఆటోనగర్‌లో ఉన్న వీవర్ శాలను సందర్శించారు. మగ్గాలు ఏర్పాటు,స్టోర్ రూం,క్వాలిటీ కంట్రోల్ రూం,సేల్స్ కౌంటర్లను మంత్రి పరిశీలించారు. 20 స్టాండ్ లూమ్స్,జాక్ మిషన్ల పనితీరును తిలకించారు. అనంతరం మంత్రి సవిత విలేకరులతో మాట్లాడారు. రాష్ట్ర ఐటీ,మానవ వనరుల శాఖా మంత్రి నారా లోకేష్ ఏర్పాటు చేసిన వీవర్స్ శాల ఎంతో మందికి శిక్షణనివ్వంతో పాటు స్వయం ఉపాధి కల్పిస్తోందన్నారు. వందలాది కుటుంబాలు వీవర్ శాల ద్వారా ఉపాధి పొందుతున్నాయని, ఇది ఎంతో ఆనందకర విషయమన్నారు. వీవర్ శాలలో పనిచేస్తూనే,ఇళ్ళ దగ్గర స్వంతంగానూ మహిళలు ఉపాధి పొందుతున్నారన్నారు. చేనేతలను అన్ని విధాల అభివృద్ధిపర్చడానికి సిఎం చంద్రబాబు, మంత్రి లోకేష్ కృత నిశ్చయంతో ఉన్నారన్నారు. నేతన్నల అభ్యున్నతికి 2014-19 మధ్య అమలు చేసిన పథకాలన్నింటినీ అమలు చేయనున్నట్లు మంత్రి సవిత తెలిపారు. చేనేత వస్త్రాల తయారీలో ట్రెండ్‌కు తగ్గట్లు కొత్త డిజైన్లపై శిక్షణనివ్వడమే కాక,ఉత్పత్తయిన దుస్తులకు మార్కెటింగ్ సదుపాయం కూడ కల్పిస్తామన్నారు. రాబోయే దసరా పండగను దృష్టిలో పెట్టుకుని చేనేత వస్త్రాల అమ్మకాల ఎగ్జిబిషన్లు ఏర్పాటు చేయనున్నామన్నారు. చేనేత కార్మికులకు ప్రభుత్వం నుండి రావాల్సిన సౌకర్యాలతో పాటు హెల్త్ కార్డులు అందచేస్తామన్నారు. ఇటీవల కురిసిన వర్షాల నేపథ్యంలో చేనేత కార్మికుల నష్టాలపై నివేదికలు తెప్పించామని,నష్టపరిహారం కూడ అందచరే జ్ఞామని వెల్లడించారు. .పూర్తిగా ఇల్లు మునిగి పోయిన చేనేత కార్మికులకు రూ.25 వేల నష్టపరిహారంతో నూలు కోసం అదనంగా రూ.5వేలు ఇవ్వనున్నట్లు మంత్రి వెల్లడించారు. చనేత కుటుంబాలకు ఆర్థిక భరోసా కల్పించాలన్నది ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, మంత్రి లోకేష్‌ల లక్ష్యమన్నారు. అన్ని విధాలా చేనేత కార్మికులకు ప్రభుత్వం అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. అంతకుముందు మంత్రి సవిత వీవర్ శాలలో పనిచేస్తున్న మహిళలు,కార్మికులతో ముచ్చటించారు. తమకు రోజుకు రూ.500 వరకు గిట్టుబాటు అవుతోందనిన్నారు.

## పారిశుధ్య కార్మికులు ఆరోగ్యంగా ఉంటే నగరం ఆరోగ్యంగా ఉంటుంది : మున్సిపల్ కమిషనర్ ధ్యానచంద్ర

**విజయవాడ కార్పొరేషన్,సెప్టెంబరు 19,ప్రభాత వార్త** పారిశుద్ధ్య కార్మికులు ఆరోగ్యంగా ఉంటేనే నగరం పరిశుభ్రంగా, అందంగా ఉంటుందని విజయవాడ నగరపాలక సంస్థ కమీషనర్ ధ్యానచంద్ర పేర్కొన్నారు. గురువారం ఉదయం ఆయన ఆదేశాల మేరకు స్వచ్ఛతా హి సేవా కార్యక్రమంలో భాగంగా సఫాయిమిత్ర సురక్షసిబిర్ కార్యక్రమాన్ని అధికారులు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిత్యం,పగలనక రాత్రనక శ్రమించే పారిశుద్ధ్య కార్మికులు ఆరోగ్యంగా ఉండాలనే ఉద్దేశ్యంతో సఫాయిమిత్ర సురక్షను ఏర్పాటు చేసామన్నారు.

స్వచ్ఛత హి సేవ కార్యక్రమంలో భాగంగా గురువారం ఉదయం మాకినేని బసవపున్నయ్య స్టేడియం లోనే కాక 40 అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్లలో మూడు వేలకు పైగా పారిశుద్ధ్య కార్మికులకు ఆరోగ్య శిబిరం నిర్వహించారు. సఫాయి మిత్ర సూరక్ష శిబిర్‌లో పారిశుద్ధ్య కార్మికులకు డాక్టర్లు ఉచితంగా ఆరోగ్య పరీక్షలను నిర్వహించారు.

అవసరమైన కార్మికులకు రక్తపరీక్షలు, మధుమేహం,థైరాయిడ్ తదితర పరీక్షలు చేసి వారికి ఉచితంగా మందులు ఇచ్చారు.



నరసాపురం అన్నక్యాంటీన్ వద్ద ఆందోళన చేస్తున్న టిడిపి కార్యకర్తలు

# రచ్చకెక్కిన అన్న క్యాంటీన్ బ్యానర్ల గొడవ

## కమిషనర్‌ను సస్పెండ్ చేయాలని నినాదాలు

**నరసాపురం,సెప్టెంబర్ 19,ప్రభాతవార్త:** నరసాపురం అన్న క్యాంటీన్ స్థానిక స్టీమర్‌రోడ్డులో ఏర్పాటు చేసారు. ఇప్పటికి పలు అవరోధాలను దాటి ప్రారంభం అవుతుందనుకున్న సమయంలో వైసిపి వారికి కట్టిన బ్యానర్లతో గొడవ రచ్చకెక్కింది. గురువారం సాయింత్రం 6 గంటలకు ఎమ్మెల్యే బొమ్మిడి నాయకర్ ప్రారంభించేందుకు ఏర్పాట్లు చేసారు. ఈ మేరకు నాయకర్‌తో పాటు మున్సిపల్ ఛైర్మన్ బర్రె శ్రీవెంకట రమణ, వైస్ ఛైర్మన్ కామన నాగిని తదితరులకు గేటు వద్ద భారీగా బ్యానర్లు కట్టారు. నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్‌ఛార్జ్ పొత్తూరి రామరాజు, రాష్ట్ర నాయకులు కొవ్వలి యతిరాజు రామమోహన్‌రావు నాయుడులకు బ్యానర్ల కట్టకపోవడంతో దేశం నాయకులకు కార్యకర్తల్లో ఆవేశం భగ్గుమంది. వైసిపి బ్యానర్లను చింపివేసి పడవేసారు. మున్సిపల్ కమీషనర్ అంజయ్య భాద్యతరాహిత్యంగా వ్యవహరించారని ఆయనను వెంటనే సస్పెండ్ చేయాలని డిమాండ్ చేసారు. ఈ సందర్భంలో ఛైర్‌పర్సన్ వెంకట రమణ అన్న క్యాంటీన్ వద్ద రావడంతో ఆమెతో పలువురు దేశం నాయకులు వాగ్వివాధంకు దిగారు. ప్రోటోకాల్ ప్రకారం వ్యవహరిస్తారని ఇందులో మున్సిపల్ సాధారణ నిధులు కూడా వున్నాయని ఛైర్‌పర్సన్ అన్నారు. చంద్రబాబు బ్యానం "కూడా కట్టిలేదని ఆయన కూడా ప్రోటోకాల్ క్రిందకు రారా అని ప్రశ్నించారు. ఈ వివాదం ముదిరి రోడ్డుపై బయిటాయించే వరకు వచ్చింది. 350 మందికి సిద్దంచేసిన వారికి వడ్డించేందుకు ఈ వివాదం అడ్డుపడింది. గొడవ తీవ్రం కావడంలో పోలీసులు కూడా పెద్ద ఎత్తున దిగారు. మున్సిపల్ అధికారి రావడంతో అతనని పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు జక్కం శ్రీమన్నారాయణ, కార్యదర్శి కొల్లు పెద్దిరాజు, మొగల్తూరు అధ్యక్షులు నాగరాజు కోరారు.



# ఆపరేషన్ బుడమేరు..

## కార్యాచరణపై మంత్రి నిమ్మల సమీక్ష

**విజయవాడ సెప్టెంబరు 19 ప్రభాతవార్త ప్రతినిధి:** నగర ప్రజలను ముంపు నుంచి రక్షించడమే లక్ష్యంగా బుడమేరు విస్తరణ ఆపరేషన్ చేపట్టనున్నట్లు మంత్రి నిమ్మల రామానాయుడు తెలిపారు. ఆపరేషన్ బుడమేరు యాక్షన్ ప్లాన్ కార్యాచరణపై విజయవాడలోని జలవనరుల శాఖ క్యాంపు కార్యాలయంలో మంత్రి సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశంలో ఈఎన్సీ తో పాటు నీటి పారుదల, టౌన్ ప్లానింగ్, రెవెన్యూ సర్వే అధికారులు పాల్గొన్నారు. భవిష్యత్‌లో బుడమేరు నుంచి ఎలాంటి ముప్పు లేకుండా చర్యలు చేపట్టాలని ముఖ్యమంత్రి చంద్రబాబు సూచించారని మంత్రి నిమ్మల తెలిపారు.

# తిరుమల సమాచారం

## కంపార్టుమెంట్లలో సమయపాలన చక్కగా ఉండాలి

### - భక్తులకు ఎక్కువసమయం నిరీక్షణ లేకుండా చూడాలి

### - టిటిడి అదనపు ఇఒ వెంకయ్యచౌదరి

**తిరుమల,సెప్టెంబర్ 19ప్రభాత వార్తప్రతినిధి:** శ్రీవారి దర్శనం కోసం తిరుమలకు వస్తున్న భక్తులను వైకుంఠమ్ కంపార్టు మెంట్లలో గంటలతరబడి నిరీక్షించేలా పెట్టొద్దని, కంపార్టుమెంట్లు నిండితే ఎన్నిగంటలకు విడుదల చేయాలనే సమయం ఖచ్చితంగా ఉండాలని టిటిడి అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి సూచించారు. భక్తులకు కంపార్టుమెంట్లలో నిరంతరాయంగా అన్నప్రసాదాలు, పాలు, కాఫీ, తాగునీరు అందించాలన్నారు. విధుల్లో ఉన్న సిబ్బంది అప్రమత్తంగా ఉండి భక్తులకు సమస్యలు రాకుండా చూడాలన్నారు. భక్తులకు టిటిడి అందిస్తున్న సౌకర్యాలను ఆయన స్వయంగా పరిశీలించారు. భక్తులతో మాట్లాడి దర్శనానికి ఎన్నిగంటలకు వచ్చారు. ఏంత సమయం నిరీక్షణ విషయాలు తెలుసుకున్నారు. తనిఖీల్లో అదనపు ఇఒ చౌదరి, ఆలయ డిప్యూటీ ఇఒ లోకనాథం, విఎస్‌ఒ అల్లంసురేంద్ర, వైకుంఠమ్ ఏఇఒలు శ్రీహరి, మునిరత్నం, ఏవిఎస్‌ఒ మనోహర్ ఉన్నారు.



# వరదబాధితుల కోసం అదానీ గ్రూప్ విరాళం రూ.25 కోట్లు



**విజయవాడ సెప్టెంబరు 19 ప్రభాతవార్త ప్రతినిధి:** కుండపోత వర్షాలు వరదలతో విలవిల్లాడిన ఆంధ్రప్రదేశ్‌కు సాయం చేసేందుకు అదానీ గ్రూప్ ముందుకొచ్చింది. అదానీ ఫౌండేషన్ రూ.25 కోట్లు సాయం ప్రకటించింది. ఈ మేరకు గౌతమ్ అదానీ ఎక్స్ వేదికగా వెల్లడించారు. అపార నష్టం చవిచూసిన ఆంధ్రప్రదేశ్‌ను ఆదుకునేందుకు తమవంతు సహకారం అందిస్తున్నట్లు పేర్కొన్నారు. ఏపీ సీఎం చంద్రబాబుకు సంబంధిత పత్రాలను అదానీ పోర్ట్స్ ఎండీ కిరణ్ అదానీ అందజేస్తున్న ఫోటోను షేర్ చేశారు.

# అనారోగ్యంతో బాధపడుతున్న కుమారుడికి వైద్యసాయం అందించండి

## - 33వ రోజు మంత్రి లోకేష్ 'ప్రజాదర్బార్'

**మంగళగిరి,సెప్టెంబర్ 19,ప్రభాతవార్త :** ప్రజాసమస్యల పరిష్కారమే లక్ష్యంగా ముందుకు సాగుతున్న విద్య,ఐటి,శాఖల మంత్రి నారా లోకేష్ 33వ రోజు "ప్రజాదర్బార్"కు వినతులు వెల్లువెత్తాయి. రాష్ట్ర వ్యాప్తంగా వివిధ సమస్యలతో సతమతమవుతున్న ప్రజలు.. ఉండవల్లిలోని నివాసం వద్ద ఉదయం నుంచే బారులు తీరారు. మంత్రి నారా లోకేష్‌ను స్వయంగా కలసి తమ సమస్యలను విన్నవించారు. ప్రతి ఒక్కరి విజ్ఞప్తిని స్వీకరించిన మంత్రి పరిష్కారానికి కృషిచేస్తామని భరోసా ఇచ్చారు. అనారోగ్యంతో బాధపడుతున్న తమ కుమారుడికి వైద్యసాయం అందించి ఆదుకోవాలని మంగళగిరి 12వ వార్డుకు చెందిన తమ్మిశెట్టి రమణమ్మ మంత్రి నారా లోకేష్‌ను కలసి విజ్ఞప్తి చేశారు. మతి స్థిమితం లేని కారణంగా తమ కుమారుడు మూడు నెలలు తప్పిపోవడంతో అతడికి ఇచ్చే దివ్యాంగ పెన్షన్ నిలిపివేశారని,



తిరిగి వచ్చిన కారణంగా పెన్షన్ పునరుద్దరించాలని మంగళగిరి సాయినగర్‌కు చెందిన గుండా అన్నపూర్ణమ్మ విజ్ఞప్తి చేశారు. మంగళగిరి పానకాల లక్ష్మీనరసింహస్వామి 3,4ఘాటు రోడ్డు మలుపులకు రిటైనింగ్ వాల్ నిర్మించాలని వెనిగళ్ళ ఉమాకాంతం విజ్ఞప్తి చేశారు.

# సమన్వయంతో తిరుమలేశుని బ్రహ్మోత్సవాలు విజయవంతం చేద్దాం

## - జిల్లా యంత్రాంగంతో టిటిడి ఇఒ శ్యామలరావు



**తిరుమల,సెప్టెంబర్ 19ప్రభాత వార్తప్రతినిధి:** ఏడుకొండల వేంకటేశ్వర స్వామి వార్షిక బ్రహ్మోత్సవాలు అక్టోబర్ 4నుండి 12వతేదీ వరకు జరగనున్నాయని, టిటిడి, పోలీసు, రెవెన్యూ, వైద్య విభాగం, ఆరోగ్యం పారిశుధ్య విభాగలు సమన్వయంతో పనిచేసి విజయవంతం చేయాలని టిటిడి ఇఒ జె.శ్యామలరావు పిలుపునిచ్చారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చూడాని, అందుకు తగ్గట్లు ఏర్పాట్లు ఉన్నాయన్నారు. ఆలయ మాఢవీధుల్లో గ్యాలరీల్లోకి చేరుకునేలా సులభంగా మార్గాలను ఏర్పాటుచేసినట్లు తెలిపారు. బ్రహ్మోత్సవాల్లో ముఖ్యంగా గరుడసేవరోజు భక్తుల నియంత్రణ, ప్రశాంతంగా స్వామివారి వాహనసేవ వీక్షణ చేయించేలా చూద్దామన్నారు. బ్రహ్మోత్సవాలకు భద్రత, భక్తులకు సౌకర్యాల కల్పన, వాహనాల పార్కింగ్, వైద్యసదుపాయాలు తదితర వాటిపై గురువారం సాయంత్రం టిటిడి ఇఒ జె.శ్యామలరావు, అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి, తిరుపతి జిల్లా ఎస్పీ లంకెల సుబ్బరాయుడు, జెఇఒలు వీరబ్రహ్మం, గౌతమి, సివిఎస్‌ఒ శ్రీధర్, సంయుక్తకలెక్టర్ శుభంబన్సల్, తిరుపతి నగరపాలక కమిషనర్ మౌర్య, ఆర్టీసి ఆర్‌ఎం చెంగల్‌రెడ్డి, సిపిఆర్‌ఒ డాక్టర్ తలారి రవితో కలసి సమీక్షించారు. అన్ని శాఖలు, విభాగాలు సమన్వయంగా పనిచేయాలన్నారు. అవసరమైన అన్ని ప్రాంతాల్లో సిసి కెమెరాలు ఏర్పాటు, భక్తుల భద్రత, సౌకర్యాలు, చిన్నపిల్లలు, వృద్దులు, కళాకారులు అందరికీ వసతి, అన్నప్రసాదాలు, రవాణా తదితర వాటిని సమకూర్చుకునేలా ప్రణాళికలు సిద్దం చేశామన్నారు.

# సస్పెన్షన్ జీవోను రద్దు చేయండి

## హైకోర్టును ఆశ్రయించిన గనులశాఖ మాజీ ఎండి విజి వెంకటరెడ్డి

**విజయవాడ సెప్టెంబరు 19 ప్రభాతవార్త ప్రతినిధి:** తన సస్పెన్షన్‌ను సవాలుచేస్తూ గనులశాఖ పూర్వ ఎండీ వీజీ వెంకటరెడ్డి హైకోర్టును ఆశ్రయించారు. బుధవారం ఈ వ్యాజ్యంపై విచారణ జరిపిన హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ ఎస్.సుబ్బారెడ్డి పూర్తి వివరాలు సమర్పించాలని ప్రభుత్వాన్ని ఆదేశిస్తూ విచారణను అక్టోబరు 14కు వాయిదా వేశారు. జగన్ ప్రభుత్వ హయాంలో వైకాపా పెద్దల ఇసుక, ఖనిజ, గనుల దోపీడీకీ వెన్నుదున్నుగా నిలిచారని వెంకటరెడ్డి తీవ్ర ఆరోపణలు వచ్చాయి. దీంతో విచారణ చేసిన ప్రస్తుత ప్రభుత్వం ఆయనను సస్పెండ్ చేసింది. ఈ ఏడాది జులై 31 న తనను సస్పెండ్ చేస్తూ రాష్ట్రప్రభుత్వం జారీచేసిన జీఓ 61 ని సవాలు చేస్తూ వెంకటరెడ్డి హైకోర్టును ఆశ్రయించారు. మరోవైపు తనపై క్రమశిక్షణ చర్యలకు ఆదేశిస్తూ ఈ ఏడాది ఆగస్టు 21న జారీచేసిన జీఓ 1459పై స్టే విధించాలని కోరారు. డిప్యుటేషన్ కాలపరిమితి ఈ ఏడాది జులై 31తో ముగిసిందని ఆగస్టు 1న ఇండియన్ కోస్ట్‌గార్డ్స్‌కు రిపోర్ట్ చేశానన్నారు. ఈ నేపథ్యంలో సస్పెన్షన్, క్రమశిక్షణ చర్యలు తీసుకునే అధికారం రాష్ట్ర ప్రభుత్వానికి లేదని తెలిపారు.

# ఉద్యాన పంటల రైతులకు ఇన్‌పుట్ సబ్సిడీ రూ.5.78 కోట్లు విడుదల

**విజయవాడ,సెప్టెంబరు19,ప్రభాతవార్తప్రతినిధి:** పంటల రైతులకు ఇన్‌పుట్ సబ్సిడీ కింద రూ.5.78,18,000 అందజేసేందుకు పాలనాపరమైన ఆమోదాన్ని తెలుపుతూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. జూలైలో కురిసిన భారీ వర్షాలు, వరదలు కారణంగా రాష్ట్రంలో ఉద్యాన పంటల రైతులు 8,376 మంది నష్టపోయారు.

బాధిత రైతులకు డీబీటీ కింద ఇన్‌పుట్ సబ్సిడీ అందజేయాలని రెవెన్యూశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఆర్పీ సీసోడియా ఉత్తర్వుల్లో వివరించారు.

# రాష్ట్రానికి రూ.989కోట్లు ఆర్థిక సంఘం నిధులు

**విజయవాడ,సెప్టెంబరు19,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలోని పంచాయతీలు, జిల్లా, మండల పరిషత్‌లకు కేంద్ర ప్రభుత్వం రూ.988కోట్లు 15వ ఆర్థిక సంఘం నిధులు విడుదల చేయనుంది. 2024-25 ఆర్థిక సంవత్సరానికి మొదటి విడుతగా వీటిని అందిస్తున్నట్లుగా కేంద్ర పంచాయతీరాజ్ మంత్రిత్వశాఖ నుంచి రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖకు సమాచారం అందింది. వారం, పది రోజుల్లో నిధులు ఖజానాకు జమయ్యే అవకాశాలున్నాయి. 2023-24 సంవత్సరానికి రెండో విడతగా కేంద్రం ఇచ్చిన రూ.724 కోట్లును గత నెలలో పంచాయతీలు, జిల్లా మండల పరిషత్‌లకు ప్రభుత్వ విడుదల చేసింది. వీటి వినియోగం ధ్రువీకరణ పత్రం కేంద్రానికి పంపడంతో 2024-25 సంవత్సరానికి సంబంధించి మొదటి విడుత నిధులు విడుదల చేసిందని పంచాయతీరాజ్‌శాఖ అధికారులు తెలిపారు.

# సాహితీ సౌరభాన్ని ప్రజలందరికి అందించిన బోయిభీమన్న : మంత్రి కందుల దుర్గేష్



**విజయవాడ,సెప్టెంబరు 19,ప్రభాతవార్తప్రతినిధి:** తెలుగుజాతి గొప్పదనాన్ని, సాహితీ సౌరభాన్ని ప్రజలందరికి అందించిన బోయిభీమన్న అని రాష్ట్ర సాంస్కృతిక శాఖా మంత్రి కందుల దుర్గేష్ శ్లాఘించారు. గురువారం రాష్ట్ర ప్రభుత్వ భాషా సాంస్కృతిక నిర్వహించిన విజయవాడ డాక్టర్ బోయి భీమన్న 113వ జయంతి సభలో పాల్గొన్నారు. ఆయన సాంస్కృతిక శాఖా మాజీ సంచాలకుడు రేగుళ్ళ మల్లిఖార్జునరావు చిత్రీకరించిన భీమన్న చిత్రపటాన్ని ఆవిష్కరించి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మంత్రి, సీనియర్ పాత్రికేయుడు కందుల సురేష్ మాట్లాడుతూ ఆయన అద్భుత రచనా విధానం మరువలేదన్నారు. సాహిత్యాన్ని మాధ్యమంగా తీసుకుని కుల, మత, వర్గ విభేద రహితమైన భారతజాతి ఆవిర్భవించాలన్నారు. జాతీయవాదంతో పాటు దళిత వాదాన్ని కుడా సమ్మిళితం చేసిన మహోన్నత వ్యక్తి బోయి భీమన్న అని మంత్రి అన్నారు. అంబేద్కురుడా అనే పాట దళిత జాతీయ గీతంగా నిలిచి వాడ, వాడల్లో వినిపించింది. ఆయన సాధించిన ప్రగతి, సాహితీ పరంగా చూపించిన చొరవ ఈ రాష్ట్రాన్ని కేవలం ఆంధ్ర మహాసభ అనే ప్రాంతం నుంచి దళిత మహసభకు వైపుకు నడిపించిన విధానాన్ని కొనియాడారు.

# 21వ శతాబ్దపు విద్యాసంస్కరణలపై జాతీయ సదస్సు

**ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం,సెప్టెంబర్ 19,ప్రభాతవార్త :** ప్రొఫెసర్ కొత్త సచ్చిదానంద మూర్తి ఆఫ్రో-ఆసియన్ ఫిలాసఫీస్ ఆధ్యయన కేంద్రంలో జాతీయ సెమినార్‌ను నిర్వహిస్తు న్నట్లు సెమినార్ డైరెక్టర్ ప్రొఫెసర్ ఎం త్రిమూర్తిరావు తెలిపారు. పద్మ విభూషణ్ ప్రొఫెసర్ కొత్త సచ్చిదానంద మూర్తి విజన్ ఆన్ ఫిలాసఫీ ఆఫ్ ఎడ్యుకేషన్ రిఫ్లెక్షన్స్ ఆన్ 21సెంచరీ ఎడ్యుకేషనల్ పాలసీ ఇన్ ఇండియా అండ్ ప్లానింగ్ అనే అంశంపై సెప్టెంబర్ 30, అక్టోబర్ 1 తేదిల్లో సెమినార్ జరుగుతుం దన్నా రు. ఈ మేరకు సెమినార్ బ్రోచర్‌ను ఉప కులపతి ఆచార్య కె.గంగాధర రావు ఆవిష్క రించారు. కార్యక్రమంలో రెక్టార్ ఆచార్య కె.రత్న షీలా మణి, రిజిస్ట్రార్ ఆచార్య జి.సింహా చలం, ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపాల్, ఆచార్య సిహెచ్ స్వరూ పరాణి, విశ్రాంత ఆచార్యులు, ప్రొఫెసర్ కె.సచ్చిదానంద మూర్తి ఆధ్యాయన కేంద్రం పూర్వ సంచాలకులు ఆచార్య సి.నరసింహారావు, ఎన్ఎస్ఎస్ కోఆర్డి నేటర్ వి.దివ్యతేజోమూర్తి అధ్యాపకులు కె.సోమశేఖర్, ఏ.వి.వి.ఎస్.స్వామి, ఫిలంతరఫిస్ట్ గద్దె మంగయ్య, పూర్వ రిజిస్ట్రార్ ఆర్.సాంబ శివరావు మద్రాస్ విశ్వవిద్యాలయం విశ్రాంత ఆచార్యులు కోటేశ్వరప్రసాద్, డాక్టర్ బస వేశ్వరరావు. వై.రాధాకృష్ణ, విశ్రాంత డిఈఈ శివరామకృష్ణ, మహాత్మా జ్యోతిరావు పూలే అధ్యాయన కేంద్రం ప్రోగ్రామర్ బి.కోటి యాదవ్, సిబ్బంది, పరిశోధకులు పాల్గొన్నారు.


ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం
పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ శాఖ
ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెండర్ నోటీసు
నిట్ నం.09/MPLAD గ్రాంట్ (M.V.V. సత్యనారాయణ, గౌరవనీయులైన MP. LS)/EE PRI AKP/02024-25/తేది: 12.09.2024
అనకాపల్లి జిల్లాలో 1 పని అంచనా విలువ రూ.25.00 లక్షలకు ఆన్‌లైన్ టెండర్లు కోరబడుచున్నవి. టెండర్ డాక్యుమెంట్ లభించు తేది: 20.09.2024, ఉ.11.00 గం. నుండి 04.10.2024 మ.3.30 గం.ల వరకు. మిగిలిన వివరాలను www.ap.eprocurement.gov.inలో పొందవచ్చును. ఫోన్: 8309298823. సం/- కార్యనిర్వాహక ఇంజనీరు, పి.ఆర్.ఐ. డివిజన్, అనకాపల్లి
DIPR.No.14054/CL/Advt/1/1/2022-23, తేది: 19.09.2024

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం
అటవీ శాఖ
ప్రకటన
నెం.21/2014/ఎస్ 2, తేది: 05.09.2024
విశాఖపట్నం, అటవీ డివిజన్ యందు (చిన్ననాగమయ్యపాలెం-1500 కెజిలు, దువ్వాడ-100 కెజిలు) జీడిమామిడి తోట నుండి జీడి పిక్కలు సేకరించి నిల్వ చేసిన వాటిని తీసుకొని పోవుటకు విశాఖపట్నం జిల్లా అటవీశాఖాధికారి వేలం నిర్వహించదును. తేది: 21.09.2024న ఉ.11.00 గం.లకు కంభాలకొండ, పోతిన మల్లయ్యపాలెం దగ్గర, విశాఖపట్నంలో బహిరంగ వేలం నిర్వహించబడును. ఇతర వివరాలను ఈ కార్యాలయములో పొందగలరు. ఫోన్: 9440810034. సం/- జిల్లా అటవీశాఖాధికారి, విశాఖపట్నం
DIPR.No.14051/CL/Advt/1/1/2022-23, తేది: 19.09.2024


# ఆంధ్ర ఆటగాళ్ల దూకుడు

## - అర్థ సెంచరీలు చేసిన శ్రీకర్ భరత్, రిక్కీ భుయ్



**అనంతపురం క్లాక్‌టవర్,సెప్టెంబర్ 19,ప్రభాతవార్త:** దులీప్‌ట్రోఫీలో భాగంగా అనంతపురం ఆర్డీటీ స్పోర్ట్స్ సెంటర్‌లో ఆఖరు రౌండ్‌కు సంభందించి గురువారం ఇండీయా ఏ,సీ జట్ల మధ్య జరిగిన మ్యాచ్‌లో ఇండీయా ఏ జట్టు ఆటగాడు శాశ్వత్ రావత్ సూపర్ సెంచరీతో ఆదరగోట్టాడు. ఇండీయా బీ,డీ జట్ల మధ్య జరిగిన మ్యాచ్‌లో ఇండీయా డీ జట్టు ఆటగాడు సంజు శాంమ్‌సన్ మెరిశాడు. ఇతనికి తోడుగా ఆంధ్ర ఆటగాళ్లు శ్రీకర్ భరత్, రిక్కీ భుయ్‌లు అర్థ సెంచరీతో ఆకట్టుకున్నారు. దీంతో డీ జట్టు భారీ స్కోర్ దిశగా పయనిస్తోంది. ఇండీయా డీ జట్టు కెప్టెన్ శ్రేయస్ అయ్యార్ మరోసారి డకౌట్ అయ్యారు. ఇండీయా ఏ,సీ జట్ల మధ్య జరిగిన మ్యాచ్‌లో ఇండీయా సీ జట్టు టాస గెలచి ఫీల్డింగ్ ఎంచుకుంది. ఇండీయా సీ జట్టు బౌలర్ల దాటికి ఇండీయా ఏ జట్టు 36 పరుగులకే ఐదు కీలకమైన వికెట్లు కోల్పోయింది. ప్రతమ్ సింగ్ 6, కెప్టెన్ మయాంక్ అగర్వాల్ 6, తిలక్ వర్మ 5, రియాన్ పరాగ్ 2, కుమార్ కుషగ్ర డకౌంట్ అయ్యారు. ఈ దశలో శశ్వత్ రావత్, సామ్స్ ములానీ వికెట్ పడకుండా బాధ్యతాయుతంగా ఆడారు. జట్టు స్కోరు 123 పరుగుల వద్ద సామ్స్ ములానీ 44(5 ఫోర్లు ఒక సిక్స్)పరుగుల వద్ద ఆరో వికెట్ రూపంలో ఔటయ్యాడు. ఈ దశలో శాశ్వత్ రావత్ దూకుడు పెంచాడు. ఈ క్రమంలో సెంచరీ సాధించాడు. ఆటముగిసే సమయానికి శాశ్వత్ రావత్ 235 బంతుల్లో 15 ఫోర్ల సహాయంతో 122 పరుగులతో అజేయంగా నిలచాడు. ఆవేష్ ఖాన్ 16 పరుగులతో క్రీజ్‌లో ఉన్నాడు. ఇండీయా సీ జట్టు బౌలర్లలో అన్షుల్ కాంబోజ్ 3 వికెట్లు, విజయ్ కుమార్ వైశాక్ 2 వికెట్లు తీసుకున్నారు. టాస్ గెలచిన ఇండీయా బీ జట్టు ఫీల్డింగ్ ఎంచుకుంది.

# కల్తీ పై ఆకస్మిక తనిఖీలు

**విజయవాడ సెప్టెంబరు 19 ప్రభాతవార్త ప్రతినిధి:** వంటనూనెలపై కస్టమ్స్ సుంకం పెంచే అవకాశం ఉందన్న కథనాల నేపథ్యంలో పామోలిన్ ఇతర వంట నూనెలు ధరల్లో పెరుగుదల కల్తీ పై ఆకస్మిక తనిఖీలు నిర్వహిస్తున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఈ తనిఖీలు కొనసాగుతున్నారు., విజిలెన్స్ ఎన్‌ఫోర్స్ మెంట్. ప్రభుత్వ ఆదేశాల మేరకు సామాన్య వినియోగదారులపై భారంపడే ఆకస్మిక ధరల పెరుగుదలను నియంత్రించేందుకు చర్యలు రాష్ట్రవ్యాప్తంగా ఏకకాలంలో మొత్తం 12 యూనిట్లు పరిధిలో 26 జిల్లాల్లో 43 టీమ్‌లతో 92 ఆవరణలలో ఆకస్మిక తనిఖీలు. తనిఖీలలో 14293 లీటర్ల వంట నూనెలు 89250 కేజీల వేరుశనగ విత్తనాలు 298 సంచుల వేరుశనగ పిప్పి వీటి విలువ రూ.1,75,65,129 లు జప్తు. అపరాధ రుసుము రూ.5,14,000తో కలిపి మొత్తం రూ.1,80,79,129 లు. లీగల్ మెట్రోలాజి ఆక్ట్ ప్రకారం 70 ఫుడ్ సేఫ్టీ ఆక్ట్ ప్రకారం 16, నిత్యావసర వస్తువుల ఆక్ట్ ప్రకారం 1 కేసు నమోదు. కృత్రిమ కొరతను సృష్టించి, నిబంధనలు అతిక్రమించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని విజిలెన్స్ ఎన్‌ఫోర్స్ మెంట్ డీజీ హరీష్ కుమార్ గుప్తా ప్రకటించారు.


వార్త జర్నలిజం కళాశాల

తెలుగు మీడియా రంగాన్ని కొత్తపుంతలు తొక్కించి జన బాహుళ్యంలో చెరగని ముద్ర వేసిన 'వార్త' దినపత్రిక ఎందరో సుశిక్షితులైన జర్నలిస్టులను తీర్చిదిద్దింది.

వృత్తిపట్ల ఆసక్తి
నిబద్ధత
సత్యనిష్ఠ

ఉన్నవారికి ఇదే మా ఆహ్వానం

ఎంపిక విధానం

రాత పరీక్ష తప్పనిసరి: వర్తమాన, సమీకాలీన సామాజిక, రాజకీయ, అభివృద్ధి అంశాలపై పరీక్ష రాయాల్సి ఉంటుంది.
తెలుగు-ఆంగ్లం ప్రతిని తెలుగులోకి అనువాదం చేయగలిగి ఉండాలి.
సమకాలీన వ్యవహారాలపై వ్యాసాన్ని మీ ఆన్‌లైన్ దరఖాస్తుకు జత పరచాలి. స్కాన్డ్ కాపీని పంపితే చాలు.

- తెలుగు ఆంగ్ల భాషా పరిజ్ఞానం
- వర్తమాన వ్యవహారాలపై కనీస అవగాహన,
- మీడియా రంగంపై అభిరుచి
- ప్రజాకాంక్షలకు నిలువుటద్దంగా ఉండాలన్న తపన

అభ్యర్థుల ఎంపిక సంస్థ నియమనిబంధనలకు లోబడి ఉంటుంది.

కోర్సు కాల పరిమితి: 9 నెలలు

క్షేత్రస్థాయి శిక్షణ: 3 నెలలు

ఆపై 3 నెలలు డెస్క్‌లో పని చేయాల్సి ఉంటుంది.

స్టైపెండ్: రూ 10,000

విజయవంతంగా శిక్షణ పూర్తి చేసిన వారికి 'వార్త' దినపత్రికలో ఉద్యోగావకాశాన్ని కల్పిస్తుంది. ఈ తరుణంలో విశేష ప్రతిభ చూపిన వారికి ముందుగానే ఉద్యోగావకాశం దొరుకుతుంది. ఇందులో సాఫల్యత సాధించిన వారికి సంస్థ నియమనిబంధనల మేరకు జీత భత్యాలు ఉంటాయి.

పరీక్ష కేంద్రాలు: తెలుగు రాష్ట్రాల్లోని అన్ని 'వార్త' పత్రిక కేంద్రాలలో..

అంగీకార పత్రం: ఈ ఏడాది కాలపు శిక్షణ, ప్రొబేషన్ పీరియడ్ కాలంలో శిక్షణ పొందిన వారు మా వద్ద విధిగా కనీసం రెండు సంవత్సరాల పాటు పని చేయుటకు సిద్ధపడుతూ ఒక అంగీకార పత్రాన్ని ఇవ్వాల్సి వుంటుంది.
అర్హత: ఏదేని డిగ్రీ చదివిన వారు
వయసు: 30 సంవత్సరాలలోపు
దరఖాస్తు చేయుటకు చివరి తేదీ: 30-9-2024
ప్రవేశ పరీక్ష: 05-10-2024
కోర్స్ ప్రారంభం: 21-10-2024
శిక్షణ కేంద్రాలు: హైదరాబాద్, విజయవాడ
దరఖాస్తులను hrd@vaartha.com కి పంపాలి.

వార్త జర్నలిజం కళాశాల
వార్త కాంపౌండ్, డోర్.నం.396,
డిబిఆర్ మిల్స్ రోడ్
లోయర్ ట్యాంక్‌బండ్,
హైదరాబాద్-500086- తెలంగాణ


# చదువుల 'గురువు'కు దండాలు: వరాలకై పూజలు

**శ్రీకాళహస్తి,సెప్టెంబర్ 19 ప్రభాతవార్త** చదువుల గురువు గురుదక్షిణామూర్తికి గురువారం షోడషాభిషేకాలు నిర్వహించారు. గురువుకు దండాలు పెడుతూ వరాలకై భక్తులు, విద్యార్థులు మొకరిల్లారు. చదువుల రేడు గురుదక్షిణామూర్తి అంటారు. అంతేకాక పంచభూత లింగాల్లో వాయులింగేశ్వరుడు స్వయంభువుగా వెలసిన దివ్యక్షేత్రం శ్రీకాళహస్తీశ్వరాలయంలో క్షేత్రపాలకుడుగా గురుదక్షిణామూర్తి వెలసి భక్తుల కొంగుబంగారంగా వరాలిస్తున్నారు. గురువారం ఆలయంలోని గురుదక్షిణామూర్తికి నిత్య పూజలు, అభిషేకాలకు అలరారుతున్నారు. గురువారం పూజలు అభిషేకాలను ఆలయ అభిషేక గురుకుల్ నిరంజన్ గురుకుల్ సారధ్యంలో పూజలు, అభిషేకాలు, అలంకారాలు నిర్వహించారు. ఆలయంలో పాఠశాలల పునః ప్రారంభం కారణంగా భక్తుల సంఖ్య పరిమితంగా ఉంది. దాంతో వచ్చిన వారు సుదర్శనం, సత్వర దర్శనం చేసుకున్నారు. రాహు కేతుదోష నివారణ పూజలకు కూడా భక్తులు అంతంతమాత్రంగానే ఉన్నారు.



## మన్యం కవి చేతుల మీదుగా జమాల్‌ఖాన్‌కు సన్మానం

చింతూరు, సెప్టెంబర్ 19, ప్రభాతవార్త

విలీన మండలాల్లో ఎక్కడ ఏఆపద వచ్చినా నేనున్నా అంటూ ముందుకు వచ్చే చింతూరుకు చెందిన ప్రముఖ ఆయుర్వేద వైద్యుడు జమాల్‌ఖాన్‌కు మన్యం కవి నూనె రమేష్ గురువారం ఘనంగా సన్మానించారు. వరదల వల్ల ముంపునకు గురైన ప్రాంతాల్లో ప్రజలకు జమాల్‌ఖాన్ చేసిన సేవలను కొనియాడుతూ ఆయనపై మన్యం కవి వ్రాసిన కవిత్వాన్ని బహుకరించి, శాలూవాను కప్పి సన్మానించారు. మన్యం వాసుల మనసు దోచుకున్న శిఖామణి అందరి బంధువు అన్నదాత,కన్నీళ్ళను తుడిచి కష్టాల సుడిగుండాల నుండి దానగుణ సంపన్నుడు అని ఆయనపై కవిత్వాన్ని వ్రాసి బహుకరించారు.

## వరదలకు దెబ్బతిన్న పంటలకు తక్షణమే నష్టపరిహారం చెల్లించాలి..!



### మండల సిపిఎం కమిటీ

కూనవరం, సెప్టెంబర్ 19, ప్రభాతవార్త

వరదలు, భారీ వర్షాల కారణంగా దెబ్బతిన్న పంటలకు, ఇసుక మేట వేసిన పొలాలకు ప్రభుత్వం తక్షణమే నష్ట పరిహారం చెల్లించాలని జిల్లా కూనవరం మండల సిపిఎం కమిటీ ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. గురువారం స్థానిక తహసీల్దార్‌కు వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ప్రజా ప్రతినిధులు, పార్టీ నాయకులు మాట్లాడుతూ మండలంలో అనేక గ్రామాల్లో వరదలు, భారీ వర్షాల కారణంగా వరి, మిర్చి, పత్తి పంటలు దెబ్బతిన్నాయని కాని అధికారులు ఈ దెబ్బతిన్న పంటల సర్వేను నిర్వహించలేదని అన్నారు. అలాగే కొన్ని పొలాల్లో ఇసుక మేట వేసి పంటలు నష్టపోయాయని అన్నారు. వీటికి కూడా అధికారులు సర్వేను నిర్వహించ లేదని విమర్శించారు. పోలవరం పరిహారం పొందిన పొలాలలో సైతం రైతులు పంటలు వేసి నష్టపోయారని, వాటికి సైతం నష్ట పరిహారం చెల్లించాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. వరదలు, భారీ వర్షాల కారణంగా మూడు నెలలుగా పనులు లేక, వ్యాపారాలు సాగక ప్రజలు ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వరద సహాయాన్ని అందించాలని వారు కోరారు. పెదార్కూర్, కూటూరు, మాలిరెడ్డిపల్లెగూడెం, జగ్గవరం సచివాలయాల పరిధిలోని ప్రజలకు నిత్యావసర వస్తువులు అందజేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు మండల పార్టీ నాయకులు వైఎస్ ఎంపిపి కోమరం పెంటయ్య, మేకల నాగేశ్వరరావు, నాగ మణి, వెంకమ్మ, అమ్మజీ మండల సిపిఎం పార్టీ నాయకులు పాయం సీతారామయ్య, సత్యనారాయణ, బాబు బొర్రయ్య, బొగ్గ సుబ్బయ్య, వెంకటేశ్వర్లరావు, బాబూరావు, శ్రీనివాస్, ఉపేంద్ర తదితరులు పాల్గొన్నారు.



## ఇ-మర్రిపాలెంలో ముగిసిన వినాయక నవరాత్రి ఉత్సవాలు

### -దుల్ల చెల్లారావు 49 ఏళ్ల దైవ ప్రస్థానం!

అగనంపూడి, సెప్టెంబర్ 19, ప్రభాతవార్త

ఏడుమెట్ల మర్రిపాలెంలో వినాయక నవరాత్రి ఉత్సవాలు ఘనంగా జరిగాయి. రామాలయం మండపంలో నవరాత్రి సంబరాలు ఈపదిది కూడా వినాయక ఉత్సవ విగ్రహాన్ని దుల్ల చెల్లారావు ఆధ్యాత్మిక సేవలు సంతరించుకున్నాయి సేవా కార్యక్రమాలు చేయాలని వాటిలో భాగస్వాములు కావాలని చాలా మంది ఉన్నా వాటిని బహిర్గతం చేసుకోవడానికి మనస్సుకే పరిమితం చేసుకుంటారు గ్రామంలో నిర్వహించుకోవాలనే ఆలోచన చేసుకుంటూ వచ్చిందో లేక మొక్కుగానవచే దంపతులు మనస్సులో కొలువుదీరాలో తెలియదుకాని 1970వ దశకంలో వినాయక ప్రతిమను తీసుకువచ్చి కొంత మంది యువకులతో రామాలయం వద్ద ఏర్పాటు చేశారు. గ్రామస్తులంతా సుఖసంతోషాలతో ఉండాలనే ఉద్దేశంతోనే ఆనిరుద్యాగ పూజలందుకునే వినాయక నవరాత్రి వేడుకలను నిర్వహణకు అడుగులు వేశానని చెప్పారు. ఈ ఉత్సవం గణనాథుడు కల్పించిన అవకాశంగా భావిస్తున్నట్లు అన్నారు బుధవారం అన్నసమారాధన ఏర్పాటు చేశారు. వినాయక ఉత్సవాలు ముగిసాయి. ఇందులో భాగంగా మహిళలకు ముగ్గుల పోటీలను నిర్వహించారు. విజేతలకు మాజీ కార్పొరేటర్ దుల్ల లక్ష్మీరామనాయుడు బహుమతులు అందజేశారు. నిమజ్జన వేడుకల్లో గ్రామ పెద్దలు దుల్ల సంజయ్, దుల్ల చెల్లారావు, పెదిరెడ్ల దేముడు, వరంబాబు, గణపతి మరిశా రామచంద్రరావు గ్రామ పెద్దల యువకులెల్లరు పెద్దఎత్తున పాల్గొన్నారు.

## మాతృమరణాలపై జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి సమీక్ష



మధురవాడ, సెప్టెంబర్ 19, ప్రభాతవార్త

జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి విశాఖ కార్యాలయంలో డా.పి జగదీశ్వరరావు జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి అధ్యక్షతన మాతృ మరణాల మీద సమీక్ష జరిగింది. సెప్టెంబర్ నెలలో 1 మాతృ మరణం సంభవించింది బుచ్చిరాజుపాలెం పట్టణ ఆరోగ్య కేంద్ర పరిధిలో 1మాతృ మరణం సంభవించింది. డా.పి జగదీశ్వరరావు మాట్లాడుతూ మాతృమరణం పై సమీక్ష చేసి సంబంధిత వైద్యాధికారిని ఎన్ఎంఎస్ సమీక్షించి మాతృమరణం సంభవించడానికి గల కారణాలను అడిగి తెలుసుకుని ఇకముందు మాతృమరణాలు జరగకానికి వీలు లేదని ఎన్ఎంఎస్ నిరంతర పర్యవేక్షణ ఉండాలని ఎర్లీగా గర్భిణిలు అన్నప్రతను గుర్తించుట సంబంధిత వైద్య ఆరోగ్య కార్యకర్తలు ఆ గర్భిణీ స్త్రీని వెంటనే డాక్టర్ దగ్గరకు తీసుకుని వెళ్లి తగిన వైద్యం చేయించాలి. ఈ సమావేశంనకు డా.పూర్ణేంద్రబాబు, డిఎంఎల్ఓ డా.ఎస్ జీవనరాణి, డిఐఒ డా.పి ఉషా, ఆర్ఎంఒ ఏరియా ఆసుపత్రిఅనకాపల్లి గైనకాలజిస్ట్ డా.శ్రీదేవి, డిఈఓ డా.వై.మధురి అసోసియేట్ ప్రొఫెసర్ ఎనస్థీషియా కేజీహెచ్ వర్కర్ డా.ఎసిబి నాయుడు, బ్లడ్ బ్యాంకు కేజీహెచ్ బి నాగేశ్వరరావు డెమో డా రేవతి మెడికల్ ఆఫీసర్ బుచ్చిరాజు తదితరులు పాల్గొన్నారు.

## నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

మధురవాడ, సెప్టెంబర్ 19, ప్రభాతవార్త

మధురవాడ సబ్‌స్టేషన్ నందుగల 11కెవి నవోదయ ఫీడర్‌పై మరమ్మత్తుల నిమిత్తం కొమ్మాది జంక్షన్, వైభవ్ నగర్, ప్రశాంతి నగర్, రిక్షాకాలనీ, అష్టలక్ష్మి టెంపుల్ ఏరియా గాయత్రి కాలేజ్ ఉమెన్స్, గాయిత్రికాలేజ్ కోఆర్డి కేషన్ అన్నపూర్ణాకానగర్ లేఅవుట్, డిఆర్‌కే రాజు లేఅవుట్, జీఎస్ లేఅవుట్ మొదలైన ప్రాంతాలకు విద్యుత్ సరఫరా వుండదని కావున శుక్రవారం ఉదయం 9గంటలనుంచి మధ్యాహ్నం 3గంటల వరకు మధురవాడ సబ్‌స్టేషన్ నందు ఫీడర్‌పై మరమ్మత్తుల నిమిత్తము ఈక్రింది ప్రాంతాలకు విద్యుత్ నిలుపుదల చేయబడును అని వివరం చారు.శుక్రవారం ఉదయం 9గంటల నుండి మధ్యాహ్నం 2గంటల వరకు 33/11కెవి సబ్‌స్టేషన్ పెందుర్తి సంబంధించిన 11కెవి సాయిపల్లి ఫీడర్, నిర్వహణ చెట్ల నరికివేత పనిని చేపట్టుటన ప్రతిపాదించబడింది. కింద ప్రాంతాలైన బృందావనగార్డెన్ ప్రసాద్ నగర్, అభిలేశ్వరి హాస్పిటల్ ఏరియా జనచైతన్య లేఅవుట్ దొగ్గవాణి పాలెం, రైల్వేస్టేషన్ ఏరియా, ప్రాంతాలకు విద్యుత్ సరఫరా ఉండదు. అని ఈ అసౌకర్యానికి ప్రజలు గమనించ చాలని ఆపరేషన్ జోన్-3 విశాఖ ఎక్జిక్యూటివ్ ఇంజినీర్ పోలాకి శ్రీనివాసరావు ఒక ప్రకటనలో తెలిపారు.

## కిడ్నీ మొత్తం ఆవరించిన దుప్పికొమ్ము రాయి!



### -రాయి పగలగొట్టకుండా మొత్తం తీసిన విఐఎమ్ఎస్ వైద్యులు

విశాఖపట్నం, సెప్టెంబర్ 19, ప్రభాతవార్త

సాధారణంగా కిడ్నీలలో రాళ్లంటే చిన్నచిన్నవి ఉంటాయి. కానీ దాదాపు కిడ్నీ మొత్తం ఆవరించి కటివలయంలోకి కూడా వచ్చిన దుప్పికొమ్ము ఆకారంలోని రాయి ఫుండటం చాలా తీవ్రమైన సమస్య దాదాపు 80మిమీ కంటే పొడవున్న ఈ రాయి ఇందుమూలం కిడ్నీ ఆకారంలోనే పెరగడంతో మూత్రనాళానికి అడ్డం పడదు. 62ఏళ్ల వ్యక్తి నొప్పితో బాధపడుతూ ఆసుపత్రికి వచ్చారు. ఆయనకు స్కాన్ చేసే కిడ్నీలో స్టాగ్ హార్న్ స్టోన్ ఉన్నట్లు తేలింది. మూత్రంలో రక్తచారికలు కూడా అంతగా కనిపించవు కానీ దీనివల్ల సమస్య ఎక్కువగానే ఉంటుంది. ఈకేసులో ఇది కిడ్నీని దాటి కటివలయంలోకి కూడా వచ్చింది. లాపరోస్కోపిక్ పద్ధతిలో పెద్ద కోత లేకుండా చేశాం ఇంతక ముందు చేసే చికిత్సల ఓపెన్ సర్జరీ చేసేవారు. ఇప్పుడు సాంకేతికపరిజ్ఞానాలు పెరగడంతోనొప్పి అతితక్కువగా ఉండేలా లాపరోస్కోపిక్ పద్ధతిలో చేయగలుగుతున్నాం. విశాఖ విఐఎమ్ఎస్ ఆసుపత్రికి చెందిన యూరాలజిస్టులు డా.రవీంద్రవర్మ, డా.శ్రీధర్, ఎనెస్థటిస్ట్ డాక్టర్శ్యాం కూడా కీలకపాత్ర పోషించారు. ఐలాంటి అత్యంత అరుదైన సమస్యలున్నా కేసులకు చికిత్స చేయడంలో అత్యున్నత సాంకేతిక వైద్యుల్నారు వారు ప్రదర్శించారు.



## ఘనంగా ప్రారంభమైన శివపదం సంకీర్తనా యజ్ఞం

జగదాంబ, సెప్టెంబర్ 19, ప్రభాతవార్త

మద్దిలపాలెం కళాభారతి ఆడిటోరియంలో బ్రహ్మశ్రీ సామవేదం షణ్ముఖ శర్మచే విరచిత శివపదం వద్య సంకీర్తన కార్యక్రమం గురువారం అత్యంత వైభవంగా ప్రారంభమయ్యింది. శుక్రవారం, శనివారాలలో కూడా సాయంత్రం 6గంటల నుండి నిర్వహించబడే ఈ కార్యక్రమానికి కళాభారతి యాజమాన్యం ఆతిథ్యం ఇవ్వగా రుషిపీఠం విశాఖ శాఖ నిర్వాహకులు కందాళ గాయత్రి, వేంకట సత్యశ్యామ్ నేతృత్వంలో సత్యంఫం సభ్యులు నిర్వహణ భాధ్యతలు చేపట్టారు. కార్యక్రమాన్ని బ్రహ్మశ్రీ సామవేదం షణ్ముఖ శర్మతోపాటు కళాభారతి అధ్యక్షులు ఎంఎస్ఎన్ రాజు, కార్యదర్శి డా.రాంబాబు, కెవిఎస్‌శ్యామ్, అన్నంరాజు సత్యనారాయణమూర్తి దీపారాధన చేసి జ్యోతి ప్రజ్వలన గావించి ప్రారంభోత్సవం జరిగింది. విదేశాలలో సైతం ప్రదర్శనలు ఇచ్చిన శివపదం కీర్తనలను గానం, నృత్యం కూడా జోడించి కళాకారులు చేస్తున్న ప్రదర్శనలను వీక్షిమిని ఆదరణ లభిస్తోందన్నారు.అనంతరం తెన్నేటి, ఒబిలి ప్రసాద్ సారథ్యంలో శివపదాలను రాగయుక్తంగా బృందగానం చేసి సభికులను అలరించారు. యువత సభాప్రాంగణం శివనామ స్మరణతో, ఆధ్యాత్మిక అనుభూతితో పరవశించింది.

## వ్యవసాయరంగం అధ్యయనాల మేరకు ...

### నానో డిఏపితో పంట దిగుబడి పెరుగుదల సాధ్యం

ఆరిలోవ, సెప్టెంబర్ 19, ప్రభాతవార్త

దేశంలోని వివిధ వ్యవసాయ-వాతావరణ మండలాల్లోని అనేక ప్రఖ్యాత ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ అగ్రికల్చరల్ రీసెర్చ్ సంస్థలు, రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయాలు నిర్వహించిన క్షేత్ర స్థాయి ప్రయోగాల డేటా నానో డిఏపి పంటల దిగుబడిని పెంచగలదని వెల్లడిస్తున్నాయి. కోరమాండల్ ఇంటర్నేషనల్ 2023 నుండి గ్రోమోర్ నానో డిఏపిని తయారు చేస్తోంది. సిఫార్సు చేయబడిన మోతాదులో నానో డిఏపి వినియోగించి సమృద్ధ 2.4% నుండి 27% వరకు దిగుబడి పెరిగినట్లు అధ్యయనాలు తెలుపుతున్నాయి. భారతదేశ వ్యాప్తంగా 3వేల కంటే ఎక్కువ ప్రదేశాలలో రైతుల పొలాల్లో ఈ ప్రయోగాలు జరిగాయి. వ్యవసాయ క్షేత్రాల్లో బృందం దిగుబడ తృణంలో వరి, గోధుమలు, మొక్కజొన్న, పెసలు, శెనగ, ఎర్ర శనగ, వేరుశెనగ, పత్తి, బంగాళదుంప, ఉల్లి పాయ, పొద్దుతిరుగుడు, క్యాబేజీ వంటి పంటలపై తమిళనాడు, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, కర్ణాటక, మహారాష్ట్ర, ఒడిశా, పశ్చిమ బెంగాల్, గుజరాత్, ఉత్తరప్రదేశ్, మధ్యప్రదేశ్, బీహార్, హర్యానా, పంజాబ్ రాష్ట్రాలలో అధ్యయనం చేశారు. నానో డిఏపి ని ఉపయోగించడం ప్రారంభించిన రైతులు దిగుబడుల పట్ల సంతోషంగా ఉన్నారు. నానో ఎరువుల నుండి ప్రయోజనం పొందడం ప్రారంభించారని కోరమాండల్ సంస్థ వివరించింది.

## టూర్స్ అండ్ ట్రావెల్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో వన్ టు వన్ సమావేశం

7వ పేజీ తరువాయి..

ముగించడం కళింగయుద్ధం జరిగిన ప్రదేశాన్ని సందర్శించిన తర్వాత రెండు దేశాల నుండి ట్రావెల్ ఏజెంట్లకు ఎఫ్ఎఎంఎస్ నిర్వహించడం, వియత్నాం, ఆంధ్రప్రదేశ్ రెండింటి మధ్య అడుగుజాడలను పెంచడానికి కృషిచేయడం, తొట్లకొండ లేదా ఇతర బౌద్ధ ప్రదేశాలలో బౌద్ధ ప్రార్థనలనున ప్రారంభించమని సామ్టెన్‌హిల్స్‌ను అభ్యర్థించడం, బౌద్ధమత పాఠశాల వియత్నాం, కంబోడియా, మయన్మార్, థాయిలాండ్, జపాన్, కొరియా నుండి చాలా మంది బౌద్ధ యాత్రికులను ఆకర్షిస్తుంది. కనుక బౌద్ధ విహారాన్ని కూడా ఏర్పాటు చేయండి, మరియు తైవాన్. పర్యాటక సంబంధిత విషయాలపై చాలా సన్నిహితంగా పనిచేయడానికి వియత్నాం, ఎపి యొక్క జాయింట్ టూరిజం కమిటీని ఏర్పాటు చేయడం, టూర్స్ అండ్ ట్రావెల్స్ అసోసియేషన్ ఇప్పటికే డా నాంగ్ టూరిజంతో సహకారం కోసం ఒక ఒప్పందంపై సంతకం చేసింది, గత సంవత్సరం మేము లామ్ డాంగ్ ప్రావిన్స్‌తో సైన్ అప్ చేసామన్నారు.

## వివిధ సేవా కార్యక్రమాలలో పాల్గొన్న బ్యాంక్ ఆఫ్ ఇండియా సిఈవో రజనీష్ కర్నాటక్



### -స్వఛతా హి సేవా కార్యక్రమంలో వైద్య పరికరాలు అందజేత

విశాఖపట్నం, సెప్టెంబర్ 19, ప్రభాతవార్త

బ్యాంక్ ఆఫ్ ఇండియా ఎండి, సీఈఓ రజనీష్ కర్నాటక్ గురువారం విశాఖ మండల కార్యాలయంను సందర్శించారు. బ్యాంక్ కార్పొరేట్ సామాజిక బాధ్యత కార్యకలాపాల భాగంగా కింగ్ జార్జ్ ఆసుపత్రిలో వైద్య పరికరాలను అందజేశారు సిఎస్ఆర్ పథకానికి సంబంధించిన సమావేశంలో ఫీల్డ్ జనరల్ మేనేజర్ మనోజ్ కుమార్ శ్రీవాస్తవ్ , జోనల్ మేనేజర్ కె.శ్రీనివాస్ కేజీహెచ్ సూపరిడెంట్ డా.పి శివనాండ్ పాల్గొన్నారు. 2024సంవత్సరం స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమంలో భాగంగా విశాఖపట్నం నగర పాలక సంస్థకు గార్బేజ్ క్లాంప్ వాహనం అందజేశారు. జివిఎంసీ అదనపు కమిషనర్ డి వి రమణమూర్తి పాల్గొన్నారు. జీఓఐ పథకం ఆయన స్వచ్ఛతా హి సేవా 2024, 17సెప్టెంబర్ 2024 నుంచి 2అక్టోబర్ వరకు నిర్వహించబడుతోంది. దీనిలో భాగంగా ఎండి సిఈఓ మాట్లాడుతూ 200మంది బ్యాంక్ సిబ్బందితో స్వచ్ఛత ప్రమాణం చేయించారు. వ్యాపార అభివృద్ధి కోసం బ్యాంక్ ప్రస్తుత భవిష్యత్తు కస్టమర్లతో కూడా చర్చించారు. 18లక్షల కోట్ల రూపాయల వ్యాపార మిశ్రమంతో వచ్చే 3సం.కు విజన్ సాధించడం గురించి చెప్పారు. ఇందులో 10లక్షల కోట్ల రూపాయలు డిపాజిట్, 8లక్షల కోట్ల రూపాయల అడ్వాన్స్ మొత్తం ఉంది బ్యాంక్ జూన్ నెలకు గాను 7.64లక్షల కోట్ల గ్లోబల్ వ్యాపారాన్ని నమోదు చేసిందని తెలిపారు.ఈనేపథ్యంలో ఆయన మాట్లాడుతూ ఎఫ్‌జిఎంఓ హైదరాబాద్‌ను ప్రశంసిస్తూ వారుపెరిగిన కస్టమర్ బేస్‌తో మంచి వ్యాపారం పొందడంలో చురుకుగా నిమగ్నమై ఉన్నారని చెప్పారు. ఇతర డిపిజిట్ విభాగాలలో వృద్ధిని పెంచడానికి సజావుగా ఆవిష్కరణాత్మక బ్యాంకింగ్ పరిష్కారాలను అందించడానికి కస్టమర్ సేవా పథకాలు, డిజిటల్ బ్యాంకింగ్ సామర్థ్యాలు, ప్రధాన కార్యకలాప వ్యూహాలపై చర్చించారు. బ్యాంక్ కస్టమర్ల సంతృప్తిని పెంచడం, మార్కెట్‌లో బలమైన ప్రస్తుతిని కాపాడడం కోసం బ్యాంక్ నిబద్ధతను నిర్ధారిస్తూ వారి వ్యాఖ్యలను ముగించారు.

## ఏపీఐఐసీ భూసేకరణలో భాగంగా భూములిచ్చే రైతులకు న్యాయం చేయాలని జెసికి వినతి



నక్కపల్లి, సెప్టెంబర్ 19, ప్రభాతవార్త

ఏపీఐఐసీ భూసేకరణలో భాగంగా రహదారి కోసం భూములు ఇచ్చే రైతులకు న్యాయం చేయాలని కోరుతూ ఆ ప్రాంతపు రైతులు గురువారం జాయింట్ కలెక్టర్ జాహ్నవికి వినతిపత్రం అందజేశారు. ఈ భూములు విషయమై అనకాపల్లి జిల్లా కలెక్టర్ కార్యాలయం నందు జాయింట్ కలెక్టర్ అధ్యక్షతన కాగిత నుంచి పాటిమీద వరకు రోడ్డు వెళ్ళే రహదారిలో భూములు కోల్పోతున్న రైతులతో సమావేశమయ్యారు. ధర విషయమై చర్చించారు. వేంపాడు రెవిన్యూ లో ఎకరా రేటు 46లక్షలు కాగిత రెవిన్యూ ఎకరారేటు 60లక్షలు ఇదే చివరిదగ్గర రేటు అనితెల్చి సమావేశంలో చెప్పారు. వీలైనంత త్వరగా పరిహారం కోసం చర్యలు తీసికుంటామని అని చెప్పడం జరిగింది. దీనిపై స్పందించన రైతులు కాగిత సర్పంచ్ పోతంశెట్టి రాజేష్, ఉపసర్పంచ్, అమలాపురం మాజీసర్పంచ్ సూరకాసుల గోవింద్ సర్పంచ్ శంకర్రావు, ఉపసర్పంచ్ గంటా నర్సింగరావు, కాగిత పాటిమీద రైతులు వినతిపత్రం అందజేశారు.

## సఫాయి మిత్ర కార్మికులకు కేంద్రమంత్రిచే జెసిబి వాహనాలు, పిపిఇ కిట్లు అందజేత

విశాఖపట్నం, సెప్టెంబర్ 19, ప్రభాతవార్త

సాఫాయిమిత్ర కార్మికుల సంక్షేమం ఆరోగ్యమే లక్ష్యంగా ప్రదానమంత్రి నరేంద్ర మోడీ కృషి చేస్తున్నారని కేంద్ర సామాజిక న్యాయం సాదికారత మంత్రిత్వ శాఖ మంత్రి డా.వీరేంద్ర కుమార్ పేర్కొన్నారు. గురువారం ఆయన జోన్ 3 లాసెన్స్ బే కాలనీ ఎంఎస్ఎఫ్-3లో జరిగిన కార్యక్రమంలో జీవీఎంసీ కమిషనర్ డాక్టర్ పి సంపత్ కుమార్ తో కలిసి సఫాయిమిత్ర కార్మికులకు జెసిబి వాహనాలు పిపిఇ కిట్లు అందించారు. ఈసందర్భంగా కేంద్రమంత్రి మాట్లాడుతూ సఫాయిమిత్ర కార్మికుల సంక్షేమం ఆరోగ్య పరిరక్షణకు మోడీ ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. సఫాయిమిత్ర కార్మికులు భూగర్బ డ్రేనేజీలో దిగి తమ విలువైన ప్రాణాలను పోగొట్టుకోవలసి వస్తుందని అందుకు ఏ ఒక్క సపాయిమిత్ర కార్మికుడు మ్యాన్ హోల్‌లో దిగకుండా వారి కొరకు నేషనల్ సఫాయి కర్మచారి ఫైనాన్స్ డెవలప్మెంట్ కార్పొరేషన్ ఆర్థిక సహాయంతో లబ్దిదారులకు స్వచ్ఛత ఉజ్వల యోజన పథకం కింద ప్రత్యేకమైన రెండు జెసిబి వాహనాలను నమస్తే అనే కార్యక్రమం కింద సాఫాయిమిత్ర కార్మికులకు పనిముట్లను అందించడం జరిగిందన్నారు. అనంతరం జీవీఎంసీ కమిషనర్ మాట్లాడుతూ సాఫాయిమిత్ర కార్మికులకు భూగర్భడ్రైనేజీలో దిగి పని చేయకుండా ప్రత్యేకమైన వాహనాలను జీవీఎంసీ సమకూర్చిందని ఇప్పటికే జీవీఎంసీ 15వాహనాలను సఫాయి కార్మికులకు అందించిందని ఒక్కొక్క వాహనం ఐదు మంది కార్మికులకు గ్రూపుగా కలిసి వాహనాలను వినియోగించడం జరుగుతుందన్నారు. ఆ వాహనాల ద్వారా వచ్చిన అద్దె వారి కుటుంబ అవసరాలకు ఉపయోగపడుతుందన్నారు. స్వచ్ఛత హి సేవా కార్యక్రమాన్ని ఒక సంజీవినిలా స్వచ్ఛభారత్ మిషన్ రూపొందించిందన్నారు. స్వభావ్ స్వచ్ఛత, సంస్కార్ స్వచ్ఛత నేపథ్యంలో స్వచ్ఛతా కీ భాగీదారీ సంపూర్ణ స్వచ్ఛత, సఫాయిమిత్ర సురక్షా శిబిరం అనే మూడు ప్రధాన అంశాలతో విశాఖ నగరంలో పరిశుభ్రత చర్యల దిశగా ప్రజలను భాగస్వామ్యం చేయడం జరుగుతుందన్నారు. సఫాయిమిత్ర సురక్ష శిబిరాలలో పారిశుద్ధ్యం కార్మికులకు అరోగ్య పరిక్షలు నిర్వహించడం వారి సంక్షేమానికి ప్రభుత్వ పథకాలు భీమా యోజనాలను కల్పించడం జరుగుతుందని కమిషనర్ తెలిపారు. ఈకార్యక్రమంలో కార్పొరేటర్ నొల్లి నూకరత్నం జోనల్ కమిషనరు-3, శివప్రసాద్, ప్రధాన వైద్యాధికారి డా.నరేష్‌కుమార్, పర్యవేక్షక ఇంజినీరు క్రిష్ణారావు సహాయ వైద్యాధికారి క్రిష్ణం రాజు తదితరులు పాల్గొన్నారు.



## నిరుపేద మృతుని కుటుంబానికి ఆయుర్వేద వైద్యులు జమాలాఖాన్ వితరణ

కూనవరం, సెప్టెంబర్ 19, ప్రభాతవార్త

అల్లూరి జిల్లా కూనవరం మండలంలోని మారుమూల గ్రామమైన బైరవ పట్నానికి చెందిన బెచ్చుల భీమారెడ్డి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందడం జరిగింది. నిరుపేద కుటుంబానికి చెందిన మృతునికి మానసిక వికలాంగురాలైన భార్య, కొడుకు ఉన్నారు. భీమారెడ్డి చనిపోవడంతో వీరు అనాథులుగా మిగిలిపోయారు. కడు నిరుపేద గిరిజన కొండరెడ్ల కుటుంబం కావడంతో ఈ విషయాన్ని జె.కి.టి.సి ట్రస్ట్ సభ్యులు సుఫే ప్రముఖ ఆయుర్వేద వైద్యులు జమాల్ ఖాన్‌కు తెలపడం జరిగింది. విషయం తెల్సుకున్న వెంటనే జమాల్ ఖాన్ గ్రామానికి వెళ్లి కటుంబ సభ్యులకు తక్షణ సహాయం క్రింద రూ.5వేలు అందజేయడం జరిగింది. వారికి ఆరోగ్య పరమైన సభ్యులుంటే తన వద్దకు వస్తే ఉచితంగా మందులు ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట తెలుగుదేశం పార్టీ నాయకులు పొడియం అప్పారావు, మీడియా కోఆర్డినేటర్ షేక్ రసూల్, ట్రస్టు సభ్యులు ఎండి ఇమ్రాన్‌ఖాన్, వెంకటేశ్వర్లు, కృపానందం తదితరులు పాల్గొన్నారు.



## ఆరిలోవలో అన్న క్యాంటీన్లు ప్రారంభించిన ఎమ్మెల్యే వెలగపూడి

ఆరిలోవ, సెప్టెంబర్ 19, ప్రభాతవార్త

తూర్పు నియోజకవర్గం పరిధిలోగల స్థానిక 9, 13 వార్డులో గురువారం సాయంత్రం అన్నక్యాంటీన్లు ప్రారంభోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా తూర్పు శాసనసభ్యులు వెలగపూడి రామకృష్ణబాబు హాజరయ్యారు. అనంతరం ఆయన చేతుల మీదుగా రిబ్బన్ కట్ చేసి అన్నక్యాంటీన్లు ప్రారంభించారు. పేదవాడి ఆకలి తీర్చే అన్నక్యాంటీన్లు పునః ప్రారంభిస్తున్న రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుకి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెదేపా నాయకులు ఒమ్మి సన్యాసిరావు, బుడుమూరి గోవింద్, రాగతి అచ్యుతరావు, పాత్రికొండ ధర్మరావు, యల్లమిల్లి సురేష్, మజ్జి రమణి, తురకపూడి బాలస్వామి తదితర ముఖ్యనాయకులు పాల్గొన్నారు.

## జివిఎంసి అదనపు కమిషనర్‌కి అభినందనలు



ఆరిలోవ, సెప్టెంబర్ 19, ప్రభాతవార్త

జివియంసి అదనపు కమిషనర్‌గా బాధ్యతలు చేపట్టిన రేలంగి సోమనారాయణను చినగదిలి నార్త్ షిరిడి సాయిబాబా ఆలయ ట్రస్ట్ జివియంసి కార్యాలయంలో గురువారం పుష్పగుచ్చాలు అందజేసి, శాలువతో సన్మానించారు. చినగదిలి బాబా ఆలయ గౌరవ చైర్మన్‌గా కూడా రెండు దశాబ్ధాలకు పైగా ఆలయ అభివృద్ధికి ఆధ్యాత్మిక సేవలం దిస్తున్న సోమనారాయణ బాబా ఆలయంలో గురువారం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన పూజ కార్యక్రమంలో పాల్గొని పూజలు జరిపారు. ఆలయ కమిటి చైర్మన్ వానపల్లి అప్పారావు, చీఫ్ సెక్రటరీ ఆర్.ఎ పాత్రో, సభ్యులు ఉంగరాల స్వామి, జగధీష్, రవి తదితరులు పాల్గొన్నారు.



## వరదలతో వేల ఎకరాల్లో కుళ్లిపోయిన వరిపంట

### ముంపు మండలాల్లో కుదేలైన వ్యవసాయ రంగం

చింతూరు సెప్టెంబర్ 19 ప్రభాతవార్త

గోదావరి-శబరి నదులకు సంభవించిన భారీ వరదలతో ముంపు మండలాల్లోని వేలాది ఎకరాల్లో వేసిన వరి పంటలు కుళ్ళిపోయాయి.వరదలు తగ్గిపోవటంతో కుళ్ళిన తమ వరి పంటలను చూసి చేసేది లేక రైతులు దిగాలు చెందుతున్నారు.రెక్కాడితెకాని డొక్కాడని పరిస్థితుల్లో కొట్టుమిట్టాడే ఏజెన్సీ ప్రాంతాల్లో రైతులు తమ భూముల్లో వరితో పాటు మినుములు,పెసర వంటి పంటలను పండించుకుంటారు.ఈ ఏడాది వర్షాలు సమృద్ధిగా కురవటంతో వర్షాధార పంటలు వేసే గిరిజన, గిరిజనేతర రైతాంగం వరి వ్యవసాయం ఈ ఏడాది లాభాలు కురిపిస్తుందని ఆశాగా ఉన్నారు.ఆగష్టులో పెద్దగా వరదల ప్రభావం లేకపోవటంతో రైతులు నాట్లను పూర్తి చేసి ఎరువులను వెదజల్లారు. పచ్చగా ఉన్న పంటపొలాలను చూసి మురిసిపోయారు. ప్రకృతి కన్నెరచేసింది.తుఫాను వచ్చి పడింది. గోదావరి-శబరి నదులు పొంగి ప్రవహించి వరదలు సభవించి వేలాది ఎకరాల వరి పంటలు వరదనీటిలో మునిగిపోయి దాదాపు 10 రోజులు ఉండటంతో కుళ్ళిపోయాయి.మళ్ళి నాట్లు వేయటానికి నారుదొరికే పరిస్థితి లేదు. కరేదా వెదజల్లితె వాతావరణ అనుకూలించక వర్షాలు లేక పంటలు ఎండిపోయే పరిస్థితి.దాంతో ఈ ఏడాది కూడా తిండిగింజలకు పేద, మధ్యతరగతి రైతులు ఇబ్బందులు పడాల్సిన పరిస్థితి.రైతులు తాము పండించుకున్న ధాన్యంలో అధిక భాగం తమ కుటుంబానికి సరిపడ రెండు మూడు సంతవత్సరాలకు అవసరమైన మేరకు భద్రపర్చుకోని మిగిలినవాటిని విక్రయిస్తారు.అయితే 2022లో సంభవించిన వరదల్లో సర్వం కొట్టుకోని పోవటంతో రైతులు తిండిగింజలకు తీవ్రంగా ఇబ్బందులు పడాల్సి వచ్చింది.ఆ పరిస్థితి నుంచి పూర్తిగా గట్టెక్కముందే ఈ ఏడాది తీవ్ర వర్షాలతో మళ్ళి పరిస్థితి మొదటకొచ్చింది.చింతూరు ఐటిడిఏ పరిధిలోని విలీన మండలాలు అయిన చింతూరు,కూనవరం,ఎటపాక,వి.ఆర్.పురం మండలాల్లో అనధికారక లెక్కల ప్రకారం వరిసాగు దాదాపు 30వేల ఎకరాల్లో సాగవుతుంది.ఈ క్రాఫ్‌తో సంబంధం లేకుండా.ఇవి గాక వాణిజ్య పంటలు అదనం.అయితే వరదల తరువాత వ్యవసాయశాఖ అధికారులు పూర్తిస్థాయిలో ఇప్పటి వరకు సర్వేలు పూర్తిచేసినట్టు లేదు. పోవలరవ బ్యాక్ వాటర్ ప్రభావంతో ఈ ఏడాది కూడా ముంపు మండలాల్లో వ్యవసాయరంగ కుదేలు అయ్యింది.దాంతో బహిరంగ మార్కెట్‌లో కేజి సన్నరం బియ్యం ధర రూ॥60 పలుకుతుంది. వ్యవసాయ ఆధారిత కుటుంబాలకు ఇది కాస్త భారంగా మారింది.ఈ ఏడాది కూడా వరిపంటలు లేని రైతులు అవస్థలు పడాల్సిన పరిస్థితి.ప్రభుత్వ పరంగా పూర్తి స్థాయిలో సర్వేలు చేసి రైతులను ఆదుకోవాల్సిన అవసరం ఎంతైనా వుంది.



## సమతుల్య ఆహారంతోనే సంపూర్ణ ఆరోగ్యం

### పోషణ మాసోత్సవాల్లో సిడిపివో విజయగౌరి

చింతూరు సెప్టెంబర్ 19 ప్రభాతవార్త

విద్యార్థిని విద్యార్థుల్లో సమతుల్య ఆహారం ద్వారానే సంపూర్ణ ఆరోగ్యం సాధ్యం అవుతుం దని చింతూరు సిడిపివో విజయగౌరి అన్నారు. గురువారం లక్కవరంలోని ఏకలవ్య పాఠశాలలో పోషణ మాసోత్స వాల్లో భాగంగా పోషణ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కిషోరబాలికల్లో అనేక రకమైన మార్పులు సంభవిస్తాయని, ఈ వయస్సులో విద్యార్థినులు జాగ్రత్తగా ఉండాలని, ఎక్కువ ఆహారం తీసుకోవాలని,గుడ్లు,పాలు,పల్లిచెక్కి తీసుకోవాలని, ఎలాంటి చెడు ఆలోచనలు చేయకుండా చదువుపై దృష్టిసారించాలని,ఎక్కువ సమయం చదువుకు కేటాయించి ఉన్నత చదువులు చదువుకోని సమాజానికి ఉపయోగపడేలా ఉండాలని, ఉన్నత స్థానాలు అధిరోహించాలని ఆమె ఆక్షేపించారు.చిన్న వయస్సులో వివాహాలు చేసుకోవటం వల్ల జరిగే అనర్థాలను వివరించారు. ఈ కార్యక్రమంలో ఏకలవ్య ప్రధానాచార్యులు డాక్టర్ దిలీప్‌సింగ్ ఐసిడియస్ బ్లాక్ కోఆర్డినేటర్ రాజు, వైద్యఆరోగ్య సిబ్బంది పాల్గోన్నారు.


వార్త VAARTHA CLASSIFIEDS — CLASSIFIEDS — వార్త VAARTHA CLASSIFIEDS

**CHANGE OF NAME**

★ I, MARISARLA SATEESH KUMAR S/o MARISARALA DAMODHARA NAIDU, R/o 48-8-15, FF-101 AND 102, SREE COMPLEX APTS., DWARAKA NAGAR, VIZAG changing my name from MARISARLA SATEESH KUMAR to MARISARALA SATEESH KUMAR S/o MARISARALA DAMODHARA NAIDU henceforth being called as MARISARALA SATEESH KUMAR for all purposes.

(Ro.No.24426)

**గమనిక**

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగినరీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో "వార్త" దినపత్రికకు ఏ విధమైన సంబంధం లేదు.

बैंक ऑफ़ बड़ौदा Bank of Baroda బ్యాంక్ ఆఫ్ బరోడా
లాసన్స్ బే కాలనీ బ్రాంచ్, డి.నెం.4-46-11(2), క్రింద అంతస్తు, జికె మాన్షన్ మెయిన్ రోడ్డు, పెదవాల్తేరు జంక్షన్, విశాఖపట్నం-530017, ఫోన్: 0891-2726941/2727088

**స్వాధీనతా ప్రకటన** (స్థిరాస్తి కొరకు)

(APPENDIX IV సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్సు 2002 యొక్క రూల్ 8(1) ప్రకారం)

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 ప్రకారము **బ్యాంక్ ఆఫ్ బరోడా, లాసన్స్ బే కాలనీ బ్రాంచి** యొక్క అధీకృత అధికారి అయిన ఈ దిగువ సంతకందారు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్సు 2002 నందలి సెక్షన్13(12)కు అనుబంధమైన రూలు 3 ప్రకారము సంక్రమించిన అధికారములతో **ఋణగ్రహీత: శ్రీ వై. కిరణ్ కుమార్ పాత్రో**, నివాసం : ఇ.నెం.40-245, రాఘవేంద్ర నగర్, హెచ్‌బి కాలనీ, మౌలాలి, హైదరాబాద్, తెలంగాణ - 500076 వారు చెల్లించవలసిన బకాయి మొత్తం **తేదీ.02.06.2024** నాటికి **రూ.26,95,452.11/-** + అన్‌సర్వీడ్ వడ్డీ **రూ.57,013.45/-** + ఇంకా విధించని వడ్డీ **రూ.23,130/-** + **తేది:03-06-2024** నుండి వడ్డీ మరియు లీగల్ మరియు ఇతర ఛార్జీలు నోటీసు తేది నుండి 60 రోజులలోగా చెల్లించవలసినదిగా **తేది.04-06-2024**న **డిమాండ్ నోటీసు** జారీ చేయబడినది.

ఋణగ్రహీత / హామీదారు / తనఖాదారు బకాయి సొమ్మును తిరిగి చెల్లించుటలో విఫలమైనందున ఈ దిగువ సంతకందారు సదరు చట్టములోని సెక్షన్ 13(4)కు అనుబంధమైన సదరు రూల్సు నందలి రూలు 8 ప్రకారము **తేది.18-09-2024**న దిగువ పేర్కొన్న ఆస్తులను **స్వాధీనత** తీసుకోవడమైనదని ప్రత్యేకంగా ఋణగ్రహీత, హామీదారు, తనఖాదారు మరియు సాధారణ ప్రజానీకమునకు తెలియజేయడమైనది.

ఈ ఆస్థి విషయమై ఎవరు ఎటువంటి లావాదేవిలు జరుపరాదని, ఎటువంటి లావాదేవీలైనా చెల్లించవలసిన బకాయి మొత్తం **తేది.02.06.2024** నాటికి **రూ.26,95,452.11/-** + అన్‌సర్వీడ్ వడ్డీ **రూ.57,013.45/-** + ఇంకా విధించని వడ్డీ **రూ.23,130/-** + **తేది:03-06-2024** నుండి వడ్డీ లకు **బ్యాంక్ ఆఫ్ బరోడా** వారి యొక్క లీగల్/ఇతర ఛార్జీకి లోబడి వుండునని ప్రత్యేకించి ఋణగ్రహీత / తనఖాదారు మరియు సాధారణ ప్రజానీకానికి హెచ్చరించడమైనది.

చట్టం యొక్క సెక్షన్ 13 యొక్క సబ్ సెక్షన్ (8) నిబంధనల ప్రకారం ఋణగ్రహీతలు తమ తనఖా ఆస్తులను విడిపించుకోవడానికి ఉన్న కాలవ్యవధిని వినియోగించడమునకై శ్రద్ధ వహించవలెను.

**స్థిరాస్తి వివరములు:**

విశాఖపట్నం జిల్లా, యలమంచిలి రిజిస్ట్రేషన్ సబ్ డిస్ట్రిక్ట్, అచ్యుతాపురం మండలం, దుప్పిటూరు గ్రామం మరియు పంచాయితీ, సర్వే నెం.51/2, 67, 68/1, 68/2 ప్రకారం తేది.03.04.2014 నాటి ఎల్.పి.నెం.03/2014 వుడా ద్వారా ఆమోదం పొందిన లే అవుట్ లోని ప్లాట్ నెం.లు 117 & 118లోని 754.66 చ॥గ॥లు లేదా 630.97 చ॥మీ॥ల మొత్తం విస్తీర్ణంలో 65.08 చ॥గ॥లు లేదా 54.04 చ॥మీ॥ల అవిభాజ్యపు మరియు అనిర్దేశ్యపు వాటాతో హనీ గ్రూప్ - శ్రీనివాసం మొదటి అంతస్తు (ఈస్ట్ ఫేసింగ్) నందు 1520 చ॥అ॥ల విస్తీర్ణం అనగా ప్లింత్ ఏరియా 1216 చ॥అ॥లు + కామన్ ఏరియా 304 చ॥అ॥లు మరియు కార్పెట్ ఏరియా 1064 చ॥అ॥లు మరియు స్టిల్ట్ ఫ్లోర్ నందు కార్ పార్కింగ్ విస్తీర్ణం 100 చ॥అ॥లతో గల పునాది స్థాయి వరకు గల నివాస ఫ్లాట్ నెం.201 యావత్తు ఆస్తి.**హద్దులు: తూర్పు:** 40 అ॥ల వెడల్పు రోడ్డు, **దక్షిణం:** 40 అ॥ల వెడల్పు రోడ్డు, **పడమర:** 40 అ॥ల వెడల్పు రోడ్డు, **ఉత్తరం:** ప్లాట్ నెం.116 & 119. **ఇప్పటికే ఉన్న కొలతలు: తూర్పు నుండి పడమర (ఉత్తరం వైపు) :** 120.00 అ॥లు లేదా 36.58 మీ॥లు, **తూర్పు నుండి పడమర (దక్షిణం వైపు) :** 120.00 అ॥లు లేదా 36.58 మీ॥లు, **దక్షిణం నుండి ఉత్తరం (తూర్పు వైపు) :** 56.6 అ॥లు లేదా 17.25 మీ॥లు, **దక్షిణం నుండి ఉత్తరం (పడమర వైపు):** 56.6 అ॥లు లేదా 17.25 మీ॥లు, **మొదటి అంతస్తులోని నివాస ఫ్లాట్ నెం.201 నకు హద్దులు : తూర్పు:** ఓపెన్ టు స్కై, మెట్లు మరియు కామన్ కారిడార్, **దక్షిణం:** ఓపెన్ టు స్కై, **పడమర:** ఓపెన్ టు స్కై, **ఉత్తరం:** ఓపెన్ టు స్కై.

తేది: 18-09-2024 — సం/- చీఫ్ మేనేజర్ & అధీకృత అధికారి
ప్రదేశం: విశాఖపట్నం — బ్యాంక్ ఆఫ్ బరోడా

बैंक ऑफ़ बड़ौदा Bank of Baroda బ్యాంక్ ఆఫ్ బరోడా
లాసన్స్ బే కాలనీ బ్రాంచ్, డి.నెం.4-46-11(2), క్రింద అంతస్తు, జికె మాన్షన్ మెయిన్ రోడ్డు, పెదవాల్తేరు జంక్షన్, విశాఖపట్నం-530017, ఫోన్: 0891-2726941/2727088

**(సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్సు 2002 యొక్క 8 (6) రూలు SARFAESI చట్టం 2002 నందు నిర్ధారించిన పరిధిలో 30 రోజుల ముందస్తు అమ్మకం నోటీసు**

**బ్యాంక్ ఆఫ్ బరోడా, లాసన్స్ బే కాలనీ బ్రాంచ్** తరపున ఈ దిగువ తెలిపిన సంబంధిత రుణఖాతాలకు సంబంధించి సంబంధిత ఋణగ్రహీతలు, హామీదారులు, తనఖాదారులకు క్రింద తెలియజేసిన మొత్తములు చెల్లించవలసినదిగా దిగువ ఇవ్వబడిన తేదీలలో **లాసన్స్ బే కాలనీ బ్రాంచ్** యొక్క అధీకృత అధికారి డిమాండ్ నోటీసు జారీ చేసినారని మీ అందరూ గమనించగలరు.

అటు తర్వాత, **బ్యాంక్ ఆఫ్ బరోడా, లాసన్స్ బే కాలనీ బ్రాంచ్** కు చెల్లించవలసిన బకాయిలకు సంబంధించి చట్టంనకు లోబడి 13(4) విభాగం నియమావళి పరిధిలో సెక్యూర్డ్ ఆస్తులను **బ్యాంక్ ఆఫ్ బరోడా** యొక్క అధీకృత అధికారి **లాంఛనాత్మక స్వాధీనత** తీసుకోవటమైనది మరియు **SARFAESI** చట్టం పరిధిలో ప్రాంతీయ భాష మరియు ఇంగ్లీషు వార్తా పత్రికలలో ఆయా తేదీలలో సదరు స్వాధీనతా ప్రకటన కూడా ప్రచురించటమైనది.

కనుక, చట్టంనకు లోబడి మరియు అందలి రూల్సు యొక్క నియమావళి ననుసరించి, అమ్మకమునకు ముందుగా దిగువ వివరించిన సంబంధిత తేదీలలో పూర్తి బకాయి మొత్తములు చెల్లించవలసినదిగా సెక్యూరిటి ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్సు-2002 యొక్క 8(6) నిబంధన క్రింద నేను 30 రోజుల నోటీసు కూడా పంపటమైనది.

మీ అందరికి ఈ నోటీసు తేదీ నుండి 30 దినములలోగా దిగువ తెలిపిన పూర్తి బకాయి మొత్తమును + తదుపరి వడ్డీ, ఖర్చులు మరియు వ్యయాలు చెల్లించి, బ్యాంకు స్వాధీనంలో నున్న ఆస్తులను విడిపించుకోవలసినదిగా చిట్ట చివరి అవకాశం ఇవ్వటమైనది. అట్లు చేయుటలో విఫలమైనచో, ఏదైన ఈ క్రింది పద్ధతి ద్వారా ఆస్తులు విక్రయించబడతాయి. (ఎ) ఇటువంటి సెక్యూర్డ్ ఆస్తులతో లావాదేవీలు చేస్తున్న వ్యక్తులు లేదా ఆస్తులు కొనుగోలు చేయుటలో ఇతరత్రా ఆసక్తి కల వ్యక్తులు నుండి కొటేషన్లు పొందుట ద్వారా లేదా (బి) పబ్లిక్ నుండి టెండర్లు కోరుట ద్వారా లేదా (సి) ఇ-వేలం పద్ధతి ద్వారాతో పాటు బహిరంగ వేలం నిర్వహించుట ద్వారా లేదా (డి) ప్రైవేటు ఒప్పందం ద్వారా.

చట్టం నందు / అమలులోనున్న ఏదైన ఇతర న్యాయ పరిధిలో బ్యాంకునకు ఎలాంటి ఇతర హక్కులకు భంగంవాటిల్లకుండా పక్షపాతం లేకుండా ఈ నోటీసు జారీ చేయటమైనది.

**ఋణగ్రహీతల వివరములు : ఋణగ్రహీత (హౌసింగ్ లోన్ & క్యాష్ క్రెడిట్) : శ్రీ మురళీ మోహనరావు మొజ్జాడ,** తండ్రి : ఎమ్. రామారావు, నివాసం : 53-34-3/6, ఫ్లాట్ నెం.06, రెండవ అంతస్తు, రామలక్ష్మి టవర్స్, కెఆర్‌ఎమ్ కాలనీ, విశాఖపట్నం - 530013. **సహ-ఋణగ్రహీత (హౌసింగ్ లోన్) : శ్రీమతి రాజ కుమారి మొజ్జాడ,** భర్త : మురళీ మోహన్‌రావు, నివాసం : 53-34-3/6, ఫ్లాట్ నెం.06, రెండవ అంతస్తు, రామలక్ష్మి టవర్స్, కెఆర్‌ఎమ్ కాలనీ, విశాఖపట్నం - 530013. **హామీదారు (క్యాష్ క్రెడిట్) : శ్రీ మల్లువలస రత్నాకరరావు,** తండ్రి : సత్యనారాయణ, డి.నెం.55-9-1/74, సి-304, జీవన్ విశాఖ అపార్ట్‌మెంట్స్, ఎమ్ఎమ్‌టిసి కాలనీ, ఎల్ఐసి ఆఫీస్ దగ్గర, హెచ్‌బి కాలనీ, విశాఖపట్నం - 530022.

| డిమాండ్ నోటీసు తేది: | స్వాధీనత నోటీసు తేది: | స్వాధీనత నోటీసు ప్రచురించిన తేది: | రూల్ 8(6) నోటీసు తేది: |
|---|---|---|---|
| 30-10-2023 | 04-01-2024 | 10-01-2024 | 29-08-2024 |

**తేది.28.10.2023 నాటికి చెల్లించవలసిన మొత్తం: ఋణగ్రహీత యొక్క హోమ్ లోన్ & క్యాష్ క్రెడిట్ రెండింటి బకాయి రూ.32,20,703.98/-** దీనిలో **ఋణగ్రహీత/సహ-ఋణగ్రహీత యొక్క హోమ్ లోన్ బకాయి రూ.21,78,864.25/-** మరియు **ఋణగ్రహీత/హామీదారు యొక్క క్యాష్ క్రెడిట్ బకాయి రూ.10,41,839.73/-** + వడ్డీ మరియు ఇతర ఛార్జీలతో సహా.

**స్థిరాస్తి వివరములు:**

విశాఖపట్నం రిజిస్ట్రేషన్ సబ్ డిస్ట్రిక్ట్, గ్రేటర్ విశాఖపట్నం మున్సిపల్ కార్పొరేషన్ పరిధి, మద్దిలపాలెం గ్రామం (తహసీల్దార్ గారిచే ఆమోదం పొందిన విశాఖపట్నం అర్బన్ వైడ్ ఎస్ఆర్ నెం.1293/2011/NALA తేది.09.08.2011 ప్రకారం) ఎస్.నెం.7/2పార్ట్, పట్టా నెం.240లోని 366.66 చ॥గ॥లు లేదా 306.575 చ॥మీ॥ల మొత్తం విస్తీర్ణంలో 36 చ॥గ॥లు లేదా 30.100 చ॥మీ॥ల అవిభాజ్యపు మరియు అనిర్దేశ్యపు వాటాతో అపార్ట్‌మెంట్ భవనం రెండవ అంతస్తులోని 1120 చ॥అ॥ల విస్తీర్ణంతో (కామన్ ఏరియాలతో సహా), స్టిల్ట్ ఫ్లోర్ నందు 100 చ॥అ॥ల కార్ పార్కింగ్‌తో గల ఫ్లాట్ నెం.6 (వెనుక వైపు) యావత్తు ఆస్తి.**హద్దులు: తూర్పు:** 30 అ॥ల వెడల్పు రోడ్డు, **దక్షిణం:** 5 అ॥ల వెడల్పు రోడ్డు, **పడమర:** కొయిలాడ అప్పలనాయుడు గారి ఆస్తి, **ఉత్తరం:** యర్రంశెట్టి సుబ్బారావు గారి డాబా ఇల్లు. **ఇప్పటికే ఉన్న కొలతలు: తూర్పు:** 50'-0" లేదా 15.24 మీ॥లు, **దక్షిణం:** 66'-0" లేదా 20.11 మీ॥లు, **పడమర:** 50'-0" లేదా 15.24 మీ॥లు, **ఉత్తరం:** 66'-0" లేదా 20.11 మీ॥లు., **రెండవ అంతస్తులోని ఫ్లాట్ నెం.6 (వెనుక వైపు) నకు హద్దులు : తూర్పు:** కామన్ కారిడార్, మెట్లు మరియు లిఫ్ట్, **దక్షిణం:** ఓపెన్ సెట్ బ్యాక్ స్పేస్, **పడమర:** ఓపెన్ సెట్ బ్యాక్ స్పేస్, **ఉత్తరం:** ఓపెన్ సెట్ బ్యాక్ స్పేస్.

తేది : 19-09-2024 — సం/- అధీకృత అధికారి
ప్రదేశం : విశాఖపట్నం — బ్యాంక్ ఆఫ్ బరోడా





# టూర్స్ అండ్ ట్రావెల్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో వన్ టు వన్ సమావేశం

## వియత్నాం - విశాఖపట్నం మధ్య డైరెక్ట్ ఫ్లైట్



విశాఖపట్నం, సెప్టెంబర్ 19, ప్రభాతవార్త

కనెంటి విజయ్‌మోహన్, డాక్టర్ తరుణికాకాని, శ్రీనివాస్ చిట్టూరి నేతృత్వంలోని ఆంధ్రప్రదేశ్ టూరిజం ఫోరమ్ , టూర్స్ అండ్ ట్రావెల్స్ అసోసియేషన్ ఆఫ్ ఆంధ్రా ఆధ్వర్యంలో గురువారం టూరిజంపై భారతదేశంలోని వియత్నాం రాయబారి స్తుయెన్ దాన్‌హైతో వన్ టు వన్ మీటింగ్ జరిగింది. ప్రశాంతి, తథాకుమార్, 1 గంటపాటు జరిగిన ఈ సమావేశంలో పలు అంశాలపై చర్చించారు. ద్వైపాక్షికం అందుబాటులో ఉన్న వియత్నాం , విశాఖపట్నం మధ్య డైరెక్ట్ ఫ్లైట్, చత్తీస్‌గడ్ రాష్ట్రం నుండి కేవలం 260 కిమి.దూరంలో ఉన్న విశాఖపట్నం (ఇచ్ఛాపురం నుండి ఒంగోలు వరకు 700 కి.మీ.ఇందులో రిచ్ గోదావరి క్యాచ్‌మెంట్ ప్రాంతాలు, విజయవాడ, గుంటూరు) ప్రయాణికులను ఆకర్షిస్తుంది. కాబట్టి విశాఖపట్నం వైపు చూడాలనిమేము అభ్యర్థిస్తున్నాము. ఒడిశా రాష్ట్రం విశాఖపట్నానికి 250 కి.మీటర్లు. నాగార్జున కొండ,అమరావతి,గుంటుపల్లి ఘంటసాల, భీమవరం, ఆదుర్రు,కాపవరం, కొత్తూరు తొట్లకొండ, బావికొండ, పావురాళ్ళకొండ, బొజ్జన కొండ, శాలిహుండం వంటి బౌద్ధ క్షేత్రాలను సందర్శించడానికి వియత్నాం నుండి ఎపికి పర్యాటకులను తీసుకురావడం, ఒడిశాలో పర్యటన – మిగతా 6లో

# చైన్‌మాన్లను మించిపోయిన ప్లానింగ్ సెక్రటరీలు

విశాఖపట్నం, సెప్టెంబర్ 19, ప్రభాతవార్త

జీవీఎంసీ టౌన్ ప్లానింగ్ విభాగంలో కొందరు ప్లానింగ్ సెక్రటరీలు చేతివాటం ప్రదర్శించడంలో చైన్ మాన్లను మించిపో యారు. దీంతో నిర్మాణదారులు సచివాలయం ఉద్యోగులను ప్రసన్నం చేసుకుని తమ అక్రమ నిర్మాణాలను కానిస్తు న్నారు. అక్రమ నిర్మాణాలను అరికట్టి జీవీ ఎంసీకి ఆదాయాన్ని చేకూర్చేలా ఉం దేందుకు ప్రభుత్వం సచివాలయాలను ఏర్పాటు చేసింది. అంతేకాకుండా క్షేత్ర స్థాయిలో అక్రమ భవన నిర్మాణాలు జరగకుండా ఉండేం దుకు ప్లానింగ్ సెక్రటరీలను నియమించారు. అయితే ఏదైనా నిర్మాణం చేపట్టా లంటే నిర్మాణదారులు ముందుగా టౌన్ ప్లానింగ్ సెక్రటరీలు టౌన్ ప్లానింగ్ అధికారుల అవతారమెత్తి నిర్మాణాల వద్ద రాబందుల వాలిపోయి అంతా మేమే చూసుకుం టామని భారీగా నొకే క్కస్తున్నారు. ఇదేవిధంగా జీవీఎంసీ జోన్-8లో నిబంధనలకు విరుద్ధంగా అక్రమభవన నిర్మాణం జరుగుతున్నా క్షేత్రస్థాయిలో నిర్మాణాన్ని అరికట్టాలి స్సిన సచివాలయం ప్లానింగ్ సెక్రటరీ బానోజీ నిర్మాణదారులతో కుమ్మక్కు అయిపోయారని టాక్ వినిపిస్తుంది స్థానిక ఎనిమిదవ వార్డులోని గొల్లల ఎండాడలో ఎస్ఎస్ ఎస్ స్కూల్ భవన నిర్మాణం జరుగుతుంది. ఇది ప్రైవేటు స్కూల్ విభాగం నుంచి కమర్షియల్ ప్లాన్ తీసుకొని మూడం తస్తుల కమర్షియల్ భనవ నిర్మాణం చేపడుతున్నా ఈ నిర్మాణాన్ని ప్రాథమిక స్థాయిలో ఆపవలసిన బాధ్యత సచివాయం

ప్లానింగ్ సెక్రటరీ పై ఉంది ప్లానిం



గ్ సెక్రటరీ జోన్-2 టౌన్

ప్లానింగ అధికారులని మేనేజ్ చేసి నిర్మాణదారుడు నుంచి భారీగా

ముడుపులు తీసుకున్నట్లు స్థానికులు రోపిస్తున్నారు.ఫలితంగా

**● గొల్లల ఎండాడలో ప్లానింగ్ సెక్రటరీ అండతో అక్రమ నిర్మాణం..!**

**● ఫిర్యాదులు అందినా ... పట్టించుకోని అసిస్టెంట్ సిటీ ప్లానర్, టిపివో**

పన్నుల రూపంలో జీవీఎంసీకి రావలసిన లక్షలాది రూపాయలను గండి పడింది చుట్టూ ఎటువంటి సెటప్ బాక్స్ వదలకుండా కమర్షియల్ నిర్మాణం చేస్తుండడం విశేషం ఈ అక్రమ నిర్మాణంపై ఎవరైనా ఫిర్యాదు చేసిన అక్కడ ఏసిపి, టీపిఓలు పట్టించుకోకపోవడం విశేషం ఇప్పటికైనా జీవీఎంసీ కమిషనర్ సంపత్ కుమార్ స్పందించి 8వ వార్డు గొల్లల ఎండాడ ఇంచార్జి ప్లానింగ్ సెక్రటరీ బానోజీపై దృష్టి సారించి చర్యలు తీసుకుంటే జీవీఎంసీకి పన్నులు , పెనాల్టీ రూపంలో రావలసిన లక్షలాది రూపాయలు చేకూరే అవకాశం ఉంది.



# అన్నార్తుల ఆకలి తీర్చడమే లక్ష్యం

**● భీమిలి నియోజకవర్గ ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు**

మధురవాడ, స్టెంబర్ 19, ప్రభాతవార్త

పేదలకు పట్టెడన్నం పెట్టాలనే ముఖ్యమంత్రి చంద్రబాబు ఆలోచనకు ప్రతిరూపమే అన్నా క్యాంటీన్ లనీ భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు అన్నారు. జీవీఎంసీ జోన్-2 పరిధిలోని 5వ వార్డు మారికవలస తగరపువలస జంక్షన్లో ఏర్పాటు చేసిన అన్నా క్యాంటీన్లను గురువారం ప్రారం భించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం పేదల పక్షపాత ప్రభుత్వమని పేదలకు కడుపునిండా భోజనం పెట్టే ఉదాత్తమైన కార్యక్రమాన్ని ప్రారంభించడం సంతోషంగా ఉందన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు మానసపుత్రిక అన్నాక్యాంటీన్లు విజయవంతంగా నడవడానికి విరాళానిచ్చి సహకారించాలని కోరారు. స్వాతంత్ర్య ఉద్యమ సమయంలో గోదావరి దాటి వచ్చిన ప్రతీ ఒక్కరికీ కడుపునిండా భోజనం పెట్టి మహోన్నత వ్యక్తిత్వం గల మానవతావాది డొక్కాసీతమ్మ గొప్పతనాన్ని ప్రశంసించారు. అధికారంలోకి వచ్చిన తరువాత ఎన్టీఆర్ తిరుపతిలో అన్నదాన ట్రస్టు ద్వారా ప్రతిరోజు వేలాది మంది భక్తులకు ఆకలి తీర్చే కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. దాతల నుంచి వచ్చిన రూ.1,000 కోట్లు అదాయంపై వచ్చే వడ్డీతోనే నిత్యాన్నదానం అప్రతిహతంగా కొనసాగుతోందని తెలిపారు. అదే స్ఫూర్తిని చంద్రబాబు కొనసాగించి 2014 నుంచి 2019మధ్య రాష్ట్రవ్యాప్తంగా 200కు పైగా అన్నా క్యాంటీన్లను ఏర్పాటు చేశారన్నారు. అనంతరం అన్నా క్యాంటీన్‌లలో భోజనం రుచి చూశారు. కార్యక్రమంలో కూటమి నాయకులు కోరాడ రాజ బాబు, పంచకర్ల సందీప్, మొల్లి లక్ష్మణరావు అప్పలరాజు, మొల్లి హేమలత, కె. దామోదరరావు, గంటా నూకరాజు, తదితరులు పాల్గొన్నారు.

# అనుకున్న లక్ష్యాలు సాధించాలి

అనకాపల్లి, సెప్టెంబర్ 19, ప్రభాతవార్త

జిల్లాలో వంద రోజుల యాక్షన్ ప్లాన్‌లో అనుకున్న లక్ష్యాలను సాధించాలని అధికారులను అనకాపల్లి జిల్లా జాయింట్ కలెక్టర్ ఎమ్. జాహ్నవి ఆదేశించారు. గురువారం ఉదయం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో సమావేశం మందిరంలో సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా జిల్లాలో 100 రోజుల యాక్షన్ ప్లాన్‌లో వివిధ శాఖల లక్ష్యసాధనలో పురోగతిపై జెసి సమీక్షించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి 15 రోజులకు ఒకసారి నిర్ధేశిత లక్ష్యాలు సాధించడంలో వివిధ శాఖలు పురోగతి సాధించడం పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. అదేవిధంగా కొన్ని శాఖల పనితీరు మెరుగుపరచుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా సెప్టెంబర్ 20వ తేదీ నాటికి నిర్ధేశించిన లక్ష్యాలను అన్ని శాఖల అధికారులు పూర్తిచేయాలని ఆదేశించారు. సమావేశంలో సిపిఓ రామారావు, హౌసింగ్ ప్రాజెక్ట్ డైరెక్టర్ వై శ్రీనివాసరావు డిఎంహెచ్ఓ డాక్టర్ బాలాజీ, వ్యవసాయ, హార్టికల్చర్ సెరికల్చర్ డిఆర్డిఏ పశుసంవర్ధక, మత్స్య, డ్వామా మెప్మా మైన్స్ అండ్ జియాలజీ, పంచాయతీరాజ్ , ఇరిగేషన్ గ్రౌండ్ వాటర్ , విద్యా ఫారెస్ట్ శాఖల అధికారులతో పాటు ఇతర శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

**అనకాపల్లి జెసి జాహ్నవి**



# శ్రీసంపత్ వినాయగర్ ఆలయ హుండీ లెక్కింపు

విశాఖపట్నం, సెప్టెంబర్ 19, ప్రభాతవార్త

శ్రీ సంపత్ వినాయగర్ దేవాలయం హుండీ లెక్కింపు 14 రోజులకు గాను రూ. 16,00,669/- బంగారం - 8 గ్రాముల, 210మిల్లీ గ్రాములు వెండి- 90 గ్రాములు , యుఎస్ఏ డాలర్స్ -22, చెక్ 999 వచ్చి నట్లు ఆలయ సహాయ కమిషనర్ అండ్ కార్యనిర్వహణాధికారిని కె. శిరీష తెలిపారు. ఈ హుండీలో ఫౌండర్ ఫ్యామిలీ మెంబర్ అయినా టిఆర్ చోళన్ కూడా హాజరయ్యారు. ఈ హుండీ లెక్కింపునకు శివజ్యోతి శ్రీవెం కటేశ్వర సేవా సంఘం సభ్యులు దేవాదాయ ధర్మాదాయ శాఖ తనిఖీ దారులుగా ప్రసన్న లక్ష్మీ వచ్చారు. దేవాలయ సిబ్బంది డిఎస్ ప్రసాద్, జి. గోవిందరెడ్డి, భక్తులు బ్యాంక్ ఆఫ్ ఇండియా, తదితరులు పాల్గొన్నారు.



# నగరంలో అన్నాక్యాంటీన్లు ప్రారంభం

**హాజరైన ఎంపి శ్రీభరత్, ఎమ్మెల్యే వెలగపూడి, మాజీ ఎమ్మెల్సీ మాధవ్, తదితరులు**



9లో









6లో

# వివిధ సేవా కార్యక్రమాల్లో బ్యాంక్ ఆఫ్ ఇండియా సిఈవో రజనీష్ కర్నాటక్

**- స్వఛతా హి సేవా కార్యక్రమంలో వైద్య పరికరాలు అందజేత**

## సఫాయి మిత్ర కార్మికులకు ..

# జెసిబి వాహనాలు, పిపిఈ కిట్లు

**● అందజేసిన కేంద్రమంత్రి వీరేంద్రకుమార్**



6లో

# విమానాశ్రయం పేరు మార్పు సంతోషకరం

**● కన్స్యూమర్ కాన్ఫడరేషన్ ఆఫ్ ఇండియా ఏపి అధ్యక్షుడు గోవిందరావు**

విశాఖపట్నం, సెప్టెంబర్ 19, ప్రభాతవార్త

భోగాపురం ఇక అల్లూరి సీతారామరాజు అంతర్జాతీయ విమానాశ్రయంగా మార్చినందుకు చాలా సంతోషంగా వుందని కన్జ్యూమర్ కాన్ఫి డరేషన్ ఆఫ్ ఇండియా ఆంధ్రప్రదేశ్ అధ్యక్షులు ఆదపు రెడ్డి గోవిందరావు హర్షం వ్యక్తం చేశారు. ఆయన మాట్లాడుతూ ఉత్తరాంధ్ర ప్రాంతంలో ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయ పేరు మార్పునకు రాష్ట్ర క్యాబినెట్ ఆమోదముద్ర వేయడం చాలా సంతోషకరమైన విషయమని. స్వాతంత్ర్య సమ రయోధులు మన్యం వీరుడు అల్లూరి సీతారా మరాజు పేరు మీద భోగాపురం విమానాశ్రయం హర్షం వ్యక్తం చేశారు. ఇది ఆయనకు మనం ఉత్తరాంధ్ర ప్రజలకు స్ఫూర్తిదాయకమైన నాయకులుగా మన సంస్కృతి సంప్రదాయాలని పెంచే విధంగా ఇచ్చేనివాళి అని అభివర్ణించారు.



# పరిహారం కోసం జెసికి వినతి



6లో

## తిరుమల వెంకన్న సన్నిధిలో..

# అవంతి కుటుంబం పూజలు

విశాఖపట్నం, సెప్టెంబర్ 19, ప్రభాతవార్త

ఇటీవల భవానీ దీక్ష విరమణ చేసి తిరుమల తిరుపతి శ్రీవెంక టేశ్వరస్వామి వారిని మాజీ మంత్రి ముత్తంశెట్టి శ్రీనివాస రావు సతీసమేతంగా గురువా రం దర్శించుకున్నారు. ఈయనతో పాటు ఆయన కుటుంబ సభ్యులు, మాజీ జివిఎంసి విప్, 6వ వార్డు కార్పొరేటర్ ముత్తంశెట్టి లక్ష్మీప్రియాంక శ్రవణ్ కుమార్‌రెడ్డి, అవంతి విద్యాసం స్థల వైస్ చైర్మన్ ముత్తంశెట్టి శివనందీప్, తదితరులు ఉన్నారు.



## నెల్లిపాక పిహెచ్‌సిలో స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమం....



ఎటపాక, సెప్టెంబర్, 19, ప్రభాతవార్త

స్వచ్ఛతా హీ సేవా 2024. కార్యక్రమంలో భాగంగా గురువారం పి హెచ్ సి నెల్లిపాక పి హెచ్ ఎన్ అరుంధతి ఆధ్వర్యంలో పారామెడికల్ వైద్య సిబ్బంది పి హెచ్ సి ఆవరణలో పరిసరాల శుభ్రత కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆసుపత్రి ఆవరణతో పాటు ఆసుపత్రి పరిసరాలలో ఉన్న చెత్తా చెదారం,చిన్న చిన్న పొదలను తొలగించడం జరిగింది. అనంతరం స్వచ్ఛ భారత్ పై పలువురికి వైద్య సిబ్బంది అవగాహన కల్పించడం జరిగింది. సెప్టెంబర్ 17 నుండి అక్టోబర్ 2 గాంధీ జయంతి వరకు ఈ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. అనంతరం స్వచ్ఛ భారత్ పై ప్రతిజ్ఞ చేసారు. ఈ కార్యక్రమంలో పి హెచ్ సి వైద్య సిబ్బంది పారామెడికల్ సిబ్బంది, ఆశా కార్యకర్తలు, 108 సిబ్బంది, ఆయా లు సచివాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## తెలుగు అధ్యాపకుల కోసం దరఖాస్తుల ఆహ్వానం : ప్రిన్సిపాల్ మీరా

ఎటపాక, సెప్టెంబర్, 19, ప్రభాతవార్త

నెల్లి పాక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో గెస్ట్ తెలుగు ,వాణిజ్య శాస్త్రం అధ్యాపకులు కోసం దరఖాస్తులు కోరుతున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ షేక్ నాగుల్ మీరా గురువారం పత్రిక ప్రకటన లో తెలిపారు.యం. ఏ తెలుగు చేసి కనీసం యాభై శాతం మార్కుల తో ఉత్తీర్ణత కలిగి ఉండాలి అన్నారు.ఈ నెల 29 న దరఖాస్తు చేసిన వారు ఈ నెల 29 న కళాశాలకు నేరుగా ఒరిజినల్ సర్టిఫికెట్లు తో హాజరు కాగలరు అని ఆయన కోరారు.

## జనసేన చొరవతో శ్మశానాలకు మోక్షం



అనకాపల్లి, సెప్టెంబర్, 19, ప్రభాతవార్త

జనసేన నాయకుల చొరవతో స్మశానాలకు మోక్షం లభించింది. నాగులాపల్లి గ్రామం లో మూడు స్మశానాలు ఉన్నాయి. ఈ మూడింటిని గ్రామ కార్యదర్శులు డంపింగ్ యార్డ్ గా తయారుచేసారు. గ్రామానికి చెందిన జనసేన నాయకుడు కర్రి వాసు పంచాయతీ సెక్రెటరీ లపై, ఈవోఆర్డీ పై “జిల్లా పంచాయతీ ఆఫీసర్” కి, ఎమ్మెల్యే విజయ్ కుమార్ కు ఫిర్యాదు చేశారు. ఈ పిర్యాదుపై జిల్లా పంచాయతీ అధికారిణి శిరీషారాణి స్పందించి ఆదేశాలు జారీ చేశారు. దీంతో గురువారం పంచాయతీ సెక్రెటరీ లు మూడు స్మశానాలలో పేరుకుపోయిన చెత్తా చెదారంను క్లీనింగ్ చేసే పనులకు శ్రీకారం చుట్టారు. ఈ చెత్తను డంపింగ్ యార్డ్ లకు తరలించాలని బీజేపీ ఐటీ కన్వీనర్ మల్ల కాళేశ్వరావు డిమాండ్ చేస్తూ, ఈ స్మశానాలను ప్రభుత్వ నిధుల ద్వారా గాని గ్రామం లో నిధులు సేకరించి అభివృద్ధి చేసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమం లో మొల్లేటి రాంజీ, డొక్కా మురళి, సెక్రెటరీ నర్సింగరావు పాల్గొన్నారు.

## అమ్మవారికి గాజులతో అలంకరణ



అనకాపల్లి, సెప్టెంబర్, 19, ప్రభాతవార్త

గవరపాలెంలో కొలువైన శ్రీ మరిడిమాంబ అమ్మవారిని గురువారం నెల పండుగ సందర్భంగా భక్తులు సహకారంతో గాజులతో అలంకరణ చేశారు. ఉదయం అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారి క్యాలెండర్లను కమిటీ సభ్యులు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ గౌరవ అధ్యక్షులు ఎల్లపు వెంకటరమణ, అధ్యక్షులు బిఎస్ యమ్ కె జోగి నాయుడు, కార్యదర్శి కాండ్రేగుల హరి కిషోర్, ఉపాధ్యక్షులు కే యం నాయుడు, కోశాధికారి కాండ్రేగుల శ్రీనివాసరావు. డైరెక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

## స్కూలు బస్సులపై కేసులు నమోదు చేసి
## బస్సు సీజు చేసిన రవాణా శాఖ అధికారులు



మాధవధార, సెప్టెంబర్, 19,ప్రభాతవార్త

రవాణా శాఖ ఆధ్వర్యంలో గురువారం నాడు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి మద్దిలపాలెం,ఎన్.ఎస్.టి.ఎల్, రేవిడి,వేపగుంట,పద్మనాభం, మారికవలస,తగరపువలస, ఇసుకతోట,పెందుర్తి,వుడా పార్క్ ప్రాంతాలలో స్కూలు మరియు కాలేజీ బస్సుల పై ప్రత్యేక తనిఖీలు నిర్వహించి వివిధ రకాల నిబంధనలను ఉల్లంఘించిన 5 బస్సుల పై కేసులు నమోదు చేయడం జరిగిందని,1 బస్సు సీజు చేయడం జరిగిందని ఉప రవాణా కమీషనర్ రాజారత్నం అన్నారు.13వ తేది నుండి 19వ తేది వరకు 100 కేసులు నమోదు చేసి 10 బస్సులను సీజు చేయడం జరిగిందని,అలాగే 46 ఆటోల పై కేసులు నమోదు చేసి 5 ఆటోలను సీజు చేయడం జరిగిందని తెలిపారు.స్కూలు యాజమాన్యాలు మరియు సిబ్బంది ఎప్పుడు అప్రమత్తంగా ఉండి,ఎటువంటి ప్రమాదం రాకుండా చూసుకోవాలి అని లేకుంటే వారి పై కఠిన చర్యలు తీసుకుంటామని ఈ తనిఖీలు నిరంతరం కొనసాగుతాయని ఉప రవాణా కమీషనర్ తెలిపారు.ఈ తనిఖీలలో మోటారు వాహన తనిఖీ అధికార్లు,బి బాలాజీ రావు,రాజా రావు ఏ.యం.వి.ఐ లు అనిల్ కుమార్,సుమన్ కుమార్,దుర్గా ప్రసాద్, పార్వతి, తదితరులు పాల్గున్నారు.

## రాహుల్ గాంధీపై అనుచిత వ్యాఖ్యలను ఖండించండి



వి.ఆర్.పురం, సెప్టెంబర్, 19, ప్రభాతవార్త

భావి భారత ప్రధాని రాహుల్ గాంధీ పై బిజెపి,శివసేన నేతలు చేసిన అనుచిత వ్యాఖ్యలను ప్రజలు తీవ్రంగా ఖండించాలని, వి.ఆర్.పురం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు అండిమేలి లీలా కృష్ణ నాగేంద్ర ప్రసాద్ పిలుపు నిచ్చారు. గురువారం వి.ఆర్. పురంలో కాంగ్రెస్ పార్టీ ముఖ్య నేతల సమావేశం జరిగింది. సమావేశంలో లీలా కృష్ణ మాట్లాడారు. రాహుల్ గాంధీ మతోన్మాదంతో దేశానికి ఉన్న ప్రమాదాన్ని వెల్లడిస్తు, లౌకికవాద ప్రజాస్వామ్యం కోసం పోరాటం చేస్తున్నారన్నారు. రాహుల్ గాంధీ కి పెరుగుతున్న ప్రజాధరణను చూసి బిజెపి దాని అనుబంధ పార్టీలు తట్టుకోలేకపోతున్నారు. దాని ఫలితమే ఈ అనుచిత వ్యాఖ్యాలన్నారు. బిజెపి,శివసేన ఎన్ని కుట్రలు,కుతంత్రాలు చేసినా దేశ పౌరులు ఇక నమ్మే పరిస్థితుల్లో లేరన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కుంజా రమేష్, కడుపు సత్యనారాయణ (క్రాంతి), రాజేష్, కుంజా గాంధీ, తెల్లం సాయిబాబు, కోట్ల సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## ఆల్ ఇండియా రేడియో స్టేషన్‌లో స్వచ్ఛత హిసేవాపై కమిషనర్ ప్రసంగం



విశాఖపట్నం,సెప్టెంబర్, 19, ప్రభాతవార్త

స్వచ్ఛభారత్ మిషన్ ఆదేశాల మేరకు దేశమంతా జరుగుతున్న స్వచ్ఛత హి సేవా కార్యక్రమంలో భాగంగా ప్రజలు భాగస్వాములు కావాలని జీవీఎంసీ కమిషనర్ డాక్టర్ పి.సంపత్ కుమార్ ఆల్ ఇండియా రేడియోలో గురువారం ప్రసంగించారు. స్వచ్ఛత హి సేవా 2024 కార్యక్రమాలలో భాగంగా స్వచ్ఛత స్వభావం, స్వచ్ఛత సంస్కారం పరిశుభ్రతకు నిర్వహిస్తున్నామని ఆయన తెలిపారు. స్వచ్ఛ సర్వేక్షణ్-2024 లో మొదటి స్థానం మే లక్ష్యంగా ప్రజల సహకారంతో కృషి చేస్తున్నట్లు కమిషనర్ వివరించారు.అనంతరం ఆల్ ఇండియా రేడియో అధికారులతో కలిసి “అమ్మ పేరుతో ఒక మొక్క” అనే నినాదంతో రేడియో స్టేషన్ ఆవరణలో ఆయన మొక్కను నాటి అందరిలో స్ఫూర్తిని కలిగించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ విశాఖ నగరం 28 శాతం పచ్చదనం కలిగి ఉందని, దానిని ప్రజల సహకారంతో 50 శాతం పచ్చదనాన్ని పెంపొందించేందుకు కృషి చేస్తున్నామన్నారు. ప్రతి ఇంటిలో చెత్తను విభజించి తడి చెత్త నుండి ఎరువును తయారుచేసి ఆ ఎరువుతో ఇంటి ఆవరణలో మొక్కలను పెంచినట్లయితే అధిక లాభం పొందవచ్చని అన్నారు. కాలుష్యం లేని నగర పచ్చదనానికి దోహదపడుతుందన్నారు. అలాగే జీవీఎంసీ పలు రోడ్ల సెంటర్ మీడియన్లలో, కూడళ్లు, గ్రీన్ బెల్ట్ లలో మొక్కలను నాటి పచ్చదనంతో సుందరనగరంగా తీర్చిదిద్దే ప్రణాళికలను చేపట్టడంతోపాటు వివిధ రకాల మొక్కలను అందించడం జరుగుతుందన్నారు. ముఖ్యంగా యువత మొక్కలు నాటి, చెట్లను పెంచేందుకు ముందుకు రావాలని కమిషనర్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో విశాఖపట్నం ఆల్ ఇండియా రేడియో స్టేషన్ సుబ్బారావు, ప్రోగ్రామ్ హెడ్ సూర్యప్రకాశరావు, డ్యూటీ ఆఫీసర్ సాంబశివరావు తదితరులు పాల్గొన్నారు.

## డిగ్రీ కళాశాలలో స్వచ్ఛభారత్ 'వ్యాసరచన' పోటీలు



కొయ్యూరు, సెప్టెంబర్, 19, ప్రభాతవార్త

కమిషనరేట్ ఆఫ్ కాలేజియేట్ ఎడ్యుకేషన్ ఆదేశాల మేరకు స్వచ్ఛభారత్ మిషన్" స్వచ్ఛత హి సేవా" భాగంగా గురువారం "స్వచ్ఛతా హి సేవా" అను అంశం మీద మండలంలోని మర్రిపాలెం ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు పర్యవేక్షణలో పలువురు విద్యార్థినులు ఉత్సాహంగా వ్యాసరచన పోటీలలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్, వైస్ ప్రిన్సిపాల్, అధ్యాపకులు మాట్లాడుతూ - వ్యాసరచన పోటీలు నిర్వహించడం ద్వారా ఆయా అంశంపై విద్యార్థులకు మరింత అవగాహన పెరుగుతుందని తో పాటు, పోటీ తత్వం అలవర్చుకోవడం జరుగుతుందని, విద్యార్థులలో విజ్ఞానాన్ని పెంచడమే ఈ వ్యాసరచన పోటీల ముఖ్య ఉద్దేశం అన్నారు.

## పరిశుభ్రతతోనే స్వచ్ఛమైన తాగునీరు



కొయ్యూరు, సెప్టెంబర్, 19, ప్రభాతవార్త

క్రమం తప్పకుండా మంచినీటి ట్యాంక్ లను క్లీన్ చేస్తూ పరిశుభ్రంగా ఉంచడంతో ప్రజలకు స్వచ్ఛమైన తాగునీరు సరఫరా చేయడం వీలవుతుందని వెలగల పాలెం సర్పంచ్ సతీష్, సచివాల సిబ్బంది అభిప్రాయపడ్డారు. ఇందులో భాగంగా గురువారం పంచాయతీ పరిధిలోని పలు గ్రామాలలో తాగునీటి ట్యాంకులను క్లీన్ చేయించారు. అలాగే క్లోరినేషన్ చేయించారు. పంచాయతీ పరిధిలోని రామిచానపాలెం, కొత్తపాలెం, సికాయపాలెం, లక్ష్మీపురం గ్రామాల్లో వెలగల పాలెం, తోటలంగి, ముకిరి కాలువల్లో బ్లీచింగ్ వేయించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సర్పంచ్ సతీష్, పంచాయతీ కార్యదర్శి,ఇంజనీర్ అసిస్టెంట్ , వార్డు మెంబర్లు వి.కొండబాబు, రాంబాబు,ఎస్.వెంకటేశ్వర్లు, ఆనంద్, పలువురు గ్రామస్తులు పాల్గొన్నారు.

## పాడేరు పాత బస్టాండ్ వద్ద భారీ అన్న సమారాధన



పాడేరు, సెప్టెంబర్, 19, ప్రభాతవార్త

పాడేరు శ్రీ మోద వర సిద్ది వినాయక నవరాత్రి సందర్భంగా శ్రీ మోదకొండమ్మ పాత బస్టాండ్ వద్ద కే.వి.దేవిచరణ్ అప్పలరాజు జ్ఞాపకార్థం( రమా మెడికల్ ఎమ్మి గణపతి ఆలయ ధర్మ కర్త) మనవడు దోకుపర్తి రామకృష్ణ ఎం ఎం మెడికల్ అధిక సహాయంతో శ్రీ మోదలక్ష్మీ వరసిద్ది ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో గురువారం భారీ అన్న సమారాధన కార్యక్రమం నిర్వహించారు. ఈ అన్నసమారాధనకు వేలాది మంది భక్తులు హాజరై స్వామి వారి అన్న ప్రసాదాన్ని స్వీకరించారు. ఈ కార్యక్రమంలో డి వి ఎన్ అప్పలరాజు(మూర్తి) ,రామకృష్ణ, కొట్టగుల్లి సింహాచలం, రమాదేవి, మోహన్,మోదలక్ష్మీ వరసిద్ది ఉత్సవ కమిటీ నిర్వాహకులు వేలాది మంది ప్రజలు పాల్గొన్నారు.

## పాడేరు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో నేడు రక్తదాన శిబిరం

పాడేరు, సెప్టెంబర్, 19, ప్రభాతవార్త

ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ 74 వ జన్మదినోత్సవం సందర్భంగా ఈ నెల 20 తేదీ ఉదయం 10 గంటల నుంచి, పాడేరు ప్రభుత్వ డిగ్రీ కళాశాల వద్ద బీజేవైఎం(భారతీయ జనతా యువ మోర్చా ) అరకు పార్లమెంట్ మరియు పాడేరు ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో ఇండియన్ రెడ్ క్రాస్ వారి సౌజన్యం తో రక్త దాన శిబిరం నిర్వహించనున్నారు. కావున ఆసక్తి గల రక్త దాతలు, బీజేపీ, టీడీపీ, జనసేన నాయకులు, కార్యకర్తలు, యువత అధిక సంఖ్యలో పాల్గొని రక్త దానం చేసి మన వంతుగా మన ప్రాంత ప్రజలకు ప్రాణాలను కాపాడేందుకు కృషి చేద్దామని నిర్వాహకులు కోరారు. రక్త దాతలకు ఇండియన్ రెడ్ క్రాస్ ఆధ్వర్యంలో సర్టిఫికెట్ లు అందజేయడం జరుగుతుందన్నారు.మరిన్ని వివరాలకు 9391066636, 9391025855 కు సంప్రదించాలన్నారు.

## మిరియాలు వలిసే యంత్రాలకు దరఖాస్తుల ఆహ్వానం



పాడేరు, సెప్టెంబర్, 19, ప్రభాతవార్త

8 కింద్ర ప్రభుత్వం స్పైసెస్ బోర్డు సహకారంతో గిరిజన రైతులకు రాయితీపై మిరియాలు వలిచే యంత్రాలు, శుభ్రపరిచే యంత్రాలు పంపిణీ చేయడానికి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నామని జిల్లా కలెక్టర్ ఎ. ఎస్. దినేష్ కుమార్ బుధ వారం ఒక ప్రకటనలో తెలిపారు. మిరియాలువలవడానికి, ఎండబెట్టిన తరువాత శుభ్రం చేయడానికి ఉపయోగ పడే యంత్రాలను గిరిజన రైతులకు 75 శాతం రాయితీపై అందిస్తామన్నారు. యంత్రాలు, విద్యుత్తు, డీజిల్, పెట్రోల్ సహాయంతో పనిచేస్తాయన్నారు. అదే విధంగా అల్లం, పసుపు పాలిష్ చేసే యంత్రాలను 75 శాతం రాయితీపై మంజూరు చేస్తామన్నారు. రైతులు ముందుగా యంత్రాలకు పూర్తిగా చెల్లింపు చేయాలని పేర్కొన్నారు. అనంతరం రైతు ఖాతాకు 75శాతం రాయితీ జమ చేస్తామన్నారు. మిరియాలు, అల్లం, పసుపు సాగు చేస్తున్న గిరిజన రైతులు దరఖాస్తు చేసుకోవాలన్నారు. రైతు ఉత్పత్తిదారుల సంఘాలకు 90 శాతం రాయితీపై అందిస్తామన్నారు. ఐటిడిఏ కార్యాలయంలో స్పైసెస్ బోర్డు కార్యాలయం లో ఉన్న ఉద్యాన వన విభాగం లో విభాగం లేదా సెరీకల్చర్ అక్టోబరు 10 వ తేదీలోగా దరఖాస్తులను అందజేయాలని కోరారు. దరఖాస్తులకు ఆధార్ కార్డు, కులధృవీ కరణ పత్రం, బ్యాంకు పాసు పుస్తకం మొదటి పేజీ, పోడు పట్టా లేదా భూమి పట్టా జెరాక్స్ కాపీలను (కనీసం 1 ఎకరం భూమి) మొబైల్ ఫోన్ నంబరు, పాస్పోర్టు సైజు ఫోటోలను దరఖాస్తులకు జత చేయాలనిపేర్కొన్నారు

## వివిధ కంపెనీలకు 102 మంది ఉద్యోగాలు



పాడేరు, సెప్టెంబర్, 19, ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ,జిల్లా ఉపాధి కార్యాలయం మరియు సీ డా ప్ సంయుక్త ఆధ్వర్యం లో పాడేరు జిఎం అర్ పాలిటెక్నిక్ కాలేజీ , వద్ద గురువారం జాబ్ మేళా నిర్వహించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్య అభివృద్ధి అధికారి జి.ప్రశాంత్ కుమార్ మాట్లాడుతూ చదువుకున్న నిరుద్యోగ యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించటమే ప్రభుత్వం లక్ష్యమని ఆయన తెలిపారు. విద్యార్థులు చదువుతోపాటు నైపుణ్యాలను అభివృద్ధి పరచుకోవాలని తెలిపారు. ఈ జాబ్ మేళ కి 391 మంది అభ్యర్థులు హాజరయ్యారు. వీరిలో పలు కంపెనీలకు 102,మంది ఉద్యోగాల కు ఎంపికయ్యారు.ఈ జాబ్ మేళా లో మెడిప్లస్,ఎయిర్టెల్ ప్రెమెంట్స్ బ్యాంకింగ్ డెలివరీ ఎగ్జిక్యూటివ్,అమర రాజా,భారత్ పే, ప్రముఖ కంపెనీలు పాల్గొంఉన్నాయి. ఇంటర్వ్యూ లో ఎంపిక కాబడిన అభ్యర్థులకు నెలకు జీతం 10 వేల నుండి 20,వేల వరకు ఇవ్వటం జరుగుతుందని ఆయన తెలిపారు. ఈ జాబ్ మేళాలో ముఖ్య అతిథులుగా బి.కల్యాణి ఎపీ సీడ్ జెడిఎం కళాశాల ప్రిన్సిపాల్ కె.సుజాత ఇంచార్జ్ ప్రిన్సిపాల్ రూపవతి ప్రిన్సిపాల్ ,జిల్లా ఎంప్లాయిమెంట్ అధికారి సంగీత, కె .సింహాచలం, గిరిజన యువ ప్రగతి చైర్మన్ , జిల్లా నైపుణ్యభివృద్ధి అధికారి, జి.ప్రశాంత్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## భారీ వరదల కారణంగా ఆస్తి నష్టం, ప్రాణ నష్టం కలిగిన
## కుటుంబాలకు త్వరితగతిన సహాయం చేయాలి



పాడేరు, సెప్టెంబర్, 19, ప్రభాతవార్త

భారీ వర్షల కారణంగా నష్టపోయిన జికెవీధి మండలం ఇతర గ్రామాల ప్రజలకు ప్రభుత్వం తక్షణమే ఆదుకొనేలా చర్యలు తీసుకోవాలని భారత కమ్యూనిస్ట్ పార్టీ ( సిపిఐ ) అల్లూరి సీతారామరాజు జిల్లా సమితి బృందం గురువారం కలెక్టర్ కార్యాలయంలో జాయింట్ కలెక్టర్ గారికి వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా సీపీఐ జిల్లా కార్యదర్శి పొట్టిక సత్యనారాయణ గారు మాట్లాడుతూ జికెవీధి మండలంలో చాలా గ్రామాలు భారీ వరదలు కారణంగా నీట మునిగి కుప్పకూలాయని విచారం వ్యక్తం చేశారు. గుమ్మిరేవులు, నేరేడుపల్లి, చాట్రాయిపుట్టు ప్రాంతాలలో ప్రాణనష్టాలు, ఆస్తి నష్టాలు విపరీతంగా జరిగిందన్నారు. స్థానిక అధికారులు పర్యవేక్షణ కోసం వెళ్లి పూర్తి స్థాయిలో విచారణ చేయకుండానే వెనుతిరిగి వెళ్లిపోతున్నారన్నారు. ప్రభుత్వం తక్షణమే స్పందించి జికెవీధి మండలం ఇతర గ్రామాలలో వరదలు కారణంగా పెద్ద పెద్ద గోతులు ఏర్పడ్డ భూములు సాగుకు అనుకూలంగా తయారుచేసి, అనుకూలంగా చేసి రైతులకు అప్పజెప్పాలన్నారు అనుకూలంగా లేని భూముల రైతులకు మరో చోట ప్రత్యామ్నాయం చూపి న్యాయం చేయలని వారి డిమాండ్ చేశారు.రెవిన్యూ పట్టా భూములకే నష్ట పరిహారం ఇస్తామనడం సరైంది కాదన్నారు. ఆర్ ఓ ఆర్ ఎఫ్ పట్టాలున్న వరద భాదిత కుటుంబాలకు కూడా నష్టపరిహారం అందించాలన్నారు. భాధిత కుటుంబాలకు రూ. 25 వేలు తో అన్ని రకాల నిత్యావసర సరుకులు అందజేయాలనీ ప్రభుత్వానికి కోరుతున్నామన్నారు. ఉన్నతధికారులు తక్షణమే స్పందించి వెళ్లి రీ సర్వే చేయాలన్నారు. ఈ కార్యక్రమం లో నాయకులు కె. రాజశేఖర్, రాధకృష్ణ, పోతురాజు, రాజు తదితరులు పాల్గొన్నారు.

## ఎస్ఐ పాపి నాయుడు ను మర్యాదపూర్వకంగా కలిసిన నాయకులు



దుంబ్రిగుడ రూరల్ సెప్టెంబర్, 19, ప్రభాతవార్త

నూతనంగా బాధ్యతలు స్వీకరించిన ఎస్ ఐ పాపి నాయుడును మండల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బాక సింహాచలం, కృష్ణారావు, అశోక్ కుమార్, గురువారం ఎస్ ఐ పాపి నాయుడు ను కలిసి పుష్పగుచ్చంతో అందజేసి మర్యాదపూర్వకంగా కలిశారు. మండల సమస్యలపై చర్చించారు. ఈ కార్యక్రమంలో సోషల్ మీడియా కన్వీనర్ నర్సింగరావు, సాగర్ ఎంపిటిసి దేవదాస్ ఉన్నారు.

## ఘనంగా లడ్డు వేలం పాట..



పాడేరు, సెప్టెంబర్, 19, ప్రభాతవార్త

ఎస్. రాయవరం మండలం అడ్డు రోడ్డు లో ఉన్న ఆటో వర్కర్స్ యూనియన్ వినాయక యూత్ వారి అద్వర్యం లో 27 వ వార్షికోత్సవం సందర్భం గా గురువారం జరిగిన లడ్డూ వేలం పాటలో గుర్రం సత్యనారాయణ ఆటో యూనియన్ అధ్యక్షులు 80,000 రూపాయలకు సొంతం చేసుకున్నారు. ఈ కార్యక్రమం లో గ్రామ పెద్దలు వంగలపూడి గోవింద్, గుర్రం రామకృష్ణ ,కర్రి చందు, సేనాపతి బాబూరావు కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## సమస్యలపై వెల్లువెత్తుతున్న వినతులు జనావాణి కి స్పందన



నక్కపల్లి, సెప్టెంబర్, 19, ప్రభాతవార్త

మండలంలోని పెద దొడ్డిగొల్లు ఉర్దూ పాఠశాల భవనం శిదిలావస్థలో ఉన్నట్లు విద్యార్థుల తల్లిదండ్రులు ఆర్జీ అందించారు. ఇలా అనేక అంశాలతో నక్కపల్లి జనసేన పార్టీ కార్యాలయంలో 8వ రోజు పాయకరావుపేట నియోజకవర్గ జనవాణి కార్యక్రమం పెద్ద ఎత్తున వినతలు వస్తున్నాయి. నియోజవర్గంలో అనేక ప్రాంతాలనుంచి సమస్యలతో నిరుద్యోగ యువత, పెద్దలు, మహిళలు జనవాణిలో పాల్గొని వారి సమస్యలను తీసుకొస్తున్నారని జనసేన పార్టీ రాష్ట్ర కార్యదర్శి బోడపాటి శివదత్ తెలిపారు. అర్జీలు అందుకున్న వారిలో జనసేన పార్టీ జిల్లా కార్యక్రమ సమన్వయ కమిటీ సభ్యులు పిక్కి స్వామి, పాము గణేష్, యలమంచిలి చంద్రావు, దవరాసింగ్ రాజా, కోసూరి నాని, బంగారి రాజా, తదితర నాయకులు పాల్గొన్నారు.

## విద్యార్థినులకు సికిల్ సెల్ అనీమియా నిర్ధారణ పరీక్షలు



పాడేరు, సెప్టెంబర్, 19, ప్రభాతవార్త

మినుములురు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధి పాడేరు తలారిసింగి, ఏ.పి.ఆర్ స్కూల్ (బాలికలు) వైద్య శిబిరం ఏర్పాటుచేసి విద్యార్థినులకు సికిల్ సెల్ అనీమియా నిర్ధారణ పరీక్షలను నిర్వహించడం జరిగిందని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా. సి జమాల్ భాష తెలియజేసారు. అల్లూరి జిల్లా కలెక్టర్, పాడేరు ఐ.టి.డి.ఏ పీఓ ఆదేశాలు మేరకు జిల్లా పరిదిలో ఉన్న హాస్టల్స్ మరియు స్కూల్ లలో వైద్య శిబిరాలు నిర్వహించడం జరుగుచున్నదన్నారు.ఇటీవల రక్తహీనతతో బాధపడుతున్న విద్యార్థినులను గుర్తించి గమ్మిస్ మాత్రలను అందించడం జరిగిందని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి తెలిపారు. నిర్వహించిన స్కూల్ వైద్య శిబిరం ద్వారా 85 మంది విద్యార్థినులకు వైద్య పరీక్షలు నిర్వహించామన్నారు. వీరిలో జ్వరలక్షణాలు గల 9 మందికి రక్త పూతలు నిర్వహించి సాధారణ జ్వరాలుగా గుర్తించి మందులను ఇవ్వడంజరిగిందన్నారు. రక్తహీనతతో ఉన్న వారికి సికిల్ సెల్ అనీమియా టెస్టులను నిర్వహించడం జరిగిందని తెలియజేసారు. వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని కాచి చల్లార్చిన నీటినే త్రాగాలని వ్యాధులు వ్యాప్తి చెందినప్పుడు వైద్య సిబ్బందికి అయన తెలియజేసారు. ఈ కార్యక్రమంలో అల్లూరి సీతారామరాజు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ సి. జమల్ భాషా,పాడేరు ఏ.పి.ఆర్. స్కూల్ ప్రిన్సిపాల్ గణేష్, టీచర్స్, ఆరోగ్య విస్తరణ అధికారి గుల్లేలి సింహాద్రి, బి.లక్ష్మణ్, హెచ్.వి వి.వి.యల్ పాత్రో, ఏ.ఎన్.ఎం కృష్ణవేణి, హెల్త్ అసిస్టెంట్ నాగరాజు,ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## చేతి బోర్ కు సైడ్ వాల్ ఏర్పాటు



నక్కపల్లి, ప్రభాతవార్త

మండలంలోని రాజయ్యపేట సముద్ర తీరంలో ఉన్న చేతి బోర్ కి ప్రొడక్షన్ వాళ్లను ఏర్పాటు చేశారు. గ్రామ సర్పంచ్ పిక్కి అప్పలనర్స ఆధ్వర్యంలో బీచ్ లో ఉన్నటువంటి ఈ రెండు చేతి బోర్లు మత్స్యకారులకు గ్రామ ప్రజలకు ప్రక్క గ్రామాల నుండి వచ్చిన ప్రజలకు ఎంతగానో ఉపయోగపడే చేతి బోర్లకు ఇరువైపులా సైడ్ వాల్ కట్టించి ఈ సమస్య పరిష్కరించి పూర్తి చేశారు. ఈ విధంగా ముందుకు రావడంతో ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ పిక్కి సత్తియ్య, పిక్కి పైడితల్లి , రాజయ్యపేట టిడిపి గ్రామ శాఖ అధ్యక్షులు పిక్కి గంగరాజు, పిక్కి గురుమూర్తిలు, పిక్కి కోటి , తదితరులు పాల్గొన్నారు.

## పిక్కి స్వామిని సత్కరించిన “తోట”



నక్కపల్లి, ప్రభాతవార్త

రాజయ్యపేట గ్రామంలో జనసేన పార్టీ క్రియాశీల సభ్యత్వాలు 500 కు పైగా చేసిన సందర్భంగా మండలంలోని రాజయ్య పేటకు చెందిన జనసేన పార్టీ యువ నాయకులు పిక్కి స్వామి అభినందిస్తూ రాష్ట్ర జనసేన పార్టీ నాయకులు ,మాజీ జిల్లా గ్రంధాల సంస్థ చైర్మన్ తోట నగేష్ ఇదే స్పూర్తితో జనసేన పార్టీ పెద్ద ఎత్తున విస్తరించినట్లు కృషి చేయాలని నగేష్ సూచించారు.

## బిజెపి సభ్యత్వ నమోదు ప్రతి బూత్‌లో చేయాలి : రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తపనాచౌదరి



గాజువాక, సెప్టెంబర్, 19, ప్రభాతవార్త

జీవీఎంసీ 68వ వార్డు అక్కిరెడ్డిపాలెం సామాజిక భవనం దగ్గర గాజువాక బీజేపీ కన్వీనర్ కరణంరెడ్డి నరసింగరావు అధ్యక్షతన గురువారం బిజెపి సభ్యత్వ నమోదు జరిగింది. ముఖ్య అతిథిగా రాష్ట్ర బీజేపీ ప్రధాన కార్యదర్శి తపనా చౌదరి పాల్గొని మాట్లాడుతూ ప్రతి పోలింగ్ బూత్ లో రెండు వందల మందికి బిజెపి సభ్యత్వం చేయాలని అన్నారు. కేంద్ర ప్రభుత్వ పథకాలు పొందిన లబ్ధిదారులను కలసి సభ్యత్వం చేయాలని అన్నారు. అనంతరం ఇప్పటి వరకు నియోజవర్గంలో జరిగిన సభ్యత్వం పై సమీక్ష చేసారు. సభ్యత్వ నమోదు ప్రముఖ్ కృష్ణంరాజు , సహప్రముఖ్ బాటా శ్రీనులు నివేదిక అందజేసారు. పలువురు కార్యకర్తలకు సభ్యత్వ నమోదు చేసి డిజిటల్ కార్డులను అందజేసారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు రవీంద్ర మేడపాటి , రామ్మోహన్,బుద్దా లక్ష్మీనారాయణ ,కానూరు అప్పలరాజు ,ఇందల అప్పారావు ,రోహిణి,కట్టా.పద్మ, ఈగలపాటి యువశ్రీ,గూటూరు. శంకరరావు, నాగేశ్వరావు, బొత్స. దిలీప్, నున్నా. శ్రీరామమూర్తి, రాజూసింగ్ తదితరులు పాల్గొన్నారు.

## నేడు వేంపాడు సబ్ స్టేషన్ పరిధిలో విద్యుత్‌కు అంతరాయం

నక్కపల్లి, ప్రభాతవార్త

మండలంలోని వేంపాడు సబ్ స్టేషన్ పరిధిలో ఉన్న రేబాక పీడర్ నందు మరమ్మత్తుల నిమిత్తం పలు గ్రామా లకు వెళ్లే ప్రదేశాల్లో మరమ్మతులు కారణంగా విద్యుత్తుకు కొంత స్వల్ప అంతరాయం ఏర్పడుతుందని ఏఈ కృష్ణ శుక్రవారం సాయంత్రం ఒక ప్రకటనలో తెలిపారు. ఆ స్టేషన్ పరిధిలో ఉన్న గ్రామాలకు ఉదయం 8 గంటల నుంచి 1 గంటల వరకు విద్యుత్ నిలిపివేయడం జరుగుతుందని ఇది వినియోగదారులు గమనించాలని కోరారు.

## నేల బావిని శుభ్రం చేయండి కలెక్టర్‌కు వినతి

నక్కపల్లి, ప్రభాతవార్త

మండలంలోని డిఎల్ పురం ఎస్సీ కాలనీలో ఉన్న నేలబావని కొన్నేళ్లగా శుభ్రం చేయలేదని తక్షణమే శుభ్రం చేసి ప్రజలు త్రాగేందుకు అవకాశం కల్పించాలని తేజ చారిటబుల్ ట్రస్ట్ డైరెక్టర్ దూలపల్లి నాగేశ్వరరావు ఓ ప్రకటనలో గురువారం తెలిపారు. చాలాకాలంగా ఈ బావిలో చెత్తాచెదారం ఉండడం వల్ల శుభ్రం చేయలేదని దానివల్ల అనారోగ్య పాలవుతున్నామని తక్షణమే పంచాయతీ అధికారులు స్పందించి చర్య తీసుకోవాలని, కలెక్టర్ ఆదేశాలు జారీ చేయాలని కోరుతూ ఆమె దృష్టికి సమస్యను తీసుకెళ్లామని నాగేశ్వరరావు తెలిపారు.

## సత్య హెల్త్ కేర్ రాష్ట్రస్థాయి పవర్ లిఫ్టింగ్ విజేతలకు ఘన సన్మానం



గాజువాక, సెప్టెంబర్, 19, ప్రభాతవార్త

అమలాపురంలో సత్య హెల్త్ కేర్ జిమ్ ప్రాంగణం లో ఈ నెల 14,15 తేదిల్లో జరిగిన రాష్ట్ర స్థాయి పవర్ లిఫ్టింగ్ పోటీల్లో పెద గంట్యాడ మండలంకు చెందిన సత్య హెల్త్ కేర్ జిమ్ నుంచి ముగ్గురు విజేతలు గా నిలిచారు. కండిపల్లి తేజ బంగారు పథకం 370కేజీ లు రికార్డ్ నమోదు చేశారు. అలాగే జి. రాము సిల్వర్ మెడల్ విజేత గా నిలిచారు. కంది పల్లి నవీన్ సిల్వర్ పథకం సాధించారు. ఈసందర్భంగా గురువారంసత్య హెల్త్ కేర్ జిమ్ అధినేత డాక్టర్ రాజారావు ఆధ్వర్యంలోఏర్పాటుచేసిన అభినందన సభ కార్యక్రమం లో ముఖ్యఅతిధిలు గా గాజువాకమాజీఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి పాల్గొని మాట్లాడుతూ, సత్య హెల్త్ కేర్ జిమ్ నుండి అనేకమంది క్రీడాకారులు జాతీయ,అంతర్జాతీయ స్థాయి లో బహుమతులు బాడీ బిల్డింగ్ , వెయిట్ లిఫ్టింగ్, పవర్ లిఫ్టింగ్ లో సాధించి, స్పోర్ట్స్ కోటా లో ఉద్యోగాలు పొందారని తెలియజేశారు. ఈ జిమ్ మన గ్రామానికి, జిల్లాకి రాష్ట్రానికి కూడా మంచి పేరు వచ్చేటట్టు క్రీడాకారులను తీర్చిదిద్దుతున్నారని క్రీడారంగంలో డాక్టరేట్ తీసుకున్న రాజారావుని కొనియాడారు. ఈకార్యక్రమంలో గాజువాకమాజీఎమ్మెల్యేశ్రీ చింతలపూడి వెంకటరామయ్య , క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

## పి.వీటి.జి.లకు యాంత్రీకరణ పరికరాలకు దరఖాస్తుల స్వీకరణ

రాజవొమ్మంగి సెప్టెంబర్, 19, ప్రభాతవార్త

మండలంలో గల పి.వి.టి.జి(కొండ రెడ్డి) గిరిజనులకు 90 శాతం సబ్సి టీ పై ఉద్యానవన శాఖ ద్వారా అందించనున్న పవర్ టిల్లర్, పవర్ స్ప్రేయర్, బ్యాటరీ స్ప్రేయిర్, పవర్ వీడర్లకు ధరఖాస్తులను రాజవొమ్మంగి సచివాలయంలో తనకు నేరుగా అందించాలని హార్టికల్చర్ సహాయకులు రామరాజు తెలియజేస్తున్నారు. రైతు రెండు పాస్ ఫొటోస్, ఆధార్, భూమి ఒన్ బి, బ్యాంక్ అకౌంట్, ఎస్టీ కులధ్రువపత్రంల జిరాక్స్ కాపీలతో దరఖాస్తు చేసుకోవాలని రామరాజు అన్నారు..

## రేఖపల్లి పిహెచ్‌సిలో స్వచత హై సేవ కార్యక్రమం



వి.ఆర్.పురం, సెప్టెంబర్, 19, ప్రభాతవార్త

మండల కేంద్రం రేఖపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో గురువారం వైద్య ఆరోగ్య సిబ్బంది, స్వచ్ఛ భారత్ కార్యక్రమాల భాగంగా, స్వచత హై సేవ కార్యక్రమం నిర్వహించారు. సిబ్బంది స్వయంగా ఆసుపత్రి మైదానంలో పేరుకొని పోయిన చెత్తా, చెదారాన్ని పిచ్చి మొక్కలను తొలగించి, ఆసుపత్రి పరిసరాలను శుభ్రం చేశారు. కార్యక్రమం లో సూపర్ వైజర్స్ పి.భద్రకాళి, పున్నమ్మ, సిబ్బంది పాల్గొన్నారు.

# హైవేలో బస్ షెల్టర్ల నిర్మాణం అస్తవ్యస్తం

### అనువు గాని చోట నిర్మించారు.. అవసరమైన చోట విస్మరించారు..

### లక్షలాది రూపాయల నిధులు దుర్వినియోగం







ఆనందపురం, సెప్టెంబర్, 19, ప్రభాతవార్త

జాతీయ రహదారికి ఇరువైపులా నిర్మించిన సర్వీసు రోడ్లలో ఏర్పాటు చేసిన బస్ షెల్టర్లు అస్తవ్యస్థంగా మారాయి. అధికారులు ముందుచూపు లేకుండా ఇష్టానుసారంగా ఏర్పాటు చేయడంతో ఎవరికి అందుబాటులో లేక నిరుపయోగంగా పడి ఉన్నాయి. కొన్ని చోట్ల బస్ షెల్టర్ లలో బిక్షగాళ్లు, సంచార జాతులు వారు నివాసాలు ఏర్పాటు చేసుకోగా ఇంకొన్ని చోట్ల వాటిని ఆటో స్టాండ్ లగా వినియోగిస్తున్నారు. అనందపురం నుంచి గండిగుండం వరకు సుమారు 14 కిలోమీటర్లు పొడవునా నాలుగు వరసల జాతీయ రహదారి ఉండగా దానికి అనుబంధంగా నిర్మించిన సర్వీసు రోడ్లలో ప్రయాణికుల సౌకర్యార్థం బస్ షెల్టర్లను ఏర్పాటు చేశారు. మండలంలోని గుడిలోవ, ఈగలవానిపాలెం, పాలవలస, ఎన్ జి ఆర్ పురం, శొంఠ్యాం, గండిగుండం, దుక్కవానిపాలెం, సత్తరువుజంక్షన్ వద్ద బస్ షెల్టర్లు నిర్మించారు. అయితే అవి నివాసిత ప్రాంతాలకు దూరంగా ఉండడంతో ప్రయాణికులు ఎవరు అక్కడకు వెళ్లడం లేదు. ఎండకు ఎండి వానకు తడుస్తూ తమ గ్రామాల వద్దే నిరీక్షించి వాహనాలను ఆశ్రయిస్తున్నారు. నాణ్యత లోపం వలన పలు చోట్ల బస్ షెల్టర్లు ఇప్పటికే శిధిల మయ్యాయి. అలాగే ఆనందపురం నుంచి విశాఖ వెళ్లే రూట్లో మారికవలస వరకు ఎక్కడ బస్ షెల్టర్లు నిర్మించలేదు. భీమిలి క్రాస్ రోడ్ తదితర ప్రాంతాలలో బస్ స్టాప్ అని బోర్డులు పెట్టి అధికారులు చేతులు దులుపుకున్నారు. దీంతో అక్కడికి చేరుకుంటున్న ప్రయాణికులు ఎండకు ఎండి వానకు తడుస్తూ నడిరోడ్డు పైన వాహనాల కోసం పడి కాపులు కాస్తున్నారు. అలాగే ఆనందపురం జంక్షన్ లో నిర్మించిన బస్ షెల్టర్ పూర్తిగా నిరుపయోగం కావడంతో ఆటోవాలాలు ఆటో స్టాండ్ గా వినియోగిస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి ప్రయాణికులకు అవసరమైన చోట బస్ షెల్టర్లు నిర్మించాలని ప్రయాణికులు కోరుతున్నారు.

## నేడు 13 పంచాయితీలకు విద్యుత్ అంతరాయం

రాజవొమ్మంగి సెప్టెంబర్, 19, ప్రభాతవార్త

శుక్రవారం మండలంలో గల 13 పంచాయితీల్లో గల విద్యుత్ లైన్ల మరమ్మతులు కారణంగా విద్యుత్ అంతరాయం జరుగుతుందని డి.ఇ. బి.దివాకరరావు తెలియ జేస్తున్నారు. 11 కే.వి జడ్డంగి ఫీడర్ విద్యుత్ లైన్లకు దగ్గరగా ఉన్న చెట్ల కొమ్మలు నరికి తొలగించడం జరుగుతుందని అన్నారు. ఈపనులు వలన అమీనాబాద్ , చేరుకుంపాలెం , చికిలింత ,దూసరపాము ,జడ్డంగి ,కింద్ర ,లబ్బర్తి ,లాగరాయి , లోదొడ్డి ,మారేడుబాక ,తంటికొండ ,వాతంగి ,వంచంగి పంచాయితీల్లో గల గ్రామాలకు ఉ.08.00 గం. నుండి మధ్యాహ్నం ఒంటి గంట వరకూ విద్యుత్ సరఫరా నిలిపివేయడం జరుగుతుందని అన్నారు. విద్యుత్ అంతరాయానికి వినియోగదారులు సహకరించాలని విద్యుత్ శాఖ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ బి.దివాకరరావు తెలిపారు.

## సాగిరివలస, కమల బంధ గిరిజనులకు రోడ్డు కష్టాలు తప్పదు



దుంబ్రిగుడ రూరల్ సెప్టెంబర్, 19, ప్రభాతవార్త

మండలంలోని సోవ్వా పంచాయతీ సాగిరివలస, కమల బంధ రహదారి నిర్మాణానికి మోక్షం లేదా అంటూ ఆ ప్రాంత గిరిజనులు ఆందోళన చెందుతున్నారు. ఏళ్ల తరబడి రోడ్డు నిర్మాణం చేపట్టాలని అనేకసార్లు సంబంధిత అధికారులకు, ప్రజా ప్రతినిధులకు విన్నవించిన ప్రయోజనం చేకూరటం లేదని ఆ గ్రామ గిరిజనులు అంటున్నారు. ఇటీవల ఆ రోడ్డు నిర్మాణం చేపట్టాలని నిధులు కేటాయించిన గుతేందరుడు అర్ధంకారంగా రోడ్డు నిర్మాణం పూర్తి చేయకుండా వదిలి పెట్టేసారు దీంతో రోడ్డులు కాలినడకన నడిచేందుకు కూడా అవకాశం లేకుండా పోతుందని గిరిజనుల అనారోగ్యన పాలైతే 108 అంబులెన్స్ వచ్చేందుకు కూడా అవకాశం లేకుండా పోతుందని ఆ ప్రాంత గిరిజనులు అంటున్నారు తక్షణమే అధికారులు స్పందించి రోడ్డు నిర్మాణం పూర్తి చేయాలని డిమాండ్ చేస్తున్నారు. లేనిపక్షంలో ఆందోళన చేపడుతామని ఆ ప్రాంత గిరిజనులు డిమాండ్ చేస్తున్నారు.

# ఈ రోడ్డు సమస్యను తీర్చరూ..



రాజవొమ్మంగి సెప్టెంబర్, 19, ప్రభాతవార్త

రాజవొమ్మంగి మండలం జడ్డంగి నుండి డి భీమవరం వరకూ 2016 సం. ఉపాధిహామీ పథక నిధులతో ఆర్.అండ్ బి శాఖ పర్యవేక్షణలో 15.600 కి.మీ బిటి రహదారిని వేశారు. గొబ్బిలమడుగు కొండపై 1,100 మీటర్లు రహదారి ఏటవాలుగా ఉండటంతో వదిలివేసి మిగతా రోడ్డును పూర్తి చేసారు. ఈరోడ్డు సమస్య వస్తే ఏ శాఖ అధికారి పట్టించుకొంటారో తెలియని అయోమయ పరిస్థితి ఏర్పడింది. జడ్డంగి దుర్గాదేవి ఆలయం సమీపంలో కాలువపై ఉన్న వంతెన గండి పడింది. స్థానికులు, యువకులు తాత్కాలికంగా పూర్తి చేసినా ఎప్పుడు కూలిపోతుందో అని భయపడుతున్నారు. ఈరహదారి ఆధారంగా జడ్డంగి, రేవటి పాలెం, చిన్నయ్యపాలెం, పాతవెలగలపాలెం, కొత్త వెలగల పాలెం, దోనెలపాలెం, గొబ్బిల మడుగు, బోనంగిపాలెం, దొరమామిడి, మీదుగా అడ్డతీగల మండల కేంద్రానికి చేరుకోవచ్చు. రహదారి సమస్యను తీర్చాలని గిరిజనులు కోరుతున్నారు.

## ఎన్ఎంఎంఎస్ స్కాలర్షిప్ దరఖాస్తుకు 24వ తేదీతో చివరు : డిఇఒ

పాడేరు, సెప్టెంబర్, 19, ప్రభాతవార్త

డిసెంబర్ 08 న జరగనున్న నేషనల్ మీన్స్ కమ్ మెరిట్ స్కాలర్షిప్ పరీక్ష (NMMS)కు ఆన్ లైన్ లో దరఖాస్తు చేసుకొనుటకు సెప్టెంబర్ తొమ్మిదవ తేదీ తుది గడువు అయినందున అర్హత గల అభ్యర్థులు త్వరితగతిన దరఖాస్తు చేసుకోవాలని జిల్లా విద్యాశాఖాధికారి పి .బ్రహ్మాజీ ఒక ప్రకటనలో తెలిపారు. ప్రభుత్వ పరీక్షల కార్యాలయం వెబ్సైట్ నందు గత నెల 5 వ తేదీ నుండి అందుబాటులో ఉంచబడినవని. ప్రింటెడ్ నామినల్ రోల్ మరియు ఒరిజినల్ ఎస్ బి ఐ కలెక్ట్ రసీదు జిల్లా విద్యాశాఖాధికారి వారి కార్యాలయంలో ఈ నెల 27వ తేదీలోగా సమర్పించాలని సూచించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని ప్రభుత్వ, జిల్లా పరిషత్, మునిసిపల్, ఎయిడెడ్ మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలలు మరియు వసతి సౌకర్యం లేని ఆంధ్రప్రదేశ్ ఆదర్శ పాఠశాలలలో 8వ తరగతి చదువుతూ, కుటుంబ వార్షిక ఆదాయం రూ.3.50 లక్షలు లోపు ఉన్న విద్యార్థులు అందరు ఈ పరీక్ష వ్రాయుటకు అర్హులని తెలిపారు. నమోదు చేసే సమయములో విద్యార్థి ఆధార్ కార్డ్ లో ఉన్న విధంగానే విద్యార్థి పేరు పుట్టిన తేదీ మరియు తండ్రి పేరు నమోదు చేయాలని, దరఖాస్తు చేసుకొనుటకు ధ్రువపత్రములు అవసరం లేనప్పటికీ, పరీక్ష వ్రాసే సమయమునకు అన్ని ధ్రువ పత్రములు సిద్ధం చేసుకోవాలని స్పష్టం చేసారు. పరీక్షా రుసుము ఓసి, బిసి విద్యార్థులకు రూ.100లు, ఎస్సీ, ఎస్టీ విద్యార్థులకు రూ.50లు చెల్లించాలన్నారు. పూర్తి వివరాల కొరకు ప్రభుత్వ సంచాలకుల కార్యాలయం వెబ్సైట్ నందు గాని లేదా జిల్లా విద్యాశాఖాధికారి వారి కార్యాలయంలో గానీ తెలుసుకోవచ్చని వివరించారు.

## గ్రామాల్లో పెద్ద ఎత్తున స్వచ్ఛత హేసేవ ర్యాలీలు..

నక్కపల్లి, సెప్టెంబర్, 19, ప్రభాతవార్త



జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు డిపిఓ శిరీష రాణి ఆధ్వర్యంలో మండలంలోని పలు పంచాయతీల్లో స్వచ్ఛత హి సేవ కార్యక్రమంలో భాగంగా ర్యాలీలు ప్రదర్శనలు గ్రామాల్లో పారిశుద్ధ్య పనులు చేపడుతూ ప్రజలకు అవగాహన కల్పించారు. మండలంలోని వేంపాడు, దేవవరం, చిన్న దొడ్డిగల్లు గ్రామాల్లో సర్పంచులు గొర్ల రాఘవ కుమారి ,నరసింహమూర్తి, పిడిద రత్నం, గాలిదక చందర్రావు తదితరుల సారధ్యంలో కార్యదర్శులు పివిపి రాజశేఖర్, మజ్జి శ్రీనివాసరావు, సాయి లక్ష్మి తదితరులు ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. గ్రామాల్లో ప్రదర్శనలు చేపట్టగా ఎండిఓ వి .శ్రీనివాసరావు పలు అంగన్వాడీ టీచర్లు పాల్గొన్నారు.

## ఘనంగా వినాయక నిమజ్జన ఊరేగింపులు..!

రూ.7500 లకు లడ్డు దక్కించుకున్న మొట్టదం అబ్బాయి దొర

కొయ్యూరు, సెప్టెంబర్, 19, ప్రభాతవార్త



మండలంలోని కొయ్యూరు, రాజేంద్రపాలెంలో శ్రీ సిద్ధి వినాయక నిమజ్జన ఊరేగింపు కార్యక్రమాలు వేరువేరుగా ఘనంగా నిర్వహించారు. కొయ్యూరులో భారీ అన్న సమారాధన నిర్వహించారు. అటుపై కొయ్యూరు, రాజేంద్రపాలెం లలో వేరువేరుగా నిర్వహించిన సిద్ది వినాయక నిమజ్జన కార్యక్రమంలో భక్తులు కోలాహలంగా పాల్గొని నృత్యాలు చేశారు. డీజే డప్పుల చప్పుడుతో యువతి యువకులు నృత్యాలతో కొయ్యూరు, రాజేంద్రపాలెం పురవీధులు సందడిగా మారాయి. మహిళలు అత్యంత భక్తిశ్రద్ధలతో వీధి వారదులు పోసి పసుపు కుంకుమలతో గణనాధుని కొలువుతీర్చున్నారు. ఆయురారోగ్యాలకు మూల ప్రసాదంగా భావించే గణనాథుని లడ్డును కొయ్యూరులో రూ.7500 రూపాయలకు గ్రామానికి చెందిన మొట్టదం అబ్బాయి దొర దక్కించుకున్నారు. కాగా కొయ్యూరులో సిద్ది వినాయక కమిటీ సభ్యులు సర్పంచ్ మాకాడ బాలరాజు, అనిశెట్టి చిరంజీవి, మొట్టదం అశోక్ ,మొట్టదం రాజశేఖర్, మేడిబోయిన సిద్ధు, మేడి బోయిన సత్యనారాయణ, తోట దొరబాబు,కాటం కనకారావు , మొట్టదం అబ్బాయి దొర ,మొట్టదం దుర్గ ఉల్లా రాజేష్, అనిశెట్టి నాగయ్య తదితరులు పాల్గొనగా, రాజేంద్రపాలెంలో సిద్ది వినాయక గర్భగుడి కమిటీ సభ్యులు అనిశెట్టి రమణ, ఫోటోల బుజ్జి, చింత చిన్ని, సుబ్రహ్మణ్యం, బగ్గ దుర్గాప్రసాద్, గల్ల రాజా, పారిక్ష్ తదితరులు పాల్గొన్నారు.

## ముంగర్లపాలెంలో 2000 లీటర్ల పులుపు ధ్వంసం

గొలుగొండ సెప్టెంబర్, 19 ప్రభాతవార్త



మండలంలోని ఏటిగైరంపేట శివారు ముంగర్లపాలెం వద్ద నాటు సారా తయారీకి సిద్ధంగా ఉంచిన బెల్లపు ఊట (పులుపు) ధ్వంసం చేసినట్లు గొలుగొండ ఎస్సై పి రామారావు తెలియజేశారు. ముందస్తు సమాచారంతో దాడులు నిర్వహించగా ముంగర్లపాలెం పరిసర ప్రాంతాల్లో ప్రవహిస్తున్న గెడ్డల వెంట దాచుంచి ఉంచిన బెల్లపు పులుపు పట్టుబడిందని అన్నారు. పట్టుబడిన పులుపును అక్కడే ధ్వంసం చేసి పాత్రలను స్వాధీనం చేసుకున్నామన్నారు. ఈ దాడుల్లో తయారీదారులు ఎవరూ పట్టుబడలేదని అన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నాటు సారా తయారుచేసినా అమ్మకాలు జరిపినా చట్టపరంగా నేరమని ఈ సందర్భంగా హెచ్చరించారు. అలాగే మారుమూల గ్రామాల్లో తయారీ జరుగుతున్నట్లుగా సమాచారం అందించినచో అందిన వెంటనే దాడులు నిర్వహిస్తామన్నట్లు తెలిపారు. ప్రజలు పోలీసులకు సహకరించి సారా అమ్మే వారి సమాచారం ఇవ్వాలని ఈ సందర్భంగా సూచించారు.

## అభయ ఆంజనేయ స్వామి ఆలయంలో అన్నదానం

వి.ఆర్.పురం, సెప్టెంబర్, 19, ప్రభాతవార్త



మండలంలోని ఉమ్మడిదరం గ్రామంలో గల అభయ ఆంజనేయ స్వామి వారి ఆలయంలో గురువారం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. చింతూరు కు చెందిన ప్రముఖ వైద్యులు జమాల్ ఖాన్ అన్నదానానికి అవసరమైన సరుకులన్నీ వితరణగా అందించారు. అన్నదానం కార్యక్రమంలో ఉమ్మడిదరం, రెడ్డిగూడెం గ్రామాల ప్రజలు పాల్గొన్నారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు సవలం రాజేంద్రప్రసాద్, బీరకా సూర్యప్రకాష్ రావు తదితరులు పాల్గొన్నారు.

## సిద్ది వినాయకుడిని దర్శించుకున్న కొప్పిశెట్టి, బోడపాటి...

నక్కపల్లి, సెప్టెంబర్, 19, ప్రభాతవార్త



పట్నంలోని నక్కపల్లి పట్నంలోని కొత్తపేట సాయిబాబా గుడి సమీపంలో ఉన్న వరసిద్ది వినాయకుడిని జనసేన పార్టీ రాష్ట్ర కార్యదర్శి బోడపాటి శివదత్ , మండల టిడిపి అధ్యక్షులు కొప్పిశెట్టి వెంకటేష్, లు దర్శించుకున్నారు. వీరితోపాటు జనసేన పార్టీ ప్రోగ్రామ్ కమిటీ సభ్యులు పిక్కి స్వామి, ఉపమాక పంచాయతీ జనసేన పార్టీ అధ్యక్షులు పాము గణేష్ ,రాజా, శ్రీను, నాగరాజు, టిడిపి నాయకులు అల్లాడ తాతారావు, సన్యాసిరావు, గిడుతూరి బల్లి నాయకులు ఉన్నారు. కొత్తపేట లో వరసిద్ది వినాయకుని నవరాత్రి ఉత్సవాలు ముగింపు సందర్భంగా పెద్ద ఎత్తున భారీ అన్న సమారాధన కార్యక్రమం నిర్వహించారు. చుట్టుపక్కల గ్రామాల నుంచి భక్తులు సోమవారం దర్శించుకుని ప్రసాదాలు స్వీకరించారు.

## గాజువాక జోన్ -6 జెడ్సీగా బీఆర్ఎస్ శేషాద్రి బాధ్యతల స్వీకరణ

గాజువాక, సెప్టెంబర్, 19, ప్రభాతవార్త



గాజువాక జీవీఎంసీ జోన్-6 జోనల్ కమిషనర్ గా బి.ఆర్. ఎస్ శేషాద్రి గురువారం బాధ్యతలు స్వీకరించారు. శేషాద్రి రెవెల్లి మున్సిపల్ కమిషనర్ గా ఇప్పటి వరకు విధులు నిర్వహించారు. ఇక్కడ జోనల్ కమిషనర్ గా విధులు నిర్వహించిన బంటు సన్యాసి నాయుడు మంగళవారం బదిలీపై వెళ్లారు. శేషాద్రి కి జోన్ లోని పలు విభాగాలకు చెందిన అధికారులు,సిబ్బంది పుష్పగుచ్ఛాన్నిచ్చి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా శేషాద్రి మాట్లాడుతూ అన్ని విభాగాల అధికారులను కలుపుకొని ప్రజలకు తగిన సమయంలో సేవలు అందిస్తానని, ప్రధానంగా మంచినీటి, వీధి దీపాలు, పారిశుధ్యంపై దృష్టి పెట్టి ప్రజల ఫిర్యాదులను తక్షణమే పరిష్కరించేలా చర్యలు తీసుకుంటామన్నారు. ప్రజా సమస్యలు నేరుగా తమ దృష్టికి తేవాలని అన్నారు. సిబ్బంది సహకారంతో ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు సమస్యలు పరిష్కరించేందుకు చర్యలు చెప్పడతామని అన్నారు.

## పద్మాపురం గార్డెన్లో విద్యుత్ దీపాలు ఏర్పాటు చేయండి : ఐటీడీఏ పీఓ వి. అభిషేక్

అరకులోయ, సెప్టెంబర్, 19, ప్రభాతవార్త



స్థానిక పద్మాపురం బొటానికల్ గార్డెన్లో విద్యుత్ దీపాలను ఏర్పాటు చేయాలని ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి వి .అభిషేక్ ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. గురువారం పద్మాపురం గార్డెన్, కొత్తవలస హెచ్ఎంటిసి గార్డెన్ సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన ఇంజనీరింగ్ అధికారులతో మాట్లాడుతూ పద్మాపురం గార్డెన్లో పర్యాటకులకు సౌకర్యవంతంగా ఉండే విధంగా ఎక్కడెక్కడ విద్యుత్ దీపాలు ఏర్పాటు చేయాలో సూచించారు. అదేవిధంగా కొత్తవలస హెచ్ఎంటిసిలో కాటేజీ వరకు సిసి రోడ్డును నిర్మించాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో గిరిజన సంక్షేమ శాఖ ఏ ఈ సూర్య నారాయణ పద్మాపురం గార్డెన్ మేనేజర్ బొంజు బాబు తదితరులు పాల్గొన్నారు.

## బి.బి.పాలెంలో ముమ్మరముగా పారిశుద్ధ్య పనులు

మాకవరపాలెం సెప్టెంబర్, 19, ప్రభాతవార్త



మండలంలోని భీమ బోయిన పాలెం పంచాయతీ పరిధిలో పారిశుధ్య పనులు జంగిల్ క్లియరెన్స్ ముమ్మరముగా చేపట్టారు. ఈ మేరకు గురువారం మండలంలోని బి బి పాలెం సర్పంచ్ రుత్తల నందకిషోర్ పాత్రో ఆధ్వర్యంలో పంచాయతీ శివారు గ్రామాల్లో పారిశుధ్య మెరుగుకు చర్యలు చేపట్టారు. దీనిలో భాగంగా పంచాయతీ పరిధిలోని మెడికల్ కళాశాల సమీపంలో ఉన్న కస్తూర్బా బాలికల విద్యాలయం వెళ్లే మార్గంలో జంగిల్ క్లియరెన్స్ కార్యక్రమం చేపట్టారు. మాకవరపాలెం -తాళ్లపాలెం ప్రధాన రహదారి నుండి ఆరుకొని కస్తూర్బా పాఠశాల వరకు ఉన్న రోడ్డు కిరువైపుల తుప్పలను డ్రోన్ (ట్రాక్టర్) తో తొలగించే కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా సర్పంచ్ నందకిషోర్ పాత్రో మాట్లాడుతూ భీమ బోయిన పాలెం పంచాయతీ పరిధిలోని చింతలూరు వెళ్లే రోడ్డు, కస్తూర్బా పాఠశాలకు వెళ్లే రోడ్డు రెండు వైపులా భారీగా తుప్పలు తో నిండిపోయి ఉన్నాయి. పూర్తిస్థాయిలో తుప్పలను తొలగించే విధంగా డ్రాక్టర్ సహాయంతో పనులు చేపట్టినట్లు ఆయన తెలిపారు. అదేవిధంగా ఎస్సీ కాలనీలో ఉన్న మురికి కాలువ పూడికతీత మిషన్ తో పూడిక తీయడం జరిగిందన్నారు.

## నాతయ్య పాలెంలో ఘనంగా అన్నసమారాధన

గాజువాక, సెప్టెంబర్, 19, ప్రభాతవార్త



జీవీఎంసీ69వవార్డ్ నాతయ్యపాలెం గ్రామం లో ఏకదంత యూత్ ఆధ్వర్యంలో గురువారం ఘనంగా అన్నసమారాధన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా 69 వ వార్డు కార్పొరేటర్ కాకి గోవింద రెడ్డి పాల్గొనిఅన్నసమారాధన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఏకదంత యూత్ కమిటీ సభ్యులు,మహిళలు,భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## పర్యాటక అవార్డులకు జిల్లా నుండి దరఖాస్తుల స్వీకరణ

### దరఖాస్తులకు చివరి తేదీ 22 : జిల్లా పర్యాటక అధికారి ఎస్వీఎస్ సుబ్బలక్ష్మి

అనకాపల్లి, సెప్టెంబర్, 19, ప్రభాతవార్త

ప్రపంచ పర్యాటక దినోత్సవాన్ని పురస్కరించుకొని ఈనెల 27న నిర్వహించే కార్యక్రమంలో అవార్డుల ప్రధానం కొరకై 2023- 24 సంవత్సరానికి అర్హులైన పర్యాటక రంగాల నుంచి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు జిల్లా పర్యాటక అధికారి ఎస్వీఎస్ సుబ్బలక్ష్మి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. మొత్తం 38 విభాగాల నుంచి 41 అవార్డులకు దరఖాస్తులు చేసుకోవచ్చని సూచించారు. దరఖాస్తులను టూరిజం వెబ్సైట్ డబ్ల్యు డబ్ల్యు డబ్ల్యు. ఏపీ టూరిజం.జీఓవీ.ఇన్ నుంచి డౌన్లోడ్ చేసుకుని పూర్తి చేసిన తర్వాత ఎపి టూరిజం అథారిటీ, 5వ ఫ్లోర్, స్టాలిన్ కార్పొరేట్ బిల్డింగ్, ఆటోనగర్, విజయవాడ చిరునామాకు ఈ నెల 22లోగా అందజేయాలని కోరారు. ఉత్తమ హోటల్ (5 స్టార్, డీలక్స్), ఉత్తమ హోటల్ (5 స్టార్, 4 స్టార్, 3 స్టార్), ఉత్తమ బడ్జెట్ హోటల్, బెస్ట్ వే సైడ్ ఎమినిటీస్, ఉత్తమ హరిత హోటల్, ఉత్తమ పర్యావరణ అనుకూల హోటల్, ఉత్తమ థీమ్ ఆధారిత రిసార్ట్, హోటల్లోని ఉత్తమ రెస్టారెంట్, ఉత్తమ థీమ్ రెస్టారెంట్, ఉత్తమ స్టాండ్-అలోన్ రెస్టారెంట్, ఉత్తమ చెఫ్, ఉత్తమ చెఫ్ (ఆంధ్రా వంటకాలు), ఉత్తమ స్టాండ్-ఒంటరి కన్వెన్షన్ సెంటర్, బెస్ట్ యూనిక్ టూరిజం ప్రాజెక్టు, టూరిస్టు డెస్టినేషన్ ఉత్తమ పౌర నిర్వహణ (పట్టణ ప్రాంతాలు, గ్రామీణ ప్రాంతాలు), ఆంధ్రప్రదేశ్ లో పర్యాటకాన్ని ప్రోత్సహించే ఉత్తమ జిల్లా (కలెక్టర్), ఆంధ్రప్రదేశ్ అత్యుత్తమ బీచ్, ఉత్తమ టూరిస్ట్ ఫ్రెండ్లీ రైల్వే స్టేషన్, సినిమా షుటింగ్ ఉత్తమ స్థానం, ఉత్తమ పర్యాటక అనుకూల విమానాశ్రయం, బెస్ట్ టూరిస్టు ఫ్రెండ్లీ బస్ స్టాండ్, స్థానిక పర్యాటక ప్రాజెక్టులు, టూరిజం ప్రాజెక్టు ఉత్తమ సమగ్ర అభివృద్ధి, ఉత్తమ డొమెస్టిక్ టూర్ ఆపరేటర్, ఉత్తమ ట్రావెల్ ఏజెంట్, ఉత్తమ ట్రావెల్ ఏజెంట్ (బోటింగ్), ల్యాండ్, ఏరో, వాటర్ స్పోర్ట్స్ కోసం బెస్ట్ అడ్వెంచర్ ఇన్బెండ్ టూర్ ఆపరేటర్ (డొమెస్టిక్), అత్యంత వినూత్నమైన ఇన్బౌండ్ టూర్ ఆపరేటర్ (దేశీయ), టూరిజాన్ని ప్రమోట్ చేస్తున్న బెస్ట్ ఎమర్జింగ్ ట్రావెల్ కంపెనీ, ఉత్తమ పర్యాటక విద్యా సంస్థ, రచన/ప్రచురణలో శ్రేష్ఠత, ఉత్తమ టూరిస్ట్ గైడ్, ఏపీ టూరిజంపై ఉత్తమ చిత్రం, ఉత్తమ పర్యాటక ప్రమోషన్ కొలేటరల్ పబ్లిసిటీ మెటీరియల్, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ యొక్క అత్యంత వినూత్న వినియోగం/ఉత్తమ టూరిజం వెబ్సైట్/పోర్టల్ ప్రమోటింగ్, ఆంధ్రప్రదేశ్ కళ, సంస్కృతి ద్వారా పర్యాటక ప్రచారం, ఎపి టూరిజాన్ని ప్రోత్సహించే ఉత్తమ బ్లాగర్/సోషల్ మీడియా ఇన్ఫ్లుయెన్సర్ విభాగాలకు అవార్డులు అందజేయనున్నట్లు వివరించారు.

## రైతులు ఈ క్రాఫ్ నమోదు చేసుకోవాలి : ఏవో సుధారాణి

గొలుగొండ సెప్టెంబర్, 19 ప్రభాతవార్త



రైతులు తమ పంటలను ఈ క్రాఫ్ట్ నమోదులో చేర్చుకోవాలని మండల వ్యవసాయ అధికారిని సుధారాణి తెలిపారు. ప్రస్తుతం అన్ని గ్రామ సచివాలయాల్లో పంటల నమోదు కార్యక్రమం జరుగుతుందని రైతులు తమ వివరాలను తీసుకొని వ్యవసాయ శాఖ అసిస్టెంట్ దగ్గరకు వెళ్లాలన్నారు. తమ పంటలను నమోదు చేసుకుంటే ఇన్సూరెన్స్ వర్తిస్తుందని అన్నారు. రైతులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ప్రతి ఏడాది ఖరీఫ్లో జరిగే పంట నమోదు ఈ క్రాఫ్ట్ ను రైతులు తప్పనిసరిగా తాము వేసిన పంటను వివరాలు తెలియజేసి నమోదు చేయించుకుంటే తదుపరి విపత్తుల నుండి ఉపశమనం కలుగుతుందని రక్షణగా ఉంటుందని ఆమె పేర్కొన్నారు. వివరాలతో దగ్గర్లో ఉన్న రైతు సేవా కేంద్రాలకు వెళితే ఈ కేవైసీ ద్వారా పంటల నమోదు సిబ్బంది ద్వారా జరుగుతుందన్నారు.

### ఆతిథ్య రంగంలో ఉపాధి అవకాశాలు ఎక్కువ

# శిక్షణను సద్వినియోగం చేసుకోండి



### ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి వి .అభిషేక్

అరకులోయ, సెప్టెంబర్, 19, ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ స్కిల్ డెవలప్మెంట్ మరియు శిక్షణ సంస్థ ఆధ్వర్యంలో గిరిజన యువతకు అందిస్తున్న శిక్షణను సద్వినియోగం చేసుకోవాలని ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి వి అభిషేక్ స్పష్టం చేశారు. స్థానిక యూత్ శిక్షణ కేంద్రంలో ఆతిథ్య రంగంలో శిక్షణ పొందుతున్న 60 మంది గిరిజన యువతకు శిక్షణ సామాగ్రిని కిట్లను పిఓ చేతుల మీదుగా గురువారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దీన్ దయాల్ ఉపాధ్యాయ గ్రామీణ కౌసల్య యోజన కింద యువతకు శిక్షణ అందిస్తున్నారని చెప్పారు. ఆతిథ్య రంగంలో అందిస్తున్న శిక్షణను సద్వినియోగం చేసుకొని ఉపాధి అవకాశాలు పొందాలని సూచించారు. శిక్షణాకాలంలో ఉచిత భోజన వసతి సౌకర్యాలు కల్పించడం జరుగుతుందని చెప్పారు. శిక్షణ పూర్తి చేసుకున్న యువతకు ఆతిథ్య రంగంలో ఉపాధి అవకాశాలు కల్పిస్తారని పేర్కొన్నారు. ఎంపిక చేసిన 60 మంది యువతకు నాలుగు నెలలు శిక్షణ అందిస్తారని చెప్పారు. శిక్షణాకాలంలో ఉచితంగా భోజనం వసతి సౌకర్యం కల్పిస్తారని అన్నారు. ఇప్పటివరకు 178 మందికి శిక్షణ అందించగా 168 మంది వివిధ రంగాలలో ఉపాధి అవకాశాలు పొందారని స్పష్టం చేశారు. శిక్షణను విజయవంతంగా పూర్తి చేసుకొని ఉపాధి అవకాశాలు అందాలని చెప్పారు. ఆదిత్య రంగంలో విదేశాలలో మంచి ఉద్యోగ అవకాశాలు లభిస్తాయి అన్నారు. ఎక్కడ ఎలా మాట్లాడాలో అవగాహన కలిగి ఉండాలన్నారు. ఉపాధి అవకాశాలను సద్వినియోగం చేసుకొని కుటుంబాలకు ఆర్థిక ఆసరాగా నిలబడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో స్కిల్ డెవలప్మెంట్ మరియు శిక్షణ సంస్థ జేడీఎం కళ్యాణి, గురుకులం ప్రిన్సిపాల్ పి ఎస్ ఎన్ మూర్తి, దస పల్లా మేనేజర్ రత్నం, ఇన్స్ట్రక్టర్లు వర్మ, రవి, మధ, తదితరులు పాల్గొన్నారు.

## మండలస్థాయి ఆటల పోటీలు

గొలుగొండ సెప్టెంబర్, 19 ప్రభాతవార్త



మండల స్థాయి ఆటల పోటీలు ఏ ఎల్ పురం హైస్కూల్లో శుక్రవారం నుండి ప్రారంభమవుతున్నట్లు ఎంఈఓ సత్యనారాయణ ఒక ప్రకటనలో తెలిపారు. మండలంలో ఉన్న ప్రభుత్వ పాఠశాల నుండి ఎంపిక చేయబడిన విద్యార్థులు ఈ పోటీల్లో పాల్గొంటారని అన్నారు. రెండు రోజులపాటు నిర్వహించే ఆటల పోటీల్లో విజేతలను డివిజన్ స్థాయి పోటీలకు ఎంపిక చేయడం జరుగుతుందన్నారు. ఈ సందర్భంగా మండలంలో ఉన్న అన్ని పాఠశాలల క్రీడా ఉపాధ్యాయులు తో ఏ ఎల్ పురంలో సమావేశం నిర్వహించారు. ప్రధానోపాధ్యాయుల ఆధ్వర్యంలో క్రీడా ఉపాధ్యాయులు ద్వారా ఈ ఆటలు పోటీలు నిర్వహించడం జరుగుతుందన్నారు.

## ఏ.పి సాండ్ మేనేజ్మెంట్ సిస్టం పోర్టల్ ద్వారా ఇసుక సరఫరా

### పోర్టల్ ను ప్రారంభించిన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు



అనకాపల్లి, సెప్టెంబర్, 19, ప్రభాతవార్త

రాష్ట్ర ప్రజలు ఉచితంగా ఇసుకను బుక్ చేసుకోవడంతో పాటు ఇసుక సరఫరా కోసం రాష్ట్ర ప్రభుత్వం ఏ.పి శాండ్ మేనేజ్మెంట్ సిస్టం పోర్టల్ ను ఏర్పాటు చేయడం జరిగిందని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నారు. ఈ సందర్భంగా గురువారం సాయంత్రం ఏ.పి సాండ్ మేనేజ్మెంట్ సిస్టం పోర్టల్ ను ముఖ్యమంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆన్లైన్ లేదా గ్రామ వార్డ్ సచివాలయంలో ఇసుకను ఉదయం 10.30 నుంచి 5-00 గంటల వరకు బుకింగ్ ఆర్డర్ తీసుకోవాలని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. ముఖ్యమంత్రి విజయవాడ నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లతో సమావేశం నిర్వహించారు. ముఖ్యమంత్రి వర్చువల్ కాన్ఫరెన్స్ లో అనకాపల్లి జిల్లా నుంచి జిల్లా కలెక్టర్ విజయ క్రిష్ణన్ , జాయింట్ కలెక్టర్ ఎం జాహ్నవి, మైన్స్ అండ్ జియాలజీ శాఖ ,జిల్లా పంచాయతీ అధికారి, డిస్టిక్ శాండ్ కమిటీ మెంబర్లు తో పాటు ఇతర జిల్లా అధికారులు హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లాలో ఇసుక వినియోగదారులకు సూచనలు, ఇసుక రవాణా వాహనదారులకు సూచనలకు సంబంధించిన గోడ పత్రికను (పోస్టర్స్)జిల్లా కలెక్టర్ ఆవిష్కరించారు.

## వెంకన్న సన్నిధిలో అవంతి కుటుంబం

భీమునిపట్నం సెప్టెంబర్, 19 ప్రభాతవార్త



ఇటీవల భవాని దీక్ష విరమణ చేసి తిరుమల తిరుపతి శ్రీ వెంకటేశ్వర స్వామి వారిని మాజీ మంత్రివర్యులు భీమిలి నియోజకవర్గం మాజీ శాసనసభ్యులు శ్రీ ముత్తంశెట్టి శ్రీనివాసరావు సతీసమేతంగా దర్శించుకున్నారు అవంతి శ్రీనివాస్ తో పాటు వారి కుటుంబ సభ్యులు మాజీ GVMC విప్ 6వ వార్డు కార్పొరేటర్ ముత్తంశెట్టి.లక్ష్మి ప్రియాంక శ్రవణ్ కుమార్ రెడ్డి అవంతి విద్యాసంస్థలు వైస్ చైర్మన్ శ్రీ ముత్తంశెట్టి శివ నందీష్ స్వామి వారిని దర్శించుకున్నారు

## భీమిలి ఎస్ఐగా నూకిల్లి గౌరి బాధ్యతల స్వీకరణ

భీమునిపట్నం సెప్టెంబర్, 19 ప్రభాతవార్త



భీమిలి పోలీస్ స్టేషన్ లా అండ్ ఆర్డర్ ఎస్సైగా నువ్వు కెళ్ళి గౌరీ బుధవారం బాధ్యతలు స్వీకరించారు ఇదివరకు ఎండలోని మహిళా పోలీస్ ఎస్ఐగా నిధులు నిర్వహిస్తున్న నూకిలి గౌరీ భీమిలి పోలీస్ స్టేషన్కు బదిలీపై వచ్చారు ఇక్కడ పనిచేసిన ఎస్సై పైడ్రాజు బదిలీ కాగా ఖాళీగా ఉన్న ఆయన స్థానంలో ఎస్.ఐ గౌరి బాధ్యతలు తీసుకున్నారు అయితే ఇప్పటివరకు భీమిలి పోలీస్ స్టేషన్లో మహిళా ఎస్ ఐ పని చేసిన దాఖలు లేవు మొట్టమొదటిసారిగా ఎస్సైగా బాధ్యతలు చేపట్టిన ఘనత ఎస్సై గౌరీ కి దక్కుతుంది ఈ సందర్భంగా ఎస్సై గౌరీ మాట్లాడుతూ శాంతి భద్రతుల పరిరక్షణకు తన వంతు కృషి చేస్తానని మాట్లాడారు. స్టేషన్ లో నమోదైన కేసులను వెంట వెంటనే క్లియర్ చేస్తా అని తెలియపరిసారు.

## తేగాడ మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్పై విచారణ చేపట్టిన డిప్యూటీ డిఈఓ

కసింకోట సెప్టెంబర్, 19, ప్రభాతవార్త



మండలంలోని తేగాడ మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ నిర్లక్ష్యపు ధోరణి, అవినీతి ఆరోపణలు ఎదుర్కొంటున్న నేపథ్యంలో గురువారం అనకాపల్లి జిల్లా డిప్యూటీ డిఈ ఓ పి. అప్పారావు విచారణ చేపట్టారు. వార్తాపత్రికలలో ప్రిన్సిపాల్ మారతాతిలకంపై వచ్చిన ఆరోపణలపై ఎట్టకేలకు జిల్లా విద్యాశాఖ అధికారులు స్పందించారు. ఈ నేపథ్యంలోడిప్యూటీ డిఈఓ అప్పారావు గురువారం మోడల్ స్కూల్ ని సందర్శించి ప్రిన్సిపాల్ మారతా తిలకం, ఉపాధ్యాయులను పిలిపించి విచారణ చేపట్టారు. ఉపాధ్యాయులకు, విద్యార్థులకు ఆరోపణలపై ప్రశ్నాపత్రాలు ఇచ్చి సమాధానాలు రాబట్టారు. అనంతరం విలేకరులతో మాట్లాడుతూ విచారణ చేసిన నివేదికను విద్యాశాఖ ఉన్నత అధికారులకు నివేదిస్తామని అప్పారావు తెలిపారు.

## పేకాట స్థావరంపై పోలీసుల దాడి : నలుగురు అరెస్టు 6500 నగదు స్వాధీనం

గూడెం కొత్తవీధి, సెప్టెంబర్, 19, ప్రభాతవార్త

మండలంలో పేకాటలు చిత్తులాటలు నిర్వహిస్తే కేసులు నమోదు చేస్తామని ఎస్ఐ అప్పలసూరి అన్నారు. గురువారం పేకాట నిర్వహిస్తున్నారనే సమాచారంతో సాయంత్రం 8 గంటలకు సంకాడ పంచాయితీ ఉసిరి గూడెం గ్రామ శివారులో పేకాట స్థావరంపై దాడులు నిర్వహించారు.ఈ దాడులలో నలుగురు పట్టుబడినట్లు 6500 నగదు స్వాధీనం చేసుకున్నట్లు ఆయన అన్నారు.నలుగురిపై ఏపీ గేమింగ్ చట్టం కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామన్నారు.చట్ట వ్యతిరేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు సమాచారం వస్తే కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు.

## జోన్1 జోనల్ కమిషనర్గా పిల్లి ప్రేమ ప్రసన్న వాణి

భీమునిపట్నం సెప్టెంబర్, 19 ప్రభాతవార్త



స్థానిక మండలం జి.వి.ఎమ్.సి. జోన్-1, భీమిలి జోనల్ కమీషనరుగా పని చేస్తున్న కె. కనక మహాలక్ష్మి బదిలీపై వెళ్ళినందున, సదరు స్థానంలో శ్రీమతి పి. ప్రేమ ప్రశన్న వాణి జోనల్ కమీషనరు గా బాధ్యతలు స్వీకరించినారు. సదరు కార్యక్రమములో జోనల్ సిబ్బంది జోనల్ కమీషనరు కి సాదరంగా ఆహ్వానించినారు.

## నవరాత్రి ఉత్సవాల సందర్భంగా ప్రత్యేక గోడపత్రిక ఆవిష్కరణ

నర్సీపట్నం సెప్టెంబర్, 19, ప్రభాతవార్త



శ్రీ దేవి శరన్నవరాత్రి మహోత్సవాలు శ్రీశ్రీ దుర్గామల్లేశ్వర స్వామి వారి దేవస్థానం, దేవాదాయ ధర్మదాయశాఖ, బలిఘట్టం -నర్సీపట్నం, అనకాపల్లి జిల్లాలో అంగరంగ వైభవంగా జరుగుతున్నాయి. మహోత్సవాలు తేది 03-10-2024. గురువారం ఉదయం 9:18 గంటలకు కలశస్థాపనతో ప్రారంభమయ్యాయి. తేది 13-10-2024 ఆదివారం ఉదయం 6:00 గంటలకు చండియాగ సహిత పూర్ణాహుతితో ముగింపు కార్యక్రమం జరగనుంది. నవరాత్రి ఉత్సవాల సందర్భంగా ప్రత్యేక గోడపత్రికను స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు నివాసంలో ఆయన సతీమణి చింతకాయల పద్మావతి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జంపా నాగేంద్ర రాజు మాట్లాడుతూ, ఉత్సవాలకు అన్ని రకాల ఏర్పాట్లు పూర్తయ్యాయని, భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా చూస్తున్నట్లు పేర్కొన్నారు. అర్చకులు ఆదిత్య మాట్లాడుతూ, ప్రతిరోజు ఉదయం, సాయంత్రం అమ్మవారికి సామూహిక లక్ష కుంకుమార్చన జరుగుతుందని తెలిపారు .అలాగే తేదీ 03-10-2024 నుంచి 13-10-2024 వరకు ప్రతిరోజు మధ్యాహ్నం 12:00 గంటల నుండి 2:00 గంటల వరకు ఆర్.టి.సి. కాంప్లెక్స్ ఆవరణలో అన్నప్రసాద వితరణ జరుగుతుందని తెలిపారు.అమ్మవారి పూజ చేయించుకోవాలనుకునే భక్తులు తమ గోత్రనామాలతో రూ. 300/- చెల్లించి రశీదు పొందవలసినదిగా సూచించారు.ఉత్సవ ఊరేగింపు ప్రత్యేక ఆకర్షణలుగా "తీన్ మార్' నాస్టిక్ డోలా పార్టీ కరీంనగర్ వారిచే వాయిద్యాలు, తాడేపల్లి గూడెం వారిచే "కాళీమాత చిత్ర విచిత్ర విన్యాసాలు, శ్రీశ్రీశ్రీ బోయాలమ్మ కోలాట బృందం వారు "కోలాటం" ప్రదర్శనతో సహా వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించబడనున్నాయి.ఈ కార్యక్రమంలో దేవాదాయ శాఖ ఈవో దివ్య తేజ, వార్డ్ కౌన్సిలర్ ధనమిరెడ్డి మధు, జాలమురి రాజ్ కుమార్, రుత్తల కృష్ణ, మార్కెట్ రాజా, చింటూ, దానిమిరెడ్డి బుజ్జి తదితరులు పాల్గొన్నారు.

## జీకేవీధిలో 22 కేజీల గంజాయి పట్టివేత

### ఇద్దరి అరెస్ట్ సెల్ పోన్ రెండు ద్విచక్ర వాహనాలు నగదు సీజ్

గూడెం కొత్తవీధి, సెప్టెంబర్, 19, ప్రభాతవార్త



మండలంలో పాతవీధి జంక్షన్ వద్ద గంజాయి రవాణాకు సంబంధించిన పక్క సమాచారం రావడంతో జీకేవీది సబ్ ఇన్స్పెక్టర్ అప్పలసూరి బృందంతో వాహనాలు తనిఖీలు చేపట్టారు.దారకొండ నుండి నర్సీపట్నం వైపుగా వస్తున్న రెండు ద్విచక్ర వాహనాలలో బ్యాగులలో గంజాయి ఉన్నట్లు గుర్తించి 22 కేజీల గంజాయి స్వాధీనం చేసుకొని దారకొండ ప్రాంతానికి చెందిన ఇద్దరు వ్యక్తులను పట్టుకోవడం జరిగిందని ఒక వ్యక్తి ద్విచక్ర వాహనంతో పరారైనట్లు ఎస్ఐ అప్పల సూరి తెలిపారు.అదుపులో ఉన్న వ్యక్తులను విచారించి అరెస్టు చేసి రిమాండ్కు పంపించడం జరిగిందని ఆయన మీడియాకు తెలిపారు. చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు యువత దూరంగా ఉండాలని గంజాయి రవాణాకు పాల్పడితే చర్యలు తప్పవన్నారు.ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది మరియు రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

## సిబి సి ఎన్ సి ఆస్తులు అడ్డగోలు దోపిడీని ప్రభుత్వం అరికట్టాలి : డా. అడ్డూరి. ప్రసన్న కుమార్.

నర్సీపట్నం సెప్టెంబర్, 19, ప్రభాతవార్త



నకిలీ థియలాజికల్ డిగ్రీలు, నకిలీ డాక్టరేట్ లు, నకిలీ రెవరెండ్లు అందించిన వారిపై ధర్యాప్తు చేసి కఠిన చర్యలు తీసుకోవాలి. సీబీసీఎన్సీ కి చెందిన చర్చి ల కు సబంధించిన ఆస్తులు అమ్మిన,కొనిన చట్టరీత్యా నేరం.సి బి సి ఎన్ సి నాయకులకు, కృష్ణ, గోదావరి, నార్త్ అసోసియేషన్ నాయకులకు, ఫీల్డ్ కౌన్సిల్ నాయకులకు, బాప్టిస్ట్ సంఘాల నాయకులకు, కాపరులకు కన్వెన్షన్ పరిపాలన నాయకత్వం కుంటుబడిన పరిస్థితి ని ఆసరా చేసుకొని కొంతమంది భూ ఆక్రమణ దారులు, క్రైస్తవులు కాని వారు, పని పాట లేని వారు, చదువు సంధ్య లేని వారు, దౌర్జన్యం చేసే వారు, గుండా గిరి చేసే వారు సంస్థ లోనికి ప్రవేశించి వారికి వారే నాయకులు గా ప్రకటించు కొని, దొంగ బైలా లు, తప్పుడు పత్రాలు సృటించు కొని అనేక మంది వ్యాపారస్తులను, కంపెనీ డైరెక్టర్స్ ను, రాజకీయ నాయకులను, రియల్ ఎస్టేట్ వ్యాపారస్తులను మోసం చేస్తూ, సి బి సి ఎన్ సి కి చెందిన స్థలాలు అమ్ముతాము అని అడ్వాన్స్ లు తీసుకొని, సంస్థ కు సంబంధం లేని వ్యక్తులు ను అటర్నీ గా పెట్టుకొని లీజ్ లు, అగ్రిమెంట్ లు, రిజిస్ట్రేషన్ లు చేయించుకుంటున్నారని డాక్టర్ అడ్డూరి ప్రసన్నకుమార్ తెలిపారు. దేవుని పేరు చెప్పి ఇంతవరకు దోచుకు తిన్నవారు శిక్ష అనుభవించారు అని గుర్తు చేశారు. ఇంత వరకు బ్రిటిష్ వారు క్రైస్తవుల కోసం వదిలి వెళ్లిన సంస్థకు చెందిన స్థలాలు, బంగాళలు అమ్ముకున్నారు. కాని నేడు క్రొత్త ట్రెండ్ ఎంచుకున్నారు భూ ఆక్రమణ నాయకులు. గత వై ఎస్ ఆర్ ప్రభుత్వం సి బి ఎమ్ స్కూల్స్ ఎయిడెడ్ విధానం రద్దు చేయడంతో. స్కూల్స్ అన్ని మూత పడ్డాయని. ఎయిడెడ్ ఉపాధ్యాయ ఉద్యోగాలు లేవు, రావు కూడా.సి బి సి ఎన్ సి కి కాకినాడ డిస్ట్రిక్ట్ రిజిస్ట్రార్ గుర్తింపు లేదు కాని రిజిస్ట్రార్ అనుమతి లేని ఎడ్యుకేషన్ కమిటీ అని ఫేబ్రికేటెడ్ బైలా తయారు చేసుకొని అటు ప్రభుత్వం ను, ఇటు కోర్టు లను మోసపరుస్తూ, సి బి సి ఎన్ సి బైలా లో లేని కన్వీనర్ అనే పదవి కల్పించు కొని, కరెస్పాండెంట్స్ ను నియామకం చేయుచున్నారు. అసలు స్కూల్స్ లేనప్పుడు, కరెస్పాబడెంట్స్ ఎందుకు? అసలు ప్రభుత్వం అనగా విద్య శాఖ అధికారులు ఎందుకు ఇలాంటి ఫేబ్రికేటెడ్ డాక్యుమెంట్స్ ను పరిగణలోకి తీసుకొని ఉత్తర్వులు ఇస్తున్నారో గమనించాలని ప్రసన్నకుమార్ తెలిపారు. సంస్థ ఉనికి దెబ్బ తినడానికి, స్థలాలు కబ్జా కావడానికి విద్య శాఖ, రెవిన్యూ అధికారులు కూడా సహకారం అందించడంతో క్రైస్తవ ఆస్తులు దోచుకుంటున్నారని అన్నారు రాష్ట్రంలో సీబీసీఎన్సీకి చెందిన క్రైస్తవ చర్చిలకు సంబంధించిన ఆస్తులు కాపాడడంలో లో ఆంధ్రప్రదేశ్ గౌరవ ముఖ్య మంత్రివర్యులు, ఉప ముఖ్య మంత్రివర్యులు, విద్య శాఖ మంత్రివర్యులు కూడా దృష్టించి పెట్టి సి బి సి ఎన్ సి సంస్థ పేరు మీద ఫైనాన్సియల్ ఫ్రాడ్ చేయు చున్న వారి మీద కఠినమైన చర్యలు తీసుకోవాలని కోరారు. చర్చిలు ఆస్తులకు సంబంధించి ఆంధ్రప్రదేశ్ హై కోర్టు లో %ఔూ% 631/2021 లో డివిజన్ బెంచ్ వారు 07/09/2022 న సి బి సి ఎన్ సి కి చెందిన ఎటువంటి ఆస్తులు ను ఎక్కడకూడా క్రయ విక్రయాలు, భాదలా ఇంపులు,లీజ్ లు మొదలగు వాటిని చెయ్యరాదు అని ఆర్డర్స్ జారీ చేసినప్పటికీ బొబ్బిలి లో ఉన్న సి బి ఎమ్ గర్ల్స్ హై స్కూల్ అమ్మకం జరిగింది. ఆర్డర్స్ తెచ్చిన వారే ఈ అమ్మకాల్లో ఉన్నట్లు డాక్యుమెంట్స్ బట్టి తెలుస్తుంది. కోట్ల రూపాయలు లు అకౌంట్ లోకి, కోట్ల రూపాయలు చేతుల్లోకి మారినట్లు సమాచారం. దీని పై కూడా ప్రభుత్వం,సొసైటీ రిజిస్ట్రార్ వారు ధర్యాప్తు చెయ్యాలి.కోర్టు ఆర్డర్స్ ఉండగా ఈ క్రయ విక్రయాలు చెయ్యడం కాంటెక్ట్ ఈఫ్ కోర్టు ఆర్డర్ క్రింద వీరిని నేరస్తులు గా పరిగణించాలి.వీరికి సహకరించిన ప్రభుత్వం విద్య శాఖ అధికారులు, రెవెన్యూ అధికారులు,రిజిస్ట్రేషన్ అధికారులు, స్థానిక వ్యక్తులు ను కాంటెక్ట్ ఆఫ్ కోర్టు ఆర్డర్స్ దిక్కరణ క్రింద శిక్షకు అర్హులవుతారని తెలిపారు. సి బి సి ఎన్ సి ఆస్తులు విషయమై ఆస్తులను దోచుకుంటున్నా వారి వివరాల ప్రకారం ఆడిట్ అధికారులు, ఇన్కమ్ టాక్స్ అధికారులు,లోతుగా దర్యాప్తు చేస్తే వేలకోట్ల రూపాయలు కుంభకోణం బయటకు వస్తుందని అన్నారు..కొంతమంది కనీస విద్య అర్హత లేకపోయినా వాళ్లకు నచ్చిన నకిలీ థియలాజికల్ డిగ్రీలు,నకిలీ డాక్టరేట్ లు, నకిలీ రెవరెండ్లు, తగిలించు కుంటున్నారు. వీటిపై కూడా ప్రభుత్వం దృష్టి పెట్టి ధర్యాప్తు చేసి. ఈ డిగ్రీ లు వీరికి ఇచ్చిన వారిపై కూడా ధర్యాప్తు చేసి చర్యలు తీసుకోవాలి అని ప్రసన్న కమార్. తెలిపారు మీ ఊరిలో లేదా మీ ఫీల్డ్ లో ఏదైనా సి బి సి ఎన్ సి కి చెందిన స్కూల్ ప్రాపర్టీ, ఖాళీ స్థలము ఉంటే ( అవనిగడ్డ, ఉయ్యూరు, ఆకివీడు, భీమడోలు, రామ చంద్ర పురం, మండపేట, సామర్లకోట, కాకినాడ, కత్తిపూడి, విశాఖపట్నం, విజయనగరం, బొబ్బిలి, శ్రీకాకుళం, పాలకొండ, మొదలగు ప్రాంతాలు )ఉన్న ప్రాపర్టీస్ అన్యాక్రాంతం కాకుండ ముందు గానే మీరు వెంటనే స్థానిక పోలీస్ స్టేషన్లో, ఎమ్మార్వో ఆఫీస్ లో, ఎస్ ఆర్ ఓ ఆఫీస్ లో వారికి కంప్లైంట్ ఇచ్చి సి బి సి ఎన్ సి సి బి సి ఎన్ సి ఆస్తులు పరీక్షించాలని ప్రభుత్వం దీనిపై దృష్టి పెట్టి చర్చలకు సంబంధించిన ఆస్తులు కాజేసే వారపై కఠిన చర్యలు తీసుకోవాలని డాక్టర్ అడ్డూరి ప్రసన్నకుమార్ జనరల్ సెక్రెటరీ సిబిసిఎన్సి కోరారు.

## ఆశ్రమ పాఠశాలను సందర్శించిన ఏ.టి.డబ్ల్యూ...సుజాత..

ఎటపాక, సెప్టెంబర్, 19, ప్రభాతవార్త



మండల పరిధిలోని నల్లకుంట గిరిజన బాలుర ఆశ్రమ పాఠశాలకు అసిస్టెంట్ ట్రైబల్ ఆఫీసర్ కే.సుజాత గురువారం సందర్శించారు.పాఠశాల లో విద్యార్థులకు ప్రభుత్వం అందిస్తున్న టెస్ట్ బుక్స్ నోట్ బుక్స్ బ్యాగ్స్ షఉస్ డిక్షనరీస్ స్టూడెంట్ కిడ్స్ సక్రమంగా అందాయ లేదా అని ప్రధానోపాధ్యాయులు అడిగి తెలుసుకున్నారు.అలాగే గిరిజన విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలని ఉపాధ్యాయులకు సూచించారు. అనంతరం మధ్యాహ్నం విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. ఇంగ్లీష్ లో బోధన చేస్తున్నందుకు ఉపాధ్యాయులను అభినందించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు,తాటి సీత రాముల,యల్ యాఫ్ యాల్ ప్రధానోపాధ్యాయులు సోడే నారాయణ,వార్డెన్ విజయ్ కుమార్,అలాగే ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## నర్సీపట్నం మెయిన్ రోడ్డులో ఆక్రమణలు తొలగింపు

నర్సీపట్నం సెప్టెంబర్, 19, ప్రభాతవార్త



నర్సీపట్నం మున్సిపాలిటీ మెయిన్ రోడ్డులో ఆక్రమణలు తొలగింపు కార్యక్రమాన్ని గురువారం చేపట్టారు. మెయిన్ రోడ్డులో రోజురోజుకు పెరుగుతున్న ట్రాఫిక్ దృషట్టలో పెట్టుకొని ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు సీఐ రేవతమ్మ పేర్కొన్నారు. తొలగింపు కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ జంపా సురేంద్ర, టౌన్ ప్లాసింగ్ అధికారి వెంకటేశ్వరరావు, శానిటరీ ఇన్స్పెక్టర్ వి. చిట్టిబాబు, సచివాలయ సిబ్బంది, పోలీసులు పాల్గొన్నారు.

## ఆతిథ్య రంగంలో ఉపాధి అవకాశాలు ఎక్కువ. శిక్షణను సద్వినియోగం చేసుకోండి

### ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి వి .అభిషేక్

అరకులోయ, సెప్టెంబర్, 19, ప్రభాతవార్త



ఆంధ్రప్రదేశ్ స్కిల్ డెవలప్మెంట్ మరియు శిక్షణ సంస్థ ఆధ్వర్యంలో గిరిజన యువతకు అందిస్తున్న శిక్షణను సద్వినియోగం చేసుకోవాలని ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి వి అభిషేక్ స్పష్టం చేశారు. స్థానిక యూత్ శిక్షణ కేంద్రంలో ఆతిథ్య రంగంలో శిక్షణ పొందుతున్న 60 మంది గిరిజన యువతకు శిక్షణ సామాగ్రిని కిట్లను పిఓ చేతుల మీదుగా గురువారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎంపిక చేసిన 60 మంది యువతకు నాలుగు నెలలు శిక్షణ అందిస్తారని చెప్పారు. శిక్షణాకాలంలో ఉచితంగా భోజనం వసతి సౌకర్యం కల్పిస్తారని అన్నారు. ఇప్పటివరకు 178 మందికి శిక్షణ అందించగా 168 మంది వివిధ రంగాలలో ఉపాధి అవకాశాలు పొందారని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో స్కిల్ డెవలప్మెంట్ మరియు శిక్షణ సంస్థ జేడీఎం కళ్యాణి, గురుకులం ప్రిన్సిపాల్ పి ఎస్ ఎన్ మూర్తి, దస పల్లా మేనేజర్ రత్నం, ఇన్స్ట్రక్టర్లు వర్మ, రవి, మధు తదితరులు పాల్గొన్నారు.

## విశాఖ నగరంలో అన్నా క్యాంటీన్లు ప్రారంభం

### - జీవీఎంసీ కమిషనర్ డాక్టర్ పి.సంపత్ కుమార్

విశాఖపట్నం,సెప్టెంబర్, 19, ప్రభాతవార్త





ఆంధ్ర రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పేదల ఆకలి తీర్చే 25 అన్న క్యాంటీన్లను విశాఖ నగరంలోప్రారంభించబడుతున్నాయని జీవీఎంసీ కమిషనర్ డాక్టర్ పి. సంపత్ కుమార్ పేర్కొన్నారు.గురువారం జీవీఎంసీ 3వ జోన్ పరిధిలో ఎంవిపి రైతు బజార్ సమీపంలో గల అన్న క్యాంటీన్ ను, విశాఖపట్నం పార్లమెంట్ సభ్యులు ఎం.శ్రీ భరత్ ,విశాఖ తూర్పు నియోజకవర్గం శాసనసభ్యులు వెలగపూడి రామకృష్ణ బాబు, విశాఖ జిల్లా కలెక్టర్ ఎం.ఎన్.హరేంధిర ప్రసాద్ తో కలిసి ప్రారంభోత్సవం చేసి స్వయంగా అందరూ కలిసి పేద ప్రజలకు ఆహారాన్ని వడ్డించి అందించడం జరిగినదని కమిషనర్ తెలిపారు. ఈ సందర్భంగా జీవీఎంసీ కమిషనర్ మాట్లాడుతూ జీవీఎంసీ పరిధిలో మొత్తంగా 25 అన్న క్యాంటీన్లను ప్రారంభానికి సిద్ధం చేయడమైనదని, అందులో గురువారం 17 అన్న క్యాంటీన్లను అన్ని జోన్ల పరిధిలో ప్రజా ప్రతినిధుల తో ప్రారంభించబడ్డాయని, మిగిలినవి శుక్ర, శని వారాలలో ప్రారంభించబడతాయని కమిషనర్ తెలిపారు. వంటశాలలో ఆహారం వేడిగా ఉండేందుకు హాట్ ప్యాక్ లను ,సరఫరా చేసే ప్లేట్లను, శుచి శుభ్రతను ఎలా నిర్వహిస్తున్నారో అక్షయపాత్ర ఫౌండేషన్ స్వామీజీ తనకు వివరించారని కమిషనర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ శాసనమండలి సభ్యులు ,బిజెపి నాయకులు పి.వి.ఎన్ .మాధవ్, టిడిపి నాయకులు పట్టాభిరామ్, జోనల్ కమిషనర్-3 శివప్రసాద్, పర్యవేక్షక ఇంజనీర్ పి వి విసత్యనారాయణ రాజు తదితరులు పాల్గొన్నారు.

# గిరిజన సమస్యలపై ప్రత్యేక శ్రద్ధ : మంత్రి సంధ్యారాణి



సాలూరు, సెప్టెంబర్ 19 ప్రభాతవార్త : మంత్రి సంద్యారాణి తమ సమస్యలపై ప్రత్యేక శ్రద్ధ చూపిస్తున్నారని కృతజ్ఞలతో అమరావతి సచివాలయంలో మంత్రిని గిరిజన సంఘ ప్రతినిధులు కలుసుకుని పుష్పగుచ్ఛం అందించి దుశ్శాలువతో సత్కరించి ఆనందం వ్యక్త పరిచారు. అలాగే గురువారం సెక్రటేరియట్ మంత్రి చాంబర్‌లో సంద్యారాణి రాష్ట్రంలో ఉన్న జిల్లాల, పట్టణాల నుంచి వచ్చిన ప్రజల వినతులను స్వీకరించారు. అంతేకాకుండా సమస్యలను శాఖలవారీగా విభజించి సంబందిత అధికారులతో మాట్లాడి తక్షణమే పరిష్కరించాలని ఆదేశించారు.

# దీర్ఘకాలిక సమస్యలు పరిష్కరించుకోవాలి

## - ఏపీజీఈఏ తీర్మానం



చీపురుపల్లి, సెప్టెంబర్ 19 ప్రభాతవార్త : ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఎంప్లాయిస్ అసోసియేషన్‌లో దీర్ఘకాలికంగా నెలకొన్న సమస్యలను పరిష్కరించుకోవాలని ఆ సంఘ కార్యవర్గం నిర్ణయించింది. గురువారం చీపురుపల్లి ప్రెస్‌క్లబ్ వద్ద సంఘ కార్యవర్గ ముఖ్య నాయకులు సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఏపిజిఈఎ అధ్యక్షుడు పిన్నింటి హరి మాట్లాడుతూ ఉద్యోగులకు సంబందించి పిఆర్‌సి, ఐఆర్‌లు మంజూరు కావాల్సి ఉన్నప్పటికీ నేటి వరకు అవి మంజూరు కావడం లేదంటూ ఆన వివరించారు. అదేవిధంగా సచివాలయ ఉద్యోగులు సమస్యలను కూడా సంఘం తరపున ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామన్నారు. అంతేకాకుండా సంఘంలో నెలకొన్న దీర్ఘకాలిక సమస్యల పరష్కారానికి కృషి జరపాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఇన్‌చార్జి గిడిజాల లక్ష్మునాయుడు, ప్రదాన కార్యదర్శి ప్రసాద్, సంఘ అసోసియేటెడ్ ప్రెసిడెంట్ జరజాన ఆచ్యుతరావు, కార్యవర్గ సభ్యులు చింత రామకృష్ణ, ఆల్లి వెంకటమ్మ, చందక శ్రీను, రామ్మోహనరావు, ఈశ్వరరావు, తదితరులు అమూల్యమైన సలహాలు అందజేశారు.

# కరాటే పోటీల్లో కౌముది విద్యార్థుల ప్రతిభ



శృంగవరపుకోట, సెప్టెంబర్ 19 ప్రభాతవార్త : ఎస్.కోటలోని మహంతి కౌముది గ్లోబల్ పాఠశాలకు చెందిన విద్యార్థులు కరాటే పోటీలలో మంచి ప్రతిభ చాటారు. పాఠశాలలో ఆసక్తి ఉన్న విద్యార్థులకు రోజు కరాటేలో క్లాసులు నిర్వహిస్తూ శిక్షణ ఇస్తున్నారు. ఇందులో భాగంగా కరాటే కోచ్ ఎం.శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ఇటీవల నిర్వహించిన కరాటే చాంపియన్స్ బెస్ట్ గ్రాండింగ్ బెస్ట్ టై ఒకెనోవా కరాటే చాంపియన్స్ షిప్ మార్షల ఆర్ట్స్ అకాడమి పోటీలలో పాఠశాలకు చెందిన ఎనిమిది మంది విద్యార్థులు ఆరెంజ్, బ్ల్యూ, ఎల్లో బెల్ట్‌లను గెలుచుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ శాంతి మహంతి మాట్లాడుతూ విద్యార్థులు సెల్ఫ్‌డిఫెన్స్ ఉంటే తనను తాను రక్షించుకోవడం జరుగుతుందన్నారు. కరాటేలో మంచి ప్రతిభను చాటిన విద్యార్థులను ఆమె అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఘనంగా విశ్వకర్మ భగవాన్ పూజా కార్యక్రమం



నెల్లిమర్ల, సెప్టెంబరు 19 ప్రభాతవార్త : మండల కేంద్రం పూసపాటిరేగలో గురువారం విశ్వకర్మ భగవాన్ పూజా మహోత్సవం ఘనంగా జరిగింది. మండల విశ్వబ్రాహ్మణ సంక్షేమ సంఘం ఆద్వర్యంలో ఈ పూజా కార్యక్రమాలను నిర్వహించారు. అనంతరం భారీ స్థాయిలో అన్నసమారాధన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బొత్స లక్ష్మణరావుతో పాటు స్వర్ణకార సంఘం జిల్లా అధ్యక్షుడు,జనసేన నాయకుడు జనా ప్రసాద్,స్థానిక నాయకులు, మండల విశ్వబ్రాహ్మణ సంఘం అధ్యక్షుడు గురజాపు సత్యం, కందికుప్ప చిన్నబాబు, కూర్మారావు, కోటి, చిట్టిబాబు, జిల్లా ప్రధాన కార్యదర్శి ముక్కామల శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# డిఎం అండ్ హెచ్ఓ ఆకస్మిక తనిఖీ



మక్కువ, సెప్టెంబర్ 19 ప్రభాతవార్త : పార్వతీపురం మన్యం జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి డాక్టర్ విజయ పార్వతి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. గురువారం ఉదయం ఆమె మక్కువ, శంబర ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఆసుపత్రి రికార్డ్స్, మందుల స్టాకు పొజిషన్ పరిశీలించి తగిన సూచనలిచ్చారు. ల్యాబ్ తనిఖీ చేసి మలేరియా, డెంగ్యూ నిర్ధారణ పరీక్షలు నివేదికలు పరిశీలించారు. ప్రతి నెలా నమోదవుతున్న జ్వర పీడితుల వివరాలు పరిశీలించారు. జ్వరాలు ఎక్కువగా ఉన్న గ్రామాల్లో ఆరోగ్య శిబిరాలు నిర్వహించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో డెమో సన్యాసిరావు, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# రక్తదాన శిబిరం ఏర్పాటు



## బీజేపీ జిల్లా అధ్యక్షులు ద్వారపురెడ్డి శ్రీనివాసరావు

పార్వతీపురం, సెప్టెంబర్ 19 ప్రభాతవార్త : దేశప్రదాని నరేంద్ర మోడీ జన్మదినం ఈ నెల 17వ తేదీ పురస్కరించుకుని జాతిపిత బాపూజీ జన్మదినం అక్టోబర్ 2వ తేదీ వరకు బిజెపి పార్టీ చేపడుతున్న స్వచ్ఛ కార్యక్రమాలు కొనసాగుతున్నాయి. జిల్లా వ్యాప్తంగా సేవాపక్వాడ్ కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా జిల్లా వ్యాప్తంగా పరిశుభ్రత అంశాలపై వివిధ రకాల కార్యక్రమాలను ప్రభుత్వ, ప్రైవేటు సంస్థలతో పాటు కూటమి పార్టీ నేతలు నిర్వహిస్తూ కార్యక్రమాన్ని జయప్రదం చేయడం కనిపిస్తుంది. అందులో భాగంగా భారతీయ జనతాపార్టీ జిల్లా కేంద్రం కార్యాలయంలో ఆ శాఖ జిల్లా అధ్యక్షుడు ద్వారపూడి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం చేపట్టారు. పార్టీకి చెందిన కార్యకర్తలతో పాటు స్వచ్ఛందంగా కొంతమంది వ్యక్తులు ముందుకు వచ్చి తమ రక్తాన్ని శిబిరంలో దానం చేశారు. జిల్లా కేంద్ర ఆసుపత్రి రక్తనిది కేంద్రం వైద్య బృందం ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరంలో 40 యూనట్లు వరకు రక్తాన్ని సేకరించారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్టులు సంబందించి బత్తుల రాజశేఖర్, ప్రశాంత్‌లతో పాటు నియోజకవర్గ స్థాయిలోని పార్టీ కార్యకర్తలు రక్తదానం చేశారు. కారక్రమంలో పార్వతీపురం నియోజకవర్గ బిజెపి బాద్యులు సొండి సంజీవి మాస్టారు తమవంతు కర్తవ్యాన్ని నిర్వర్తించి సజావుగా సాగేందుకు సహాయ సహకారాలు అందజేశారు. కార్యక్రమాన్ని ఉద్దేశించి శ్రీనివాసరావు మాట్లాడుతూ దేశ ప్రదాని నరేంద్రమోడీ రాష్ర పార్టీ అధ్యక్షురాలు పురందేశ్వరి అడుగుజాడల్లో కార్యకర్తల్లో స్ఫూర్తి నింపుతూ సేవా పక్వాడ్ కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు తమవంతు కృషి చేస్తున్నామని జిల్లా వ్యాప్తంగా బిజెపి శ్రేణులు తెలుగుదేశం జనసేన పార్టీ కార్యకర్తలు నాయకులు సంఘీబావంతో కార్యక్రమం విజయవంతానికి ముందుకు రావడం సంతోషించదగ్గ విషయమన్నారు. కారక్రమాన్ని విజయవంతం సహాయ సహకారాలు అందించిన జిల్లా ఆసుపత్రి రక్త నిధి కేంద్ర వైద్య బృందానికి ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు.

# ఘనంగా తాడ్డి చంద్రశేఖర్ జన్మదిన వేడుకలు



మెరకముడిదాం, సెప్టెంబర్ 19 ప్రభాతవార్త : టిడిపి మండల యూత్ నాయకుడు తాడ్డి చంద్రశేఖర్ జన్మదిన వేడుకలు గర్భాం గ్రామంలో తన నివాసంలో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో మండల బిజెపి అద్యక్షుడు సరిది రామునాయుడ, జనసేన పార్టీ నాయకులు సాసుబిల్లి రామునాయుడు, తెలుగుదేశంపార్టీ నాయకులు తాడ్డి శ్రీధర్, పల్లేడ బంగార్రాజు తెలుగుదేశం, బిజెపి, జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొని చంద్రశేఖర్‌కు శుభాకాంక్షలు తెలిపారు.

# హత్య కేసులో నిందితుడికి జీవిత ఖైదు

బలిజిపేట, సెప్టెంబర్ 20 ప్రభాతవార్త : 2019లో నమోదైన హత్య కేసులో నిందితుడుకు రెండవ అదనపు జిల్లా, సెషన్స్ జడ్జి ఎస్.దామోదర్‌రావు జీవితఖైదు, వెయ్యి రూపాయలు జరిమానా విధిస్తూ తీర్పునిచ్చారు. పార్వతీపురం మన్యం జిల్లా ఎస్పీ ఎస్.వి మాధవ్ రెడ్డి బుధవారం విలేకర్లకు తెలిపారు. ఎస్పీ వివరాలకు మేరకు మండలంలోని పెదపెంకి గ్రామానికి చెందిన బట్టి వెంకటరావుని అదే గ్రామానికి చెందిన ముద్దాయి మత్సా అప్పలనాయుడు ఎన్నికల కోసం జరిగిన చర్చలో కోపంతో కర్రతో తలపై కొట్టగా మృతుడు అక్కడికక్కడే స్పృహ తప్పి పడిపోగా తన బందువులు 2019 మే 20న జాయిన్ చేయగా చికిత్స పొందుతూ మృతి చెందాడు. మృతుడు కొడుకు దత్తి రమేష్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు బలిజిపేట పోలీసులు కేసు నమోదు చేశారు. ఈ మేరకు బుధవారం నిందితుడిని కోర్టులో తీర్పు ఇచ్చిందని ఎస్పీ తెలిపారు.

# అందరి అడుగులు ప్రకృతి సంరక్షణ వైపే సాగాలి : కలెక్టర్



గరుగుబిల్లి, సెప్టెంబర్ 19 ప్రభాతవార్త : మండలంలోని తోటపల్లి గ్రామంలో గల జట్టు ట్రస్టు కార్యాలయం వద్ద అన్నపూర్ణేశ్వరి ఎఫ్‌పిసి రూరల్ హోం స్టేను జిల్లా కలెక్టర్ ప్రారంభించారు. గ్రామీణ ప్రాంతాలలో పర్యావరణ పర్యాటక కేంద్రాల అభివృద్ధి ఎంతో అవసరమని ఉద్ఘాటించారు. పార్వతీ పురం మన్యం జిల్లాలో పర్యాటక ప్రాంతాలుగా చాలా గ్రామాలు ముఖ్యంగా నూరుశాతం ప్రకృతి వ్యవసాయ క్షేత్రాలుగా విలసిల్లిన కొండబారిడి వంటి అనేక గ్రామాలు పర్యాటకులను విశేషంగా ఆకట్టుకుంటాయని, నదులు, దేవాలయాలు, అటవీ సంపదలతో కూడిన ఆహ్లాదకర వాతావరణానికి ఈ ప్రాంతాలు ప్రతిబింబాలని కొనియాడారు. అనంతరం మనబడి మన తోట శిక్షణా కార్యక్రమాన్ని జట్టు వ్యవస్థాపకులు డాక్టర్ డి.పారినాయుడు అధ్యక్షతన జిల్లా కలెక్టర శ్యామ్‌ప్రసాద్ జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ శ్యామ్‌ప్రసాద్ మాట్లాడుతూ జట్టు ట్రస్టు ద్వారా డాక్టర డి.పారినాయుడు బడి నుంచి పొలం బడికి అనే వినూత్న కార్యక్రమం ద్వారా విద్యార్థి దశలోనే వ్యవసాయంపై అవగాహన కల్పిం చడం కోసం ఎంత శ్రమిస్తున్నారని, ఇందుకోసం ఎన్నో మాడ్యూల్స్‌ను తయారు చేయడం, అందరికీ అందు బాటులో ఉంచడం అభినందనీయమన్నారు. ప్రతి పాఠశాలలోని ఖాళీగా ఉన్న ప్రదేశంలో బడి తోటలు ఏర్పాటు చేయడం ద్వారా విద్యార్థులకు ప్రకృతి వ్యవసాయ విధానాలు అలవరుచుకోవచ్చుని దీనిని సుసాధ్యం చేయగల నైపుణ్యం, అంకితభావం ఉపాధ్యాయులకు మాత్రమే ఉంటుందని కొనియాడారు. మంచిని విస్తరించడంలో ఉపాధ్యాయులు పాత్ర విశేషమైందని, ఉపాధ్యాయులు కొత్త ఒరవడి సృష్టించడంలో మూల కర్తలుగా ఉంటారని బడిలోని ప్రాంతాలకు ఇప్పుడు బడితోట పాఠాలు అనుసంధానం అవుతాయని ఫలితంగా విద్యార్థులకు పోషకాహార లోపాన్ని నివారించగలమని తెలిపారు. మన్యం జిల్లాలో అనేక ప్రాంతాలలో చాలామంది రక్తహీనతతో బాధపడుతున్నారని, బడి తోట ఫలాలు ఆ సమస్యను నివారించగలవని చెప్పారు. ఇవి పిల్లల శారీరక, మానసిక వికసానికి దోహదం చేస్తుందన్నారు. అందువల్ల ప్రతి ఒక్కరూ ప్రకృతి వ్యవసాయం వైపు మొగ్గు చూపాలని, ప్రకృతిని మనం దూరం చేస్తే మనం ప్రకృతి ప్రతాపం చూడాల్సి వస్తోందన్నారు. ప్రకృతి వ్యవసాయ విధానాలు అమలు చేయడంలో మన జిల్లా దేశంలోనే రోల్‌మోడల్‌గా ఉండాలని అందుకోసం అందరూ సహకరించాలని కోరారు. ఈ సందర్భంగా జట్టు ట్రస్టు రూపొందించిన మనబడి -మనతోట ప్రకృతి వ్యవసాయ గీతాలు పుస్తకాన్ని ఆవిష్కరించారు. అనంతరం రచయితలను సత్కరించారు. మనబడి -మనతోట కార్యరకమానికి తన సంపూర్ణ సహకారం ఉంటుందని తెలిపారు. నాబార్డు జిల్లా డిడిఎం ఎస్.దినేష్ మాట్లాడుతూ సమాజంలో మార్పు తీసుకురావడానికి పాఠశాల కేంద్రంగా ఉపాధ్యాయులు ప్రముఖ పాత్ర పోషించగలరని అభిలాషించారు. నేటి రైతు వృత్తి దయనీయంగా మారిందని రైతుకు సరైన సహకారం, సుస్థిర అభివృద్ధి ఉన్నప్పుడు మాత్రమే సమాజాభివృద్ధి పూర్తిగా సాద్యపడుతుందని చెప్పారు. ప్రతి ఒక్కరిలోనూ మార్పు, చైతన్యం తీసుకురావడానికి ఇలాంటి శిక్షణలు సహకరిస్తారి తెలిపారు. డాక్టర్ డి.పారినాయుడు మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతి పాఠశాలలో వ్యవసాయాన్ని వృత్తి వద్యగా ప్రవేశపెట్టే విధంగా రైతు సాధికార సంస్థ ద్వారా కృషి చేస్తున్నట్లు తెలిపారు. జిల్లా టూరిజం అధికారి నారాయణరావు మాట్లాడుతూ ఈ ప్రాంతం పర్యాటకానికి ఎంతో అనువుగాను, ఆకర్షణీయంగాను ఉంటుందని, ఇలాంటి ప్రాంతాలలో పర్యటకాభివృద్ధి చేయడం ఎంతో అవసరమని అందుకోసం జట్టు ట్రస్టు చేస్తున్న కృషి అభినందనీయమన్నారు. జిల్లా విద్యాశాఖాధికారి జి.పగడాలమ్మ మాట్లాడుతూ జిల్లాలో గల ఉపాధ్యాయులందరూ అంకితభావంతో పని చేసే వారే ఉండటం అదృష్టమని, కొన్ని బడుల్లో ఉపాధ్యాయుల ఆసక్తి మేరకు బడి తోటలు సాగు జరుగుతోందని ఇకపై అన్ని పాఠశాలల్లో బడి తోటల పెంపకాన్ని చేపడతామని ఇందుకోసం ఉపాధ్యాయులు పాఠాలతో పాటు బడి తోటల సాగుకు కూడా ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రకృతి వ్సాయ రీజనల్ ప్రాజెక్టు కోఆర్డినేటర్ వి.కృష్ణారావు, డిపిఎం షణ్ముఖరావు, ప్రకృతి వ్యవసాయ మోడల్ మండల రీజనల్ కోఆర్డినేటర్ కె.రమాప్రభ, విశ్రాంత ఉపాధ్యాయులు పి.ఎస్.ప్రకాశరావు, జట్టు ట్రస్టు ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ప్రహారాజ్, సిలబస్ కన్సల్టెంట్ తుంబలి శివాజి, రచయితలు బలగాం బీమేశ్వరరావు, నారంశెట్టి ఉమామహేశ్వరరావు, టి.శివకేశవరావు, పక్కి రవీంద్రనాద్, నల్లా బాలకృష్ణ, అల్లువాడ కైలాసరావు, బొంతలకోటి శంకరరావు, బి.వి పట్నాయక్, డబ్బీరు గోవిందరావు, వావిలపల్లి రాజారావు, కిలపర్తి దాలినాయుడు, పాయల మురళీకృష్ణ, మంచిపల్లి గోపినాధ్, పెంకి గౌరీశ్వరరావు, వంద పాఠశాలల నుంచి ఉపాధ్యాయులు పాల్గొన్నారు. ప్రకృతి వ్యవసాయ సాగును ప్రోత్సహించేందుకు అన్ని పాఠశాలలకు మనబడి మనతోట పాటల పుస్తకంతో పాటు ఎనిమిది రకాల కూరగాయాల విత్తనాల కిట్‌లను అందజేశారు. ఈ కార్యక్రమానికి రీసోర్స్ పర్సన్‌లుగా నల్లా బాలకృష్ణ, పక్కి రవీంధ్ర, డిపిఎం యు. ప్రకృతి వ్యవసాయ సిబ్బంది జట్టు ట్రస్టు సిబ్బంది పాల్గొన్నారు.

## అంతర్జాతీయ వెయిట్ లిఫ్టింగ్ పోటీల్లో

# అజయ్ బాబుకు బంగారు పతకాలు



నెల్లిమర్ల, సెప్టెంబరు 19 ప్రభాతవార్త : నెల్లిమర్ల మండలం కొండవెలగాడ గ్రామా నికి చెందిన వెయిట్‌లిఫ్టర్ వల్లూరు అజయ్ బాబు తండ్రి కి తగ్గ తనయుడుగా నిరూపించుకున్నాడు. గతంలో కామన్‌వెల్త్ దేశాల వెయిట్ లిఫ్టింగ్ పోటీల్లోనూ, ఆసియన్ గేమ్స్ వెయిట్ లిఫ్టింగ్ పోటీల్లోనూ పతకాలు సాధించి దేశానికి, రాష్ట్రానికి కీర్తి ప్రతిష్టలు తెచ్చిన కొండవెలగాడ గ్రామానికి చెందిన వల్లూరు శ్రీనివాసరావు కుమారుడు అజయ్‌బాబు తాజాగా ఫిజి దేశంలోని సువా నగరంలో జరుగుతున్న కామన్‌వెల్త్ దేశాల వెయిట్‌లిఫ్టింగ్ పోటీల్లో జూనియర్, సీనియర్ విభాగాల్లో రెండు బంగారు పతకాలు సాధించి దేశ కీర్తిని రెపరెప లాడించాడు. పతకాలు సాధించిన అజ్‌య్‌బాబును రాష్ట్ర వెయిట్ లిఫ్టింగ్ అసోసియేషన్, జిల్లా అసోసియేషన్ ప్రతినిధులు అభినందించారు.

# చట్టాలు, విద్య నైతిక విలువలపై అవగాహన



కొత్తవలస, సెప్టెంబర్ 19 ప్రభాతవార్త : విద్యార్థి దశ నుంచి చట్టాలు, విద్యపై అవగాహన కలిగి ఉండాలని ప్రొఫెసర్ ఆర్. వెంకటరావు అన్నారు. గురువారం కొత్తవలస వాగ్దేవి విద్యాసంస్థలలో చట్టాలు విద్య నైతిక విలువలపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఇండియా ఇంటర్నేషనల్ యూనివర్సిటీ ఆఫ్ లీగల్ ఎడ్యుకేషన్ అండ్ రీసెర్చ్ వైస్ చాన్సలర్ ఆర్.వెంకట్రావు వాగ్దేవి కళాశాలకు విచ్చేశారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ ప్రపంచ దేశాలలో యువత అధికంగా ఉన్న భారతదేశపు 2047కి విద్యా వైద్య వైజ్ఞానిక రంగాలలో అగ్రామిగా నిలవాలని ఇందులో యువ పాత్ర ఎంతో కీలకమైందన్నారు. ఐటి ఇంటే ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ కాదని ఇండియన్స్ టాలెంట్ అని ప్రపంచ దేశాలు గుర్తిస్తున్నాయని దీనిని యువత గ్రహించి మీలో ఉన్న నైపుణ్యాలను మెరుగుపరిచి, కష్టంతోనే విజయం వస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ కోటిని మహేశ్వరరావు, డైరెక్టర ప్రవీణ్‌కుమార్, ప్రిన్సిపాల్ కుమార్, లక్ష్మణరావు, ప్రసాదరావు పాల్గొన్నారు.

# ప్రతి రైతు పంట వివరాలను ఈకేవైసీ చేసుకోవాలి



గజపతినగరం, సెప్టెంబరు 19 ప్రభాతవార్త : పంటలు సాగుచేస్తున్న ప్రతి రైతు తమ వివరాలను ఈ నెల 21వ తేదీలోగా ఈ-కెవైసి చేసుకోవాలని వ్యవసాయ శాఖ సహాయ సంచాలకుడు కె.మహారాజన్ సూచించారు. ఆయన గురువారం తన కార్యాలయంలో విలేకర్లతో మాట్లాడారు ప్రతి రైతు తమ పంట వివరాలను ఈ -పంట నమోదుచేసుకోవడంతో పాటు ఈ-కెవైసి కూడా చేసుకోవాలని అన్నారు. ఆయా గ్రామాల్లోని రైతు సేవా కేంద్రాలకు వెళ్లి ఓటిపి ద్వారా గాని, వేలిముద్రల ద్వారా గాని ఈ-కెవైసి చేసుకోవాలని సూచించారు. ఈ-కేవైసి చేసుకున్న వారికి మాత్రమే ప్రభుత్వ రాయితీలు పొందేందుకు అవకాశం ఉంటుందని ఆయన స్పష్టం చేశారు. పంటల భీమా , ధాన్యం కొనుగోలు, ప్రకృతి వైపరీత్యాల వల్ల పంట నష్టం జరిగిన సందర్భాల్లో రాయితీలు పొందేందుకు అవకాశం ఉంటుందని అన్నారు. ప్రతి రైతు ఈ విషయాన్ని గమనించాలని అన్నారు.

# ఘనంగా మాజీ ఎమ్మెల్యే బడ్డుకొండ జన్మదిన వేడుకలు



నెల్లిమర్ల, సెప్టెంబరు 19 ప్రభాతవార్త : మాజీ ఎంఎల్ఏ బడ్డుకొండ అప్పలనాయుడు జన్మదిన వేడుకలను ఆ పార్టీ నాయకులు ప్రసిద్ధ పుణ్యక్షేత్రం రామతీర్థంలో ఘనంగా నిర్వహించారు. ఆ గ్రామంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పార్టీ నాయకులు భారీ కేక్‌ను కట్ చేసి వేడుకలను నిర్వహించారు. అంతకు ముందు దేవస్థానంలో సీతారాములను దర్శించుకుని ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జెడ్‌పిటిసి గదల సన్యాసినాయుడు, నగర పంచాయితీ సీనియర్ నాయకుడు చిక్కాల సాంబశివరావు, వైస్ చైర్మన్ సముద్రపు రామారావు,వైస్ ఎంపీపీలు పతివాడ సత్యనారాయణ, సారిక వైకుంఠంనాయుడు, రాష్ట్ర టూరిజం కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ రేగాన శ్రీనివాసరావు, సర్పంచ్‌లు కంచరాపు సూర్యకళ, అట్టాడ శ్రీనివాసరావు, పార్టీ నాయకులు పతివాడ అప్పారావు,మజ్జి గణేష్ తదితరులు పాల్గొన్నారు.

# ముచ్చర్లవలసలో నేడు గ్రామ సందర్శన

రామభద్రపురం, సెప్టెంబర్ 20 ప్రభాతవార్త : గ్రామ పంచాయతీలో నిర్వహించబోయే గ్రామ సందర్శన కార్యక్రమంలో శుక్రవారం ముచ్చర్లవలసలో జరుగుతుందని ప్రత్యేక అధికారి తెలిపారు. ఈ కార్యక్రమంలో వనమహోత్సవం కూడా జరుగుతుందన్నారు.

విజయనగరం పార్వతీపురం మన్యం
వార్త
25 Glorious years

# పండుగను తలిపించిన గణపతి నిమజ్జనాలు



చీపురుపల్లి, సెప్టెంబర్ 19 ప్రభాతవార్త : గణపతి నవరాత్రులు ముగిసిన అనంతరం చీపురుపల్లి పట్టణంలో నిర్వహిస్తున్న గణనాధుని నిమజ్జన ఊరేగింపులు పట్టణంలో పండుగ వాతావరణాన్ని తలపిస్తున్నాయి. వీధుల వారీగా ఏర్పాటు చేసిన బారీ వినాయక ఊరేగింపులతో పాటు పలు ప్రాంతాల నుంచి తీసుకొచ్చిన వివిధ కళారూపాలు ప్రదర్శనతో చీపురుపల్లి పట్టణంలో పండుగ వేడుక కనిపిస్తుంది. ప్రత్యేకించి కోలాటం, తప్పెటగుళ్ల, డిజె డ్యాన్స్‌లు కర్రసాములు, పులి వేషాలు, తదితర సాంస్కృతిక ప్రదర్శనతో జన సందోహం మద్య జరుగుతున్న వేడుకలు పండుగ వాతావరణాన్ని తలపిస్తున్నాయి. శ్రీశ్రీశ్రీ కనకమహలక్ష్మి పండుగ, నాగుల చవితి ఉత్సవాల మారిగానే గణనాదుని నిమజ్జన వేడుకల సంబరాలు జరగడం గమనార్హం. నిమజ్జన వేడుకల్లో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు గట్టి బందోబస్తు నిర్వహించారు.

# శుభ్రం చేసిన పెంట కుప్పలు..

## - వార్తా కథనానికి స్పందన



దత్తిరాజేరు, సెప్టెంబర్ 19 ప్రభాతవార్త : 'స్కూల్‌చట్టూ శుభ్రం పెంట కుప్పలు' అనే శీర్షిక వార్త కథనానికి స్పందించిన పంచాయతీ కార్యదర్శి ఈ మేరకు స్కూల్ చుట్టూ శుభ్రం చేయించారు. మండలంలోని వంగర ఎంపి యుపి స్కూల్ చుట్టూ పెంట కుప్పలను అధికారులు తీయించి పరిశుభ్రం చేశారు. పంచాయతీ కార్యదర్శి దగ్గరుండి పనులు చేయించారు. స్కూల్‌కి రావడానికి పిల్లలు రహదారి పరిశుభ్రం చేశారు. విద్యార్థులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా పనులు చేయించారని ఉపాధ్యాయులు హర్షం వ్యక్తం చేశారు.

# జిల్లా వైసీపీ నేతలతో మాజీ ముఖ్యమంత్రి సమావేశం



శృంగవరపుకోట, సెప్టెంబర్ 19 ప్రభాతవార్త : విజయవాడలోని వైసిసి కేంద్ర కార్యాలయంలో విజయనగరం జిల్లా వైసీపీ నేతలతో గురువారం మాజీ ముఖ్యమంత్రి వై.ఎస్ జగన్మోహన్‌రెడ్డి సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఎస్.కోట నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎస్.కోట నియోజకవర్గ వైసిపి పార్టీ స్థితిగతుల గురించి జగన్ ఆరా తీసినట్లు సమాచారం. పార్టీ బలోపేతానికి కృషి చేయాలని ప్రజలకు ఎప్పుడూ అందుబాటులో ఉండాలని ప్రజా సమస్యలపై పోరాడాలని కడుబండికు మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి సూచించినట్లు తెలిసింది. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ బొత్స సత్యనారాయణ, విజయనగరం మాజీ ఎంపి చంద్రశేఖర్, గజపతినగరం, విజయనగరం, బొబ్బిలి నియజకవర్గాలు మాజీ ఎమ్మెల్యే పాల్గొన్నారు.

# నేడు విద్యుత్‌కు అంతరాయం

పాచిపెంట, సెప్టెంబర్ 19 ప్రభాతవార్త : పాచిపెంట విద్యుత్ సబ్‌స్టేషన్ పరిధిలో గల విద్యుత్ స్తంభాలు లైన్లో ఆనుకుని ఉన్న చెట్టు కొమ్మలను శుక్రవారం ఉదయం తొలగించ నున్న నేపథ్యంలో సబ్‌స్టేషన్ పరిధిలోగల విద్యుత్ వినియోగదారులకు విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు డిఈ గోపాల్‌నాయుడు, ఏఈ సింహాచలం తెలిపారు. ఈ అంతరాయం విద్యుత్ వినియోగదారులు విద్యుత్ సిబ్బందితో సహకరించాల్సిందిగా వారు పేర్కొన్నారు.

# రాష్ట్రస్థాయి త్రోబాల్ పోటీలకు ఆశ్రమ పాఠశాల విద్యార్థి ఎంపిక



నెల్లిమర్ల,సెప్టెంబరు 19 ప్రభాతవార్త : విశాఖపట్నంలో ఈ నెల 21వ తేదీ నుంచి రెండు రోజుల పాటు జరుగునున్న రాష్ట్ర స్థాయి జూనియర్స్ త్రోబాల్ పోటీలకు స్థానిక ప్రభుత్వ గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాల విద్యార్థి కొండగొర్రి జాన్‌బాబు ఎంపిక యినట్లు ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కర్రి సూర్య నారాయణ తెలిపారు. సదరు విద్యార్థిని హెచ్.ఎం సూర్యనారాయణతో పాటు వ్యాయామ ఉపాధ్యాయుడు వి.రామచంద్రుడు బి.జయకర్ జాన్సన్,ఉపాధ్యాయులు అభినందించారు.

# డ్రగ్స్‌పై అవగాహన : ఎమ్మెల్యే



భోగాపురం, సెప్టెంబర్ 19 ప్రబాతవార్త : విజయనగరం పోలీస్ విభాగం, ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం కలిసి సంకల్పం పేరుతో ఒక ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమం డ్రగ్స్ వ్యతిరేక పోరాటానికి సంబందించినది, విద్యార్థులపై డ్రగ్స్ ప్రభావం పై అవగాహన పెంచుతూ మల్కేల్పే ఉద్దేశ్యంతో మిరాకిల్ ఎడ్యుకేషనల్ సొసైటీలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే లోకం నాగ మాధవి పాల్గొని ప్రసంగించారు. యువత రాబోయే భవిష్యత్ అని, డ్రగ్స్ వంటి మత్తపదార్థాలు దూరంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో విశాఖపట్నం రేంజ్ డిఐసి గోపినాద్‌శెట్టి, విజయనగరం ఎస్పీ వకుల్ జిందాల్ పాల్గొన్నారు.

# మొక్కలు నాటితే అంతా పచ్చదనమే..!



లక్కవరపుకోట, సెప్టెంబర్ 19 ప్రభాతవార్త : మానవ జీవితంలో వచ్చే పుట్టిన రోజు పండుగలు ఇలా అనిన ప్రత్యేక సందర్భాలలోను మొక్కలు నాటడం ద్వారా మన చుట్టూ పచ్చదనాన్ని పెంచవచ్చని గ్రీన్ ఎర్త్ ఆర్గనైజేషన్ (జియో) స్వచ్ఛంద సంస్థ నిర్వాహకులు రామకృష్ణ అన్నారు. గురువారం మండంలోని కళ్లెంపూడి పంచముఖి ఆంజనేయస్వామి ఆలయం కోనేరు గట్టు చుట్టూ ఇరవై ఐదు కొబ్బరి మొక్కలను జియో సంస్థ ఆద్వర్యంలో నాటారు. కోలా వెంకటరమణ వర్థంతి సందర్భంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు జియో వ్యవస్థాపకులు బి.రామకృష్ణ చెప్పారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి సందర్భంలోనూ మొక్కలు నాటడాన్ని పర్యావరణహిత సాంప్రదాయంగా పాటిద్దామన్నారు. గుడి, కోనేరు ఉన్న చోట 108 కొబ్బరి మొక్కలు వేయిస్తున్నామన్నారు. ఈ కారక్రమంలో కె.పుష్పరాణి, వాసవీ క్లబ్ వనితా ప్రాంతీయ ప్రాతీయ కార్యదర్శి వి.సుశీల, వార్డు సభ్యుడు, గుడిసె జోగారావు, తదితరులు పాల్గొన్నారు.

**పుర పరిపాలనా శాఖ**
**రాజాం పురపాలక సంఘము**
**బహిరంగ వేలం ప్రకటన**

రాజాం పురపాలక సంఘము పరిధిలో వివిధ విభాగముల నందు వున్న పాత ఇనుప సామాగ్రి, ప్లాస్టిక్, అల్యూమినియం ఎలక్ట్రికల్ సామగ్రి, పాడైన బోర్ వెల్ మెటీరియల్ మరియు న్యూస్ పేపర్ అట్టలు మొదలగు వాటికి ప్రతి కేజీకి ధరను నిర్ణయించుటకు తే 24.09.2024 దిన అనగా మంగళవారం ఉదయం 11:00 గం॥లకు పురపాలక సంఘ కార్యాలయ ఆవరణలో కమీషనరు వారిచే గాని లేదా వారి అనుమతి పొందిన వారిచే గాని బహిరంగ వేలం నిర్వహించబడును. సదరు బహిరంగ వేలంలో పాల్గొనదలచినవారు పూర్తి వివరముల కొరకు ఈ కార్యాలయపు పని వేళలలో సంప్రదించవలసినదిగా కోరడమైనది.

సం/- కమిషనరు
రాజాం పురపాలక సంఘము

## రాజాం-పాలకొండ రోడ్డులో తప్పిన ప్రమాదం



రాజాం, సెప్టెంబర్ 19 ప్రభాతవార్త : రాజాం నుంచి పాలకొండ రహదారి మార్గంలో ఉన్న కిమిడి వారి పెట్రోల్ బంకు సమీపంలో ఒక్కసారిగా బలమైన గాలి వీయడంతో ఆకస్మాత్తుగా రోడ్డుకు అడ్డంగా పొడవైన తాటి చెట్టు కింద పడడంతో స్థానికులు భయభ్రాంతులకు గురయ్యారు. చెట్టు పడే సమయంలో అటుగా వెళ్లే వాహనాలు రాకపోకలు సాగించకపోవడంతో పెను ప్రమాదం తప్పిందని స్థానికులు చెప్పారు. తక్షణమే పోలీసులు, జర్నలిస్టులు, స్థానికుల చొరవతో చెట్టును తొలగించి వాహన రాకపోకలకు అంతరాయం కలగకుండా చేశారు. ఈ విధంగా చేయడంతో స్థానికులు హర్షం వ్యక్తం చేశారు.

## విశాఖ ఎక్స్ ప్రెస్ లింగంపల్లి వరకు పొడిగించండి




ఇచ్ఛాపురం, సెప్టెంబర్ 19 ప్రభాతవార్త : భువనేశ్వర్-సికింద్రాబాద్ మధ్య నడుస్తున్న విశాఖ ఎక్స్‌ప్రెస్‌ను లింగంపల్లి వరకు పొడిగించాలని జెడ్‌ఆర్‌యుసిసి సభ్యులు కట్టా సూర్య ప్రకాశరావు కోరారు. ఈమేరకు ఈస్ట్‌కోస్ట్ రైల్వే ఖుర్దా డివిజన్ డివిజనల్ రైల్వే మేనేజర్ హెచ్ఎస్ గజ్వాతో తన కార్యాలయంలో కలిసి వినతిపత్రం అందజేశారు. బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి వి.కె.ప్రసాద్, రైల్ యూజర్స్ కమిటీ సభ్యులు దేవరాపల్లి గోపాలరావు, ఉల్లిరాజు, మందస రోడ్ రైల్ యూజర్ కమిటీ సభ్యులు డిఆర్ఎంతో కలిసిన వారిలో ఉన్నారు. రైల్వేస్టేషన్ పడమర వైపు ప్రవేశ ద్వారం ఏర్పాటు చేసి అభివృద్ధి చేయాలని, స్టేషన్‌లో ఇంటర్నల్ రోడ్లు అభివృద్ధి చేయాలని కోరారు. రత్తకన్న ఎల్‌సి గేటు వద్ద ఫ్లైఓవర్ బ్రిడ్జి నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వంతో సంయుక్త సమావేశం ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. పాతాళేశ్వరుడి గుడి జగనన్న కాలనీ రోడ్డులో అండర్ పాసెజ్ నిర్మిస్తామని ఫుట్‌ఓవర్ బ్రిడ్జిని రత్తకన్నవైపు పొడిగిస్తామని, 1, 2 ప్లాట్‌ఫారంల మధ్య కొత్త బ్రిడ్జి నిర్మాణం, లిఫ్ట్ సౌకర్యం కల్పిస్తామని హామీ ఇచ్చినట్లు చెప్పారు.

## వాకర్స్‌పై గుర్తు తెలియని వ్యక్తులు హల్‌చల్

ఆమదాలవలస, సెప్టెంబర్ 19 ప్రభాతవార్త : గురువారం ఉదయం ఆమదాలవలస నుంచి సరుబుజ్జిలి వైపు వెళ్తున్న వాకర్స్‌పై కొందరు గుర్తు తెలియని వ్యక్తులు రెండు బైకులపై వెనుక నుంచి వచ్చి తలమీద కొట్టుకుంటూ పోయారని వాకర్స్ ఆరోపించారు. రెండు బైకులపై ఐదుగురు వ్యక్తులు వచ్చి వెనుక నుంచి చాలా మందికి కొట్టుకుంటూ వెళ్లారని బాధితులు ఆరోపించారు. వెనుక నుంచి కొట్టడం వల్ల బాధితులు రోడ్డు మీద పడి అవాక్కయ్యా రని, ఎవరు కొడుతున్నారో ఎందుకు కొడుతున్నారో తెలియని పరిస్థితి వచ్చిందని ఆవేదన వ్యక్తం చేశారు. అదే రోడ్‌లో వెళ్తున్న ఆర్ఆర్ కాలనీకి చెందిన వ్యక్తికి వెనుక నుంచి కొట్టారని, కె.వి.రమణమూర్తి అనే వ్యక్తికి శ్రీవాణి స్కూల్ ఆవరణలో తల మీద కొట్టి వెళ్లిపోయారని, అలాగే రాధాకృష్ణపురం గ్రామం సమీపంలో మెట్ట త్రినాధరావుకు కొట్టి బైక్‌మీద ఐదుగురు వ్యక్తులు పారిపోయారని బాధితులు ఆరోపించారు. గుర్తు తెలియని వ్యక్తులు ఆమదాలవలస నుంచి వచ్చారని సమీపంలో ఉన్న సీసీ కెమెరాలను పరిశీలిస్తే ఆ వ్యక్తులు బయటపడతారని వెంటనే వారిని గుర్తించి మాకు న్యాయం చేయాలని బాధితులు కోరుతున్నారు. ఈ విషయంపై ఎస్సైకు ఫోన్ ద్వారా సమాచారం ఇచ్చామని, ఫిర్యాదు ఇవ్వనున్నట్లు బాధితులు తెలిపారు.

## ప్రసవ వేదనతో బాధ పడుతున్న ఆవుకు శస్త్ర చికిత్స



కోటబొమ్మాళి, సెప్టెంబర్ 19 ప్రభాతవార్త : పోలాకి మండలం ఈదులవలస గ్రామానికి చెందిన అంబటి నరసింహమూర్తి తొమ్మిది మాసాల నిండు చూడు ఆవు ప్రసవ వేదనతో ఇబ్బంది పడుతుండడంతో బుధవారం రాత్రి కోటబొమ్మాళి మండలం కురుడు పశువైద్యాధికారి డాక్టర్ లఖినేని కిరణ్‌కుమార్‌ను సంప్రదించి పశువైద్య సంచార వాహనం (1962) ద్వారా కోటబొమ్మాళి ప్రాంతీయ ఆసుపత్రికి రాత్రి సుమారు 6 గంటలకు తీసుకు వచ్చారు. డాక్టర్ కిరణ్ ఆవును పరిశీలించి దూడ పెద్దగా ఉందని, వెనుక కాళ్లు గర్భస్థ ముఖ ద్వారంలోకి వచ్చి ఉండిపోయాయని గమనించి రైతు అంగీకారం మేరకు శస్త్రచికిత్స నిర్వహించారు. శస్త్రచికిత్స చేస్తున్న తరుణంలో భారీగా వర్షం పడినా, కరెంట్ పోయినా మొబైల్స్ వెలుగుతో గొడుగులతో శస్త్రచికిత్స పూర్తి చేసి ఆవు కడుపు నుంచి సుమారు 40 కిలోల పైన బరువున్న మగ దూడను బయటకు తీశారు. తల్లిబిడ్డ క్షేమంగా ఉండడంతో రైతు డాక్టర్ కిరణ్‌కు అభినందనలు తెలిపారు.

## జిల్లేడు ద్రావణం తయారీ ఉపయోగాలపై అవగాహన



కొత్తూరు, సెప్టెంబర్ 19 ప్రభాతవార్త : కొత్తూరు మండలం లబ్బ యూనిట్ పరిధి లోని బాంద్రగూడలో ప్రకృతి వ్యవసాయ రైతులతో కలిసి గురువారం జిల్లేడు ద్రావణం తయారు చేసినట్లు యూనిట్ ఇన్‌చార్జ్ కె.గోవిందరావు స్థానిక విలేకర్లకు తెలియజేశారు. ప్రధానంగా జిల్లేడు ద్రావణం తయారీ విధానం, ప్రయోజనాలు గురించి రైతులకు వివరించారు. పంటల్లో పొటాష్ లోపాన్ని మరియు సూక్ష్మ పోషకాలు నివారణకు ఈ ద్రావణం మెరుగ్గా ఉపయోగపడుతుందని యూనిట్ ఇన్‌చార్జ్ గోవిందరావు తెలిపారు. డబ్బు ఖర్చు పెట్టి రసాయన ఎరువులు కొని వాడడం వలన భూమి శాశ్వత గుణాన్ని కోల్పోతుందని ఆయన సూచించారు. ప్రకృతి వ్యవసాయంలో మన చుట్టూ ఉండే వనరులతో ఎరువులు కషాయాలు తయారు చేసుకుని వాడడం వలన భూమిని కాపాడిన వాళ్లమవుతామని, అలాగే ప్రజల ఆరోగ్యాన్ని కాపాడిన వాళ్లం కూడా అవుతామని లబ్బ యూనిట్ ఇన్‌చార్జ్ కె.గోవిందరావు ప్రజలకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో లబ్బ మాజీ సర్పంచ్ ఎస్.సింహాచలం, ప్రకృతి వ్యవసాయ రైతులు ఐసిఆర్‌పి ఎస్.ఆనందరావు పాల్గొన్నారు.

## ఎయిడ్స్ వ్యాధిపై అవగాహన అవసరం



ఇచ్ఛాపురం, సెప్టెంబర్ 19 ప్రభాతవార్త : ఎయిడ్స్ వ్యాధిపై ప్రతి ఒక్కరికి అవగాహన అవసరమని కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ ఉప్పాడ కుమారి అన్నారు. కొఠారి పంచాయతీ పూర్ణా టకంలో చైల్డ్ ఫండ్ ఇండియా లింక్ వర్కర్స్ టీం ఆధ్వర్యంలో గ్రామస్థాయి సమావేశం జరిగింది. ఎయిడ్స్ వ్యాధిగ్రస్తుల పట్ల వివక్ష చూపకూడదని చెప్పారు. కార్యక్రమంలో ఎన్‌జిఒ ప్రతినిధి దున్న రవి, ఉప్పాడ దేవరాజు, రుక్మంగధర్, పుష్ప, ద్రౌపది, డిఆర్‌పి నాగభూషణరావు పాల్గొన్నారు. అనంతరం ప్రభుత్వ ఆసుపత్రి ఆవరణలో మెడికల్ ఆఫీసర్ డాక్టర్ దేవేంద్రరెడ్డి ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. భగవతి స్వేచ్ఛావతి ఆటో డ్రైవర్స్ యూనియన్ ప్రతినిధులతో హెల్త్ ఎడ్యుకేటర్ వై.రవికుమార్ హెచ్ఐవిపై అవగాహన కల్పించారు.

## కోటబొమ్మాళిలో విద్యుత్‌కు అంతరాయం

కోటబొమ్మాళి, సెప్టెంబర్ 19 ప్రభాతవార్త : కోటబొమ్మాళి విద్యుత్ సబ్‌స్టేషన్‌లో మరమ్మతులు నిర్వహించనున్నందున శుక్రవారం ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపి వేయబడుతుందని విద్యుత్‌శాఖ అధికారి జి.శంకరరావు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. సబ్‌స్టేషన్ పరిధిలో గల కొత్తపేట, కోటబొమ్మాళి, బంజీరుపేట, సీతన్నపేట, దుర్గంపేట తదితర గ్రామాలకు విద్యుత్ అంతరాయం కలుగుతుందని విద్యుత్ వినియోగదారులు గమనించి సహకరించాలని ఆయన కోరారు.

## జిల్లాలో బెంతు ఒరియా తెగ లేదు

### బెంతు ఒరియా తెగ కుల ధృవీకరణ పత్రాలతో ఉద్యోగం చేస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలి : రాష్ట్ర ఉపాధ్యక్షులు వాబ యోగి

జలుమూరు, సెప్టెంబర్ 19 ప్రభాతవార్త : దశాబ్ద కాలం నుంచి శ్రీకాకుళం జిల్లాలో ఉన్న ఆదివాసులకు ఈ రాజకీయ పార్టీలు అన్యాయం చేస్తున్నాయి. ఓట్లు కోసం ఆదివాసులకు తీవ్ర అన్యాయం చేస్తున్నాయి. శ్రీకాకుళం కలక్టరేట్ లో సుమారుగా 500 మంది పైగా దొంగ సర్టిఫి కేట్‌లతో ఉద్యోగాలు చేస్తున్న వారికి చర్యలు తీసుకోకుండా ప్రభుత్వమే అడ్డు ఉంటుందని వాబ యోగి అన్నారు. ఈ కూటమి ప్రభుత్వం ఆదివాసీలకు న్యాయం చేయాలని ఆలోచన ఉంటే తక్షణ నకిలీ ఉద్యోగులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. జిల్లా పర్యటనకు వస్తున్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఎన్నికల హామీ నిలబెట్టుకోవాలని తక్షణమే మెళియాపుట్టి కేంద్రంగా ఐటిడిఎ స్థాపించాలని వాబ యోగి కోరారు.

## రాత్రికి రాత్రే వెలుస్తున్న బడ్డీలు..

### - చోద్యం చూస్తున్న మున్సిపల్ అధికారులు



ఆమదాలవలస, సెప్టెంబర్ 19 ప్రభాతవార్త : మున్సిపాలిటీ జానడు జాగా కనిపిస్తే పాగా వేస్తున్నారు. పుర పాలక సంఘంలో ప్రధాన రహదారికి ఇరువైపులా ఖాళీ జాగా కనిపిస్తే వెంటనే రాత్రికి రాత్రే ఆక్రమణదారులు బడ్డీలు పెట్టి తెల్లవారి చూసే సరికి బడ్డీలు నెలకొల్పుతున్న ఆక్రమణదారులు ఆమదాలవలసలో ఉన్నారు. వైకాపా హయాంలో ఆ పార్టీ చోటా నాయకులు డబ్బులు దండుకుని మున్సిపాలిటీలో వారికి నచ్చిన వ్యక్తులకు ఖాళీ స్థలాలు ఇచ్చేవారని, కానీ ఎన్‌డిఎ కూటమి అభ్యర్థి కూన రవికుమార్ వచ్చిన తర్వాత ఆ అక్రమణదారులపై ఉక్కుపాదం మోపి కూరగాయల మార్కెట్ అనుసరించి ఉన్న ఐదు బడ్డీలను, చేపల మార్కెట్ రోడ్‌లో అక్రమంగా నెలకొల్పిన బడ్డీలను తొలగించారు. ఎవరైనా మున్సిపాలిటీలో ప్రభుత్వ స్థలాలను ఆక్రమిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఇటీవల కొద్ది రోజుల క్రిందట వన్‌వే జంక్షన్ సమీపంలో ఒక అక్రమణ బడ్డీ రాత్రికి రాత్రే నెలకొల్పారు. ఈ విషయం ఎవరికీ తెలియకుండా పగలు తెరవకుండా రాత్రి సమయంలో పలు రకాల న్యూడిల్స్ తయారు చేసి విక్రయిస్తున్నారు. ఈ బడ్డీ ఎవరిది అని ప్రశ్నిస్తే ఆ సంగతి మాకు తెలియదు మేము అద్దెకు ఉంటున్నామని న్యూడిల్స్ విక్రయించే యజమాని చెబుతున్నాడు. ఈ బడ్డీ వల్ల రైల్వే ప్రయాణీకులకు ఇబ్బందిగా ఉందని వెంటనే మున్సిపల్ అధికారులు ఆ బడ్డీని తొలగించాలని పలువురు పట్టణవాసులు కోరుతున్నారు. ఈ విషయంపై మున్సిపల్ టీపీఎస్ హెచ్‌వి సత్యనారాయణను వివరణ కోరగా నేను సెలవులో ఉన్నానని వచ్చిన వెంటనే ఆ బడ్డీని తొలగిస్తామని అన్నారు.

### ఉప ఖజానా శాఖాధికారికి

## యుటిఎఫ్ కొత్తూరు మండల శాఖ వినతిపత్రం



కొత్తూరు, సెప్టెంబర్ 19 ప్రభాతవార్త : కొత్తూరు మండలంలోని ఉపాధ్యాయులు తమ వ్యక్తిగత అవసరాల నిమిత్తం తమ ప్రాన్ ఖాతా నుంచి తాము పొదుపు చేసిన మొత్తంలో పార్షియల్ విత్‌డ్రాకు గత నెల 27వ తేదీన ధరఖాస్తు చేసుకున్నా నేటికీ 20 రోజులు దాటి పోతున్న సబ్ ట్రెజరీ ఏ విధమైన నిర్ణయం తీసుకోలేదని గురువారం యూటిఎఫ్ కొత్తూరు మండల శాఖ స్థానిక విలేకర్లకు తీవ్రమైన ఆర్థిక, మానసిక వేదన కలుగుతుందని ప్రకటనలో తెలిపింది. జాప్యం వలన ఉపాధ్యాయులకు తీవ్రమైన ఆర్థిక, మానసిక వేదన కలుగుతుందని ప్రకటనలో పేర్కొన్నారు. సబ్‌ట్రెజరీ తక్షణమే పరిశీలించి తగు చర్యలు తీసుకోవల్సిందిగా యూటిఎఫ్ కొత్తూరు మండల శాఖ ఈ సందర్భంగా కోరింది. అనంతరం జిల్లా కార్యదర్శి బోడ శ్రీను ఆధ్వర్యంలో కొత్తూరు ఉప ఖజనాధికారికి యుటిఎఫ్ కొత్తూరు టీం సభ్యులు వినతిపత్రం అందజేశారు. సమస్యను వారం రోజుల్లో పరిష్కరించకపోతే యుటిఎఫ్ కొత్తూరుశాఖ తరపున సబ్ ట్రెజరీ ముందు నిరసన తెలియజేస్తామన్నారు. కార్యక్రమంలో కొత్తూరు మండల యుటిఎఫ్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు అవలంగి శోభన్‌బాబు, కరకవలస విజయ్‌కుమార్ ఆర్థిక కార్యదర్శి వీరభద్రరావు, దినేష్, కృష్ణ, బాలకృష్ణ, రాంబాబులతో పాటు పలువురు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## నేడు మంచినీటి సరఫరాకు అంతరాయం

### - ప్రజలు సహకరించాలని కోరిన కమిషనర్

రాజాం, సెప్టెంబర్ 19 ప్రభాతవార్త : రేగిడి సమీపంలో ఉన్న నాగావళి నది సమీపంలో ప్రధాన పంపు హౌస్ దగ్గర తుపాన్ ప్రభావంతో పిడుగు పడి విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ పేలిపోవడంతో విద్యుత్ అంతరాయం ఏర్పడింది. ఈ విధంగా జరగడంతో నీటిని పంపింగ్ చేయడానికి కుదరకపోవడంతో నేడు మంచినీటి సరఫరాకు అంతరాయం వాటిల్లుతుందని కమిషనర్ జె.రామప్పలనాయుడు తెలిపారు. ఈ విషయాన్ని పురపాలక ప్రజలు గమనించి సహకరించాలని కోరారు.

## రూ.38.001ల ధర పలికిన స్టేట్ బ్యాంక్ వీధి గణేష్ లడ్డు



కంచిలి, సెప్టెంబర్ 19 ప్రభాతవార్త : స్థానిక స్టేట్‌బ్యాంక్ ఎదురుగా ఏర్పాటు చేసిన గణేష్ నవరాత్రుల ఉత్స వాల్లో భాగంగా బుధవారం సాయంత్రం జరిగిన ఊరేగింపు లడ్డు వేలం పాటలో రూ.38,001లకు గ్రామానికి చెందిన బికారి చంద్ రత్తో దక్కించుకున్నారు. గత సంవత్సరం కన్నా ఎక్కువ రావడంతో కమిటీ సభ్యులు ఆనందం వ్యకం చేస్తున్నారు.

## తెల్లదోమకు నివారణ చర్యలు పాటించాలి



కోటబొమ్మాళి, సెప్టెంబర్ 19 ప్రభాతవార్త : ప్రస్తుతం ఖరీఫులో సాగు చేస్తున్న వరి సాగుకు తెల్లదోమ ఎక్కువగా ఉందని దీని నివారణకు ఎసిఫేట్ మందును ఒక లీటర్ నీటిలో ఒక గ్రాము చొప్పున కలిపి పిచికారి చేయాలని రైతు శిక్షణ కేంద్రం సహాయ సంచాలకులు కె.కృష్ణా రావు తెలిపారు. మండలం తిలారు గ్రామ రైతు సేవా కేంద్రంలో వ్యవసాయ సాంకేతిక యాజ మాన్య సంస్థ ఆధ్వర్యంలో వరిపైరులో సస్యరక్షణ చర్యలపై రైతులకు గురువారం శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టెక్కలి వ్యవసాయ సహాయ సంచాలకులు బి.వి.తిరుమలరావు, మాజీ ఎంపీపీ తర్ర రామకృష్ణ, నారాయణవలస మాజీ సర్పంచ్ జి.రఘునాధ్, మండల వ్యవసాయాధికారి ఎస్.గోవిందరావు, వీఏఏ ఎం.మాధవి, రైతులు పాల్గొన్నారు.

### 20, 21 తేదీల్లో గుల్ల సీతారాంపురంలో

## జెడ్పీహెచ్ఎస్‌లో క్రీడల పోటీలు : హెచ్ ఎం



సంతకవిటి, సెప్టెంబర్ 19 ప్రభాతవార్త : మండలంలో గుల్ల సీతారాంపురం జెడ్పీ హైస్కూల్‌లో ఈ నెల 20, 21 తేదీల్లో క్రీడల పదోటీలు నిర్వహించడం జరుగుతుంది. 20వ తేదీన బాలికలకు, 21వ తేదీన బాలురుకు నిర్వహించడం జరుగుతుందని ఇది రాజాం నియోజకవర్గ పరిధిలోని మండలాల క్రీడలు జరుగునని పాఠశాల హెచ్ఎం వి.రాజ్యలక్ష్మి, సర్పంచ్, పీడీ చెప్పడం జరిగింది. గురువారం పాఠశాల మైదానం శుభ్రం చేసి ఆటలకు సంబంధించిన లైన్లు వేయడం జరిగింది.

### విభిన్న ప్రతిభావంతుల స్వాభిమాన్

## ప్రత్యేక గ్రీవెన్స్ తాత్కాలికంగా వాయిదా

### - జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్

శ్రీకాకుళం, సెప్టెంబర్ 19, ప్రభాత వార్త : ఈ నెల సెప్టెంబర్ 20వ తేదీ, శుక్రవారం జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో జరగనున్న విభిన్న ప్రతిభావంతుల ప్రత్యేక గ్రీవెన్స్ స్వాభిమాన్ కార్యక్రమం కొన్ని కారణాల వలన నాలుగవ శుక్రవారం 27వ తేదీన జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో ఉదయం 10 గంటల నుండి 12 గంటల వరకు వినతుల స్వీకరణ జరుగునని, ఈ తాత్కాలిక వాయిదాను (తేదీ మార్పును) విభిన్న ప్రతిభావంతులు గమనించాలని జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ పేర్కొన్నారు.

## ఉపముఖ్యమంత్రిని కలిసిన ఎమ్మెల్యే ఎంజీఆర్



పాతపట్నం, సెప్టెంబర్ 19, ప్రభాత వార్త : రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్‌ని విజయవాడ సికే కన్వెన్షన్‌లో పాతపట్నం నియోజకవర్గం శాసనసభ్యులు మామిడి గోవిందరావు మర్యాద పూర్వకంగా కలిశారు. నియోజక వర్గంలోని పలు అంశాలను వివరించారు.

శ్రీకాకుళం వార్త



## ముఖ్యమంత్రి పర్యటన రద్దు



శ్రీకాకుళం, సెప్టెంబర్ 19, ప్రభాత వార్త ప్రతినిధి : ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు శుక్రవారం ఇచ్ఛాపురం నియోజకవర్గం కవిటి మండలం రాజపురంలో నిర్వహించాల్సిన పర్యటన రద్దు అయ్యింది. వాతావరణం అనుకూలించని కారణంగా పర్యటన రద్దు చేశారు.

## దీపావళి నుంచి ఉచిత గ్యాస్ పంపిణీ

### - సంక్షేమ పథకాలన్నీ అందజేస్తాం - రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు
### - పాల్గొన్న ఎమ్మెల్యే గొండు శంకర్



శ్రీకాకుళం, సెప్టెంబర్ 19, ప్రభాత వార్త : కూటమి ప్రభుత్వం అధికారం లోకి వచ్చి 100 రోజులైన సంద ర్భంగా ఏపీ సీఎం చంద్రబాబు మంగళగిరిలోని సీకే కన్వెన్షన్ లో ఎమ్మెల్యేలతో సమావేశం నిర్వహిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు ఉచిత గ్యాస్ ను దీపావళికి అందిస్తామని చెప్పారు. సంక్షేమ పథకాలన్నీ ఒకదాని తర్వాత ఒకటి అమలు చేస్తామని వెల్లడిం చారు. ఇవాళ మంత్రివర్గ సమావేశంలో చాలా సమస్యల పరిష్కారానికి శ్రీకారం చుట్టామని తెలిపారు. వరద బాధితులందరికీ సాయం అందించడమే ప్రభుత్వ లక్ష్యమని చంద్రబాబు స్పష్టం చేశారు. తప్పులు చేసిన వారిని వదిలిపెట్టే ప్రసక్తేలేదని హెచ్చరించారు. తప్పిదాలకు పాల్పడిన వారిని చట్ట ప్రకారం శిక్షిస్తామని పేర్కొ న్నారు. చట్టాన్ని పరిరక్షించడానికి వ్యవస్థలు ఉన్నాయని, చట్టాన్ని ఎవరూ చేతుల్లోకి తీసుకోవద్దని అన్నారు. కూటమి పార్టీల గురించి చెబుతూ, ప్రస్తుతం ఉన్న సమన్వయమే భవిష్యత్తులోనూ మూడు పార్టీల మధ్య ఉంటుందని చంద్రబాబు ధీమా వ్యక్తం చేశారు. అభిప్రాయభేదాలు లేకుండా ముందుకు సాగాలని టీడీపీ, జనసేన, బీజేపీ ఎమ్మెల్యేలకు పిలుపునిచ్చారు. సుదీర్ఘకాలం ఒకే ప్రభుత్వం ఉంటేనే రాష్ట్రాభివృద్ధి సాధ్యమని స్పష్టం చేశారు. వైసీపీ నేతలు నిత్యం విష ప్రచారం చేస్తూనే ఉన్నారని, మనం ఏం చేస్తున్నామో ప్రజలకు తెలియాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడ్డారు. ఎల్లుండి నుంచి ఆరు రోజుల పాటు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ అభివృద్ధి పనుల గురించి ప్రజలకు తెలియజెప్పాలని కూటమి ఎమ్మెల్యేలకు సీఎం చంద్రబాబు సూచించారు.

## సైబర్ నేరాలు పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి




ఆమదాలవలస, సెప్టెంబర్ 19 ప్రభాతవార్త : సైబర్ నేరాలు పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మున్సిపల్ సీఓ కె.వినోద్ అన్నారు. మున్సిపాలిటీలో ఐదవ వార్డు అక్కివరంలో యూనియన్ బ్యాంక్ వారి సౌజన్యంతో ఎస్ఎస్‌టి వారి ఆధ్వర్యంలో ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో వినోద్ మాట్లాడుతూ సైబర్ నేరాలు జరిగేటప్పుడు 1930 టోల్‌ఫ్రీ నెంబర్‌కు కాల్ చేయాలని అన్నారు. పిఎంజెజెవై, పీఎంఎస్‌బివై ఇన్సూరెన్స్ కోసం బ్యాంక్ ఇంటిగ్రేటెడ్ అంబుడ్స్‌మెన్ ఫోన్ చేసి ఫిర్యాదు చేయాలని అన్నారు. బ్యాంకుల యొక్క లావాదేవీలపై ప్రజలు తెలుసుకోవాలని కోరారు. అలాగే ఏటీఎం కార్డు వల్ల కలిగే లాభాలను, క్రెడిట్ కార్డు వల్ల కలిగే లాభాలను ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో ఆర్‌పి లక్ష్మి కామేశ్వరి, జయలక్ష్మి, సిఎఫ్ఎల్ సిహెచ్ వెంకటేష్ (చిన్నూ) రామారావు, ఐకెపి సిబ్బంది పాల్గొన్నారు.

### ఉండవల్లి నివాసంలో

## నారా లోకేష్ బాబును కలసిన ఎమ్మెల్యే ఎంజీఆర్

### పాతపట్నం అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించాలని వినతి
### రాష్టంలోనే మొదటి ఉచిత డిఎస్సీ కోచింగ్ సెంటర్‌ను సొంత నిధులతో ఏర్పాటు చేసినందుకు ఎమ్మెల్యేకు అభినందనలు తెలిపిన లోకేష్ బాబు



పాతపట్నం, సెప్టెంబర్ 19, ప్రభాత వార్త : నియోజకవర్గం అభివృద్ధి పై ప్రత్యేక దృష్టి సారించాలని రాష్ట్ర విద్యా శాఖా మంత్రివర్యులు శ్రీ నారా లోకేష్ బాబును విన్నవించిన ఎమ్మెల్యే మామిడి గోవిందరావు గురువారం ఉండవల్లి నివాసంలో మంత్రి లోకేష్ బాబును కలసిన ఎమ్మెల్యే నియోజక వర్గం అభివృద్ధిపై చర్చించిన అనంతరం రాష్ట్రంలోనే మొట్టమొదటి ఉచిత మెగా డిఎస్సీ కోచింగ్ సెంటర్‌ను సొంత నిధులతో పాతపట్నం నియోజకవర్గ కేంద్రంలో ఏర్పాటు చేసినందుకు ఎమ్మెల్యేను అభినందించారు. నియోజకవర్గ సర్వతో ముఖా భివృద్ధికి తన వంతు సంపూర్ణ సహకారం ఉంటుందని లోకేష్ బాబు భరోసా ఇచ్చినట్లు ఎమ్మెల్యే తెలిపారు.

## స్వచ్ఛధా హి సేవా కార్యక్రమంలో భాగంగా ఢిల్లీలోని పౌర విమానయాన శాఖ కార్యాలయం ఆవరణలో మొక్కలు నాటిన మంత్రి



శ్రీకాకుళం, సెప్టెంబర్ 19, ప్రభాత వార్త : స్వచ్ఛధా హి సేవా కార్యక్రమంలో భాగంగా గురువారం ఢిల్లీలోని పౌర విమానయాన శాఖ కార్యాలయం ఆవరణలో కేంద్ర పౌర విమానయాన శాఖామంత్రి కింజరాపు రామ్మోహన్‌నాయుడు మొక్కలు నాటారు. 'అమ్మ పేరుతో ఒక మొక్క' అనే పేరుతో పెద్ద ఎత్తున మొక్కలు నాటే కార్యక్రమానికి శ్రీకారం చుట్టడంతో పాటు కార్యాలయ పరిసరాలు పరిశుభ్రతను పరిశీలించారు. ప్రాణవాయువుతోపాటు అన్ని జీవాలకు ఆధారమైన మొక్కలను పెంచుదామని, పర్యావరణాన్ని పరిరక్షించుకుందామని మంత్రి పిలుపునిచ్చారు.

20-9pg10fV.qxd OK:20-9pg10fV.qxd 1/1/02 7:19 AM Page 1



# వాణిజ్యం

## ఐపిఒకు ఓస్వాల్ పంప్స్

**ముంబయి, సెప్టెంబరు 19:** ఓస్వాల్ పంప్స్ కంపెనీ వెయ్యి కోట్లకు ఐపిఒ జారీ చేసేందుకు సిద్ధం అవుతోంది. ఆఫర్ ఫర్ సేల్‌తో పాటు మొత్తం 1.13 కోట్ల ఈక్విటీ షేర్లను ఐపిఒకు కేటాయిస్తున్నట్లు కంపెనీ ప్రమోటర్ వివేక్‌గుప్తా తెలిపారు. హర్యానా కేంద్రంగా ఉన్న ఈ కంపెనీ సోలార్ పవర్ గ్రిడ్ కనెక్ట్ పంపులను తయారు చేస్తోంది. సెబి వద్ద డిఆర్‌హెచ్‌పి ఇప్పటికే దాఖలు చేసింది. తాజా ఈక్విటీతోను, ఆఫర్ ఫర్ సేల్‌లో కూడా ఐపిఒకు వస్తోంది. ప్రమోటర్‌ను తన వాటాలోని కొంత మొత్తం కూడా విక్రయించేందుకు నిర్ణయించింది. కొన్ని కీలక రంగాల్లో విస్తరణకుగాను ఈ ఐపిఒ నిధులను వెచ్చించనున్నట్లు తెలిపింది. అలాగే హర్యానాలోని కర్నాల్‌లో కొత్త ఉత్పత్తి యూనిట్లను ప్రారంభిస్తోంది. రుణాల చెల్లింపుకు కొంతమొత్తం పోను, కంపెనీ బ్యాలెన్స్‌షీట్‌ను పటిష్టం చేసేందుకుగాను ఈ నిధులు వినియోగిస్తుంది. వీటితోపాటు కార్పొరేట్ అవసరాలకు కూడా వెచ్చిస్తామని ప్రమోటర్ తెలిపారు. ఓస్వాల్‌పంప్స్‌కు పటిష్టమైన రాబడుల వృద్ధి ఉంది. కంపెనీ రాబడులు 758.6 కోట్లవరకూ ఉన్నాయి. వార్షికపద్ధతిలో 97శాతం వృద్ధి ఉన్నట్లు చెపుతోంది. ఈ ఏడాది రెట్టింపు రాబడులు సాధిఆంచే లక్ష్యం ఉందని కంపెనీ వివరించింది. నికర లాభం కూడా 97.7కోట్ల వరకూ ఉంది. పన్నుల చెల్లిం పులకు ముందు లాభాలు 150.1 కోట్లుగా ఉన్నాయి. కంపెనీ నుంచి ఉద్యోగులు వెళ్లిపోవడం కూడా చాలా తక్కువగానే ఉంది. 1851 మంది పనిచేస్తున్నట్లు వివరించింది. పిఎం కుసుమ్ స్కీమ్ కింద ఓస్వాల్‌పంప్స్ 26,270 టర్న్‌కీ సోలార్ వ్యవస్థలకు ఆర్డర్లు సాధించింది. రాజస్థాన్, యుపి, మహారాష్ట్రల్లో ఈ ప్రాజెక్టులున్నాయి. కంపెనీ ఐపిఒకు ఐఐఎఫ్ఎల్ సెక్యూరిటీస్, యాక్సిస్ కేపిటల్, సిఎల్ఎస్ఎ ఇండియా, జెఎం ఫైనాన్షియల్, నువామా వెల్త్‌మేనేజ్‌మెంట్ సంస్థలు లీడ్ సంస్థలుగా వ్యవహరిస్తున్నాయి.




## లాభాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

**ముంబయి, సెప్టెంబరు 19:** ఈక్విటీ మార్కెట్లు గురువారం భారీ లాభాలతో ప్రారంభం అయ్యాయి. అమెరికా ఫెడ్‌రిజర్వు 50 బేసిస్ పాయింట్ల మేర వడ్డీరేట్లను తగ్గిస్తున్నట్లు ప్రకటించడంతో మార్కెట్లు జోరందుకున్నాయి. ప్రారం భంలోనే నిఫ్టీ, సెన్సెక్స్ తాజా గరిష్టాలను తాకాయి. ఉదయం 9.30 గంటల సమయంలో సెన్సెక్స్ 661 పాయింట్లు పెరిగి 83,773.61 పాయింట్ల వద్ద కొనసాగింది. 236.57 పాయింట్ల వద్ద స్థిరపడింది. నిఫ్టీ కూడా 38.25 పాయింట్లు పెరిగి 25,415.80 వద్ద ట్రేడింగ్ సాగించింది. డాలరుతో పోలిస్తే రూపాయి మారకం విలువ 83.69 వద్ద ప్రారంభం అయింది. సెన్సెక్స్ 30 సూచీల్లో ఎన్టీపీసీ యాక్సిస్ బ్యాంకు, టాటామోటార్స్, టెక్ మహీంద్రా, టిసిఎస్, ఇన్ఫోసిస్, హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు, కోటక్ మహీంద్రా, ఇండస్ ఇండ్ బ్యాంక్ భారతీ ఎయిర్‌టెల్, టైటాన్, ఎస్‌బిఐ, బజాజ్‌ఫిన్ సర్వ్, సన్‌ఫార్మా, ఐసిసిఐ బ్యాంకు, టాటా స్టీల్, ఏసియన్ పెయింట్స్, పవర్‌గ్రిడ్ రిలయన్స్ షేర్లు లాభాల్లో కొనసాగుతున్నాయి. సెన్సెక్స్30లో మొత్తం 29 స్టాక్‌లు లాభాల్లో ట్రేడ్ అవుతున్నాయి. బజాజ్ ఫిన్‌సర్వ్ మాత్రం స్వల్పనష్టంతో ట్రేడ్ అయింది. అంతర్జాతీయ మార్కెట్లలో బ్రెంట్ ముడి చమురు ధర బ్యారెల్‌కు 74.39 వద్ద ట్రేడ్ అవుతోంది. బంగారం ఔన్స్ ఒక్కంటికి 2615 డాలర్లవద్ద కొనసాగుతోంది. అమెరికా మార్కెట్లు బుధవారం నష్టాల్లో ముగిసాయి. ఆసియా పసిఫిక్ సూచీలు లాభాల్లో కొనసాగుతున్నాయి. విదేశీ సంస్థాగత ఇన్వెస్టర్లు బుధవారంనికరంగా 1154 కోట్ల విలువైన షేర్లను కొనుగోలు చేసారు. అలాగే దేశీయ సంస్థాగత మదుపర్లు నికరంగా 152 కోట్ల షేర్లను కొనుగోలు చేసారు.



## 50 బేసిస్ పాయింట్లు తగ్గించిన ఫెడ్ రిజర్వ్

**వాషింగ్టన్, సెప్టెంబరు 19:** అమెరికా కేంద్ర బ్యాంకు ఫెడరల్ రిజర్వు ఆర్థికవేత్తలను విస్మయానికి గురిచేస్తూ 50 బేసిస్ పాయింట్ల రేట్‌కట్‌ను ప్రకటించింది. 2020 తర్వాత మొట్టమొదటిసారి వడ్డీరేట్లను తగ్గించింది. 25 బేసిస్ పాయింట్లు తగ్గిస్తుందని అందరూ అంచనా వేసారు. 2024 పాలసీ రేట్లలోకూడా 25 బేసిస్ పాయింట్లు మాత్రమే తగ్గిస్తుందని భావించారు. అయితే ఎఫ్ఓఎంసి కమిటీ ఛైర్మన్ జెరోమ్ పావెల్ ద్రవ్యోల్బణ రేటు రెండు శాతంగా కొనసాగుతుందని అంచనా వేసారు. తాజా పాలసీలో ఎఫ్ఓఎంసి ద్రవ్యోల్బణం పెరిగే అవకాశాలు మెండు గా ఉన్నందున ఈ తరుణంలో వడ్డీరేట్లు పెంచడం సరికాదని భావించింది. ఫెడరల్ పండ్స్ రేట్‌ను అరశాతం తగ్గించి 4.3/4నుంచి ఐదుశాతానికి చేర్చింది. అయితే ద్రవ్యోల్బణం రానురానుతగ్గుతూ రెండు శాతానికి చేరుకుంటున్నదని, ఉపాధి కల్ప, ద్రవ్యోల్బణ లక్ష్యాలు స్థిరపడితే బ్యాంకు బ్యాలెన్స్‌షీట్ పటిష్టం అవుతుందని అంచనా వేసింది. అయితే ప్రస్తుత దేశ ఆర్థిక పరిస్థితి అనిశ్చితంగా ఉంది. వినియోగ రంగ ధరల పరంగా చూస్తే ద్రవ్యోల్బణం కమిటీ అంచనావేసిన రెండుశాతం లక్ష్యాల్లో ఉంది. ఎఫ్ఒ ఎంసి కమిటీలో జెరోమ్ పావెల్, జాన్ సి విలియమ్స్ వైస్‌ఛైర్మన్, థామస్ ఎల్ బార్కిన్, మైఖేల్ ఎస్ బార్, రాఫెల్ బోస్టిక్ లిసా డి కూక్, మేరిసిడేలీ, బెత్‌ఎం హామ్మక్, ఫిలిప్ ఎన్ జెఫర్సన్, ఆడ్రియానా డి కుగ్లర్, క్రిస్ట ఫర్ జె వాలర్‌లు మెజార్టీశాతం తగ్గించేందుకే ఆసక్తి చూపించారు. ఒకేఒక్కసభ్యుడు మైఖేల్‌డబ్ల్యుబౌమాన్ మాత్రం రేట్ల తగ్గింపును వ్యతిరేకించారు. కేవలం 25బేసిస్ పాయింట్ల తగ్గింపునకే మొగ్గుచూపించారు.




## రూ.10వేల కోట్లతో ఎన్టీపీసీ గ్రీన్ ఎనర్జీ ఐపిఒ

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 19:** ప్రభుత్వరంగంలోని ఎన్టీపీసీ గ్రీన్ ఎనర్జీ సెబీ వద్ద ఐపిఒకు దరఖాస్తులు చేసింది. పది వేల కోట్లకు ఐపిఒ జారీ చేసేందుకు ఇప్పటికే డిఆర్‌హెచ్‌పిని దాఖలు చేసింది. తాజా ఈక్విటీ షేర్లను ఆఫర్ ఫర్ సేల్ వంటివి లేకుండానే జారీ చేసేందుకు నిర్ణయించింది. ప్రస్తుత వాటాదారు లకు వారి వాటాలను విక్రయించుకునే వీలులేకుండా కేవలం కొత్తషేర్లకు మాత్రమే ఐపిఒ జారీచేస్తోంది. ఐపిఒ ద్వారా వచ్చిన నిధులన్నింటినీ కంపెనీ విస్తరణకు వినియోగిస్తుంది. ఈ నిధులు కూడా కొత్త షేర్ల జారీ ద్వారానే సమీకరిస్తున్నట్లు కంపెనీ ప్రకటించింది. ఈ పది వేల కోట్ల మొత్తంలో 7500 కోట్లు రుణ బకాయిలు, అనుబంధ సంస్థలకు ఉన్న బకాయిలను చెల్లిస్తుంది. అలాగే ఎన్టీపీసి పునరుత్పత్తి ఇంధన విభాగానికి పెట్టుబడు లుగా వినియోగిస్తుంది. మిగిలిన నిధులను సాధారణ కార్పొరేట్ ప్రయోజనాలకు వినియోగిస్తామని కంపెనీ ప్రకటించింది. భారత్‌స్టాక్ మార్కెట్ పబ్లిక్ లిస్టింగ్స్ తో హోరెత్తుతున్న తరుణంలో ఎన్టీపీసీ లిస్టింగ్‌కు వచినచంది. సుమారు 60 మెయిన్ బోర్డు కంపెనీలు ఐపిఒలు జారీ చేసాయి. ఎన్టీపీసీ గ్రీన్‌ఎనర్జీ ప్రవేశం కూడా దేశవిదేశీ ఇన్వెస్టర్లను ఆకర్షించే ప్లాన్ తోనే జారీ చేస్తోంది. మహారత్న ప్రభుత్వ రంగ సంస్థ అయిన ఎన్టీపీసీ బహుళ రాష్ట్రాల్లో పని చేస్తోంది. ఎన్టీపీసీ గ్రీన్ ఎనర్జీ 3071 మెగావాట్ల సోలార్ విద్యుత్ సామర్థ్యంతోను, 100 మెగావాట్ల పవన విద్యుత్ ప్రాజెక్టులతోను ఉంది. ఆరురాష్ట్రాల పరిధిలో విస్తరించింది. 2032 నాటికి 60 గిగావాట్ల పునరుత్పత్తి విద్యుత్ సాధించే లక్ష్యంతో కంపెనీ కొనసాగుతోంది. ప్రస్తుతం కంపెనీ 3.5 గిగావాట్ల సామర్థ్యంతో ఉంది. మరో 28 గిగావాట్ల ప్రాజెక్టులు వివిధ దశల్లో ఉన్నాయి.




## టెల్కోలకు షాక్ ఇచ్చిన సుప్రీం నిర్ణయం

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 19:** స్థూల రాబడుల సర్దుబాటు వ్యవస్థ బకాయిలపై సుప్రీం నిర్ణయాన్ని పునర్విచారించాలంటూ టెలికాం కంపెనీలు దాఖలుచేసిన పిటిషన్‌ను సుప్రీంకోర్టు గురువారం తిరస్కరించింది వొడాఫోన్ ఐడియా, భారతి ఎయిర్‌టెల్ ఇతర కంపెనీలు 2019లో అత్యున్నత న్యాయస్థానం ఇచ్చిన ఆదేశాలపై గత ఏడాది క్యూరేటివ్ పిటిషన్ దాఖలు చేసాయి. దీనిపై ఓపెన్‌కోర్టులో నిర్ణయం ప్రకటించాలని విజ్ఞప్తి చేసాయి. టెలికాం డిపార్టుమెంట్ అంటే డిఒటి ఎజిఆర్ బకాయిల గణనలో భారీ తప్పిదం ఉందని కంపెనీలు వాదిస్తున్నాయి. తమ పిటిషన్‌ను ఓపెన్ కోర్టులో విచారించాలని ఎయిర్‌టెల్, ఒడాఫోన్ గతేడాది కోర్టును కోరిన సంగతి తెలిసిందే. ఈ ఎజిఆర్ ఛార్జీలు ప్రభుత్వం కంపెనీలు



ఆదాయం పంచుకునే విధానంలో ఉన్నాయని పేర్కొన్నాయి. దీనికిందే లైసెన్సింగ్ ఫీజులు స్పెక్ట్రమ్ వినియోగ ఫీజులు చెల్లిస్తాయని వెల్లడించాయి. కానీ డిఒటిమాత్రం ఎజిఆర్‌లో శాతాలుగా గణించాయని చెపుతున్నాయి. 2005నుంచి ఎజిఆర్ అనేది ఇబ్బందికరంగానే ఉందని కంపెనీలు వాదించాయి. ఈ క్యూరేటివ్ పిటిషన్ విచారణలో సిజెఐ డివై చంద్రచూడ్, జస్టిస్ సంజీవ్‌కుమార్, జస్టిస్ బిఆర్‌గావయిలతో కూడిన ధర్మాసనం వద్ద క్యూరేటివ్ పిటిషన్ లిస్టు అయింది కానీ దీనిని న్యాయస్థానం తిరస్కరించింది. సాధారణంగా ఇటువంటి పిటిషన్లను న్యాయమూర్తులు ఛాంబర్లలో పరిశీలించి విచారణకు అర్హమా కాదా నిర్ణయిస్తారు. ప్రత్యేక విజ్ఞప్తులు ఉంటే ఓపెన్ కోర్టు విచారణను అనుమతిస్తారు. అయితే న్యాయస్థానం నిర్ణయం వెలువడటంతో ముఖ్యంగా వొడాఫోన్ ఐడియా షేర్లు పదిశాతం కృంగింది.

## బంగ్లా టెస్ట్ మ్యాచ్‌లో..
# అశ్విన్ సూపర్ సెంచరీ

### రోహిత్, కోహ్లీకి చుక్కలు చూపిన హసన్
### తొలి రోజు 339 స్కోర్‌తో భారత్




**ఢిల్లీ:** బాంగ్లాదేశ్‌తో స్వదేశంలో జరుగున్న టెస్టు మ్యాచ్‌లో టీమిండియా తొలి రోజు ఆట ముగిసే సరికి 6 వికెట్ల నష్టానికి 339 పరుగులు చేసింది. ఈ మొదటి టెస్టు మ్యాచ్‌లో టీమిండియా స్టార్ బ్యాటర్లు పూర్తిగా వైఫల్యం చెందారు. చెన్నై చెపాక్ స్టేడియంలో గురువారం ప్రారంభమైన టెస్ట్ మ్యాచ్‌లో భారీ అంచనాలతో బరిలోకి దిగిన టాప్-3 భారత్ స్టార్ బ్యాటర్లు కెప్టెన్ రోహిత్ శర్మ, శుభ్‌మన్ గిల్, విరాట్ కోహ్లీ విఫలమయ్యారు. తొలి ఇన్నింగ్స్‌లో ఓపెనర్ రోహిత్ 6 పరుగులు మాత్రమే చేయగా, వన్‌డౌన్ బ్యాటర్ గిల్ డకౌట్‌గా వెనుదిరిగాడు. ఇక నాలుగో స్థానంలో బ్యాటింగ్‌కు దిగిన కోహ్లీ కూడా 6 పరుగులకే వెనుదిరిగాడు. ఈ ముగ్గురిని బాంగ్లాదేశ్ యువ పేసర్ హసన్ మహ్మద్ ఔట్ చేయడం విశేషం. రోమత్ సెకండ్ స్లిప్‌లో షాంటోకు క్యాచ్ ఇచ్చి ఔట్ అయ్యాడు. శుభ్‌మన్, కోహ్లీ వికెటకీపర్ లిట్టన్ దాస్ చేతికి చిక్కారు. అనంతరం రిషబ్ పంత్ 52 బంతుల్లో 39 పరుగులు చేసి హసన్ చేతికి, కెఎల్ రాహుల్ 52 బంతుల్లో 16 పరుగులు చేసి హసన్ మిర్జాకు దొరిపోయి వెనుదిరిగారు. కాగా కష్టాల్లో పడిన టీమిండియాను ఆల్ రౌండర్ రవిచంద్రన్ అశ్విన్ ఆదుకుని 102 పరుగులతో సూపర్ సెంచరీతో అదరగొట్టాడు. 108 బంతుల్లో సెంచరీ మార్క్ అందుకున్నాడు. ఇందులో 10 ఫోర్లు, 2 సిక్స్‌లు ఉన్నాయి. దీంతో అశ్విన్ తన టెస్టు కెరీర్‌లో 6వ శతకం పూర్తి చేశాడు. అశ్విన్ తోడు, మరోవైపు రవీంద్ర జడేజా 117 బంతుల్లో 86 పరుగులు, 10 ఫోర్లు, 2 సిక్స్‌లు చేసి బాధ్యాతాయుత ఇన్నింగ్స్‌తో ఆకట్టుకున్నాడు. ఇక తొలి రోజు ఆట ముగిసినప్పటకి టీమిండియా 80 ఓవర్లలో 339 పరుగుల స్కోరుతో పటిష్ట స్థితికి చేరుకుంది. క్రీజులో అశ్విన్, జడేజా ఉన్నారు. ఇక 144 పరుగులకే 6 వికెట్లు కోల్పోయి కష్టాల్లో పడ్డ టీమిండియాను అశ్విన్, జడేజాలు ఆదుకున్నారు. స్కోర్ 200 అయినా దాటుతుందా అన్న దశలో నుండి భారత్‌కు 300+స్కోరు అందించారు. వీరిద్దరూ 7వ వికెట్ భారీ 195 పరుగులు అజేయ భాగస్వామ్యం నెలకొల్పి భారత్‌కు భారీ స్కోర్ అందించారు. ఇక ఈతొలి టెస్టులో బంగ్లాదేశ్ పేసర్ హసన్ మహమూద్ నిప్పులు చెరుగుతున్నాడు. తొలిఇన్నింగ్స్‌లో తన పేస్ బౌలింగ్‌తో భారత్ బ్యాటర్లను బెంబేలెత్తిస్తున్నాడు. లంచ్ విరామానాకి ముందు అతడిని ఆపడం ఎవరి తరం కాలేదు. భీకమైన బౌన్సర్లతో టీమిండియా ఆటగాళ్లను బోల్తా కొట్టించాడు. ఆఖరికి కెప్టెన్ రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ, శుభ్‌మన్ గిల్ వంటి స్టార్ ప్లేయర్లు సైతం అతడి బౌలింగ్ ముందు బ్యాట్లెత్తేశారు. అతడి దెబ్బకు 34పరుగులకే మూడు కీలక వికెట్లు కోల్పోయి భారత్ జట్టు కష్టాల్లో పడింది. ఆతర్వాత క్రీజులో నిలదొక్కుకున్న రిషబ్ పంత్‌ను సైతం మహముద్ ఎవిలియన్‌కు పంపాడు. ఓవరాల్‌గా తొలి ఇన్నింగ్స్‌లో ఇప్పటి వరకూ 18 ఓవర్లు బౌలింగ్ చేసిన హసన్ 58 పరుగులిచ్చి 4 వికెట్లు సాధించాడు.



## చెస్ ఒలింపియాడ్‌లో భారత్ జైత్రయాత్ర

ఢిల్లీ: చెస్ ఒలింపియాడ్‌లో ఇండియా జైత్రయాత్ర కొనసాగుతోంది. అమ్మాయిల, అబ్బాయిల జట్లు వరుసగా ఏడో విజయం సొంతం చేసుకున్నారు. బుడాపెస్ట్‌లో జరిగిన మహిళల డో రౌండ్‌లో ఇండియా 2-1 తేడాతో జార్జియాపై విజయం సాధించింది. ఫస్ట్ బోర్డులో తెల్ల పావులతో ఆడిన హారిక 59 ఎత్తుల్లో సనా జనిడ్జెతో డ్రా చేసుకుంది. అలాగే దివ్య దేశ్‌ముఖ్ కూడా నినో బత్సి ష్వలితో పాయింట్ పంచుకుంది. అయితే నల్ల పావులతో ఆడిన వంతిక అగర్వాల్ 46 ఎత్తుల్లో బెల్లా ఖోతెనష్విలికి చెక్ పెట్టగా, ఆర్ వైశాల 62 ఎత్తుల్లో లైలా జెవా కిష్విలిపై గెలిచింది. ఓపెన్ సెక్షన్‌లో ఇండియా 2.5-1.5తో బలమైన చైనాను ఓడించింది. తెలంగాణ గ్రాండ్ మాస్టర్ ఎరిగైసి అర్జున్ వరుసగా ఆరు రౌండ్లలో విజయం తర్వాత ఈ రౌండ్‌లో 26 ఎత్తుల్లో జియాంగ్జిబుతో పాయింట్ పంచుకున్నాడు. ప్రజ్ఞానంద, పెంటేల హారికృష్ణ కూడా తమ ప్రత్యర్థులతో గేమ్స్‌ను డ్రా చేసుకోగా, యి వెయిని ఓడించిన డి గుకేశ్ ఇండియాను గెలిపించాడు

## తొలి టెస్టు: శ్రీలంక 305 ఆలౌట్

**ఢిల్లీ:** న్యూజిలాండ్‌తో జరుగుతున్న తొలి టెస్టు మ్యాచ్‌లో శ్రీలంక 305 పరుగులకు ఆలౌట్ అయింది. గాలే వేదికగా శ్రీలంకతో జరుగుతున్న ఈ టెస్టు మ్యాచ్‌లో న్యూజిలాండ్ యువ ఫాస్ట్ బౌలర్ విలియమ్ ఒరూర్కే 5 వికెట్ల ప్రదర్శనతో (5/55) చెలరేగాడు. ఫలితంగా తొలుత బ్యాటింగ్ చేసిన లంక తొలి ఇన్నింగ్స్‌లో 305 పరుగులు చేసింది. ఓవర్‌నైట్ స్కోర్ 302/7 వద్ద రెండో రోజు ఆటను ప్రారంభించిన లంకేయులు మూడు పరుగులు మాత్రమే జోడించి మిగితా 3 వికెట్లను కోల్పోయారు.

అనంతరం తొలి ఇన్నింగ్స్ ప్రారంభించిన న్యూజిలాండ్ ఒక ఓవర్ ముగిసిన అనంతరం వికెట్ నష్టపోకుండా 5 పరుగులు చేసింది. ఈ దశలో వర్షం మ్యాచ్‌కు అంతరాయం కలిగింది. టామ్ లాథమ్ ఒక పరుగు, డెహాన్ కాన్వే 4 పరుగులతో క్రీజ్‌లో ఉన్నారు. ఇక తొలి ఇన్నింగ్స్‌లో కమిందు మెండిస్ 114 పరుగులతో సూపర్ సెంచరీ చేసి చెలరేగాడు.

తద్వారా శ్రీలంక గౌరవప్రదమైన స్కోర్ చేయగలిగింది. వికెట్ కీపర్ కుసాల్ మెండిస్ 50 పరుగులతో అర్ధ సెంచరీతో రాణించాడు. కివీస్ బౌలర్లలో రూర్కే 5 వికెట్లు పడగొట్టగా, అజాజ్ పటేల్ 2 వికెట్లు, గ్లెన్ ఫిలిప్స్ 2 వికెట్లు, సౌధీ ఒక వికెట్ పడగొట్టారు.




Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at Flat.No. 22, G Block ,Industrial park Auto Nagar , Gajuwaka, Visakhapatnam-530 012, Phones:2706784,2706785,2706786,2706787,2706622, Fax: 2706522, RNI No.64864/96, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.No. H/SD/337/12-14.